Crime News ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

శనివారం, మార్చి 28, 2026 | సంపుటి - 20 | సంచిక 195 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కృతం



### బాలరాముడిపై సూర్యకిరణాలతో తిలకం
### తిలకించి, పులకించిన భక్తజనం

అయోధ్య : శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా అయోధ్యలోని భవ్య రామమందిరంలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. శుక్రవారం మధ్యాహ్నం సరిగ్గా 12:00 గంటలకు అభిజిత్ ముహూర్తంలో బాల రాముడి నుదుటిపై సూర్య కిరణాలు తిలకంలా మెరిసిపోయాయి. 2లో

# కమనీయం.. సీతారామ కళ్యాణం

### మిథిలా మండపంలో కన్నుల పండుగగా కళ్యాణోత్సవం

### పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సిఎం దంపతులు
### రామనామంతో మార్మోగిన భద్రాద్రి.. భారీగా హాజరైన ప్రజలు
### పలువురు మంత్రులు, ప్రముఖుల రాక





**శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీసీతారాముల కల్యాణోత్సవం కన్నుల పండువగా కొనసాగింది. వేదపండితుల మంత్రోచ్చారణలతో రఘురాముడి కళ్యాణం రమణీయంగా సాగింది. రాములవారిని, సీతమ్మను మిథిలా మండపంలో వేంచేసి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. దీంతో భద్రాచలం వీధులు రామనామ స్మరణతో మార్మోగాయి. తెలంగాణ ప్రభుత్వం తరఫున స్వామి వారికి సీఎం రేవంత్‌రెడ్డి, గీత దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.**

భద్రాచలం : ఈ కల్యాణోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ భూమిపూజ చేశారు. తొలి విడతలో రూ.351 కోట్లతో చేపట్టే పనులకు తరువాయి 2లో

## మూడ్రోజుల్లో ఈదురుగాలుల వర్షం

### తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ హెచ్చరిక



హైదరాబాద్ : వేసవి భానుడి భగభగలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ కాస్త ఉపశమనం కలిగించే వార్తను అందించింది. గత కొన్ని రోజులుగా రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలతో సతమతమవుతున్న 2లో




## పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీ భారీగా తగ్గింపు

- పశ్చిమాసియా యుద్ధంతో ఇంధన సరఫరాలో సమస్యలు
- సమస్యలను పర్యవేక్షించేందుకు రాజ్‌నాథ్ నేతృత్వంలో కమిటీ
- పెట్రో ధరలపై ఎక్సైజ్ సుంక్ తగ్గించిన కేంద్రం
- పెట్రోల్‌పై రూ.13, డీజిల్‌పై 10 తగ్గిస్తూ ఆదేశం

న్యూఢిల్లీ : పశ్చిమాసియాలో యుద్ధంతో దేశంలో గ్యాస్, క్రూడ్ ఆయిల్ సరఫరాలో సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో కేంద్ర కీలక నిర్ణయం తీసుకుంది. సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కేంద్ర మంత్రులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ ఈ కమిటీకి నేతృత్వం వహిస్తారు. 2లో

## కోర్టుల్లో ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయాలి

మహిళా జడ్జీల పదోన్నతిపై దృష్టి సారించాలి

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్


2లో

## 25న పార్టీ పేరును, జెండాను ఎజెండాను ప్రకటిస్తా

### ఇక తెలంగాణ ఆడబిడ్డ పార్టీ
### మేడ్చెల్ మునీరాబద్ వేదికగా పార్టీని వెల్లడిస్తా
### శ్రీరామనవమి రోజు కాబట్టి ప్రకటన చేస్తున్నా
### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటన



నిజామాబాద్ : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10గంటలకు నూతన రాజకీయ పార్టీ స్థాపించ బోతున్నట్లు వెల్లడించారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్ లోని అధ్వయ కన్వెన్షన్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పార్టీ ప్రకటన చేయ బోతున్నట్లు చెప్పారు. అదే రోజు పార్టీ పేరు, జెండాను ప్రకటిస్తామన్నారు. తరువాయి 2లో

## దేశంలో మరో అతి పెద్ద అంతర్జాతీయ విమానాశ్రయం

### నోయిడా జేవార్‌లో అందుబాటులోకి భారీ ఎయిర్‌పోర్టు

- నేడు ప్రధాని చేతుల మీదుగా ప్రారంభం
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి



న్యూఢిల్లీ : దేశంలో మరో అతిపెద్ద అంతర్జాతీయ ఎయిర్ పోర్టు ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ విమానాశ్రయం దేశ రాజధాని ప్రజలకు విమాన ప్రయాణ కష్టాలు తీరనున్నాయి. ఈ ఎయిర్‌పోర్టును ప్రధాని మోడీ శనివారం ప్రారంభించనున్నారు. ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీలో ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం మాత్రమే ఉంది. తరువాయి 2లో

## మిషన్‌కర్మయోగిలో ఏపి ఆదర్శం

### ఇది గర్వకారణమని పేర్కొన్న చంద్రబాబు



అమరావతి : దేశవ్యాప్తంగా అమలవుతున్న మిషన్ కర్మయోగిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జాతీయ స్థాయిలో ఆదర్శంగా నిలవడం గర్వకారణంగా ఉందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. సాంకేతికత ఆధారిత శిక్షణ ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల పని తీరు మెరుగుపడుతోందని.. తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని ప్రశంసించారు. ఐజీఓటీ (ఎనిబిణసజీబిట ఉనీలసనిపనిబి క్షన్గి÷తిని ÷సజీతినితినిణ)లో ఏపీ తరఫున కోటికిపైగా కోర్సులు పూర్తి చేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు కర్మయోగి భారత్ చేసిన ట్వీట్‌ను ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు రీట్వీట్ చేశారు. ఈ విజయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు మరో ముఖ్యమైన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఏప్రిల్ 2 నుంచి 8 వరకు 'సాధన సప్తాహ' జాతీయ లెర్నింగ్ వీక్‌ను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వారం రోజులపాటు అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు చురుకుగా పాల్గొని నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. 2లో


2లో

## పారాక్వాట్ గడ్డి మందును నిషేధించండి

### దీంతో ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయి
### పొలాలు, నీరు కలుషితం అవుతున్నాయి
### లోక్‌సభలో వరంగల్ ఎంపి కడియం కావ్య డిమాండ్

## దేశంలో ఎరువుల కొరత లేదు

### తగినన్ని నిల్వలు ఉన్నాయి
### లోక్‌సభలో జెపి నడ్డా వెల్లడి



న్యూఢిల్లీ : దేశంలో ఎరువుల కొరత లేదని, ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని కేంద్ర మంత్రి జేపీ నడ్డా లోక్‌సబకు తెలిపారు. దేశంలో అవసరమైన నిల్వలు ఉన్నాయని అన్నారు. పశ్చిమాసియా యుద్ధం కారణంగా ప్రపంచ మార్కెట్‌లో యూరియా కొరత ఏర్పడే అవకాశం ఉందని వ్యవసాయ ఆధారిత దేశాల్లో ఆందోళన నెలకొంది. దీనిపై కేంద్ర మంత్రి జేపీ నడ్డా లోక్‌సభలో స్పందించారు. ఎరువులపై యుద్ధ ప్రభావం పడకుండా రైతుల అవసరాలకు తగ్గట్టు సరఫరా చేస్తాం అని మంత్రి హామీ ఇచ్చారు. ముడిసరకుల దిగుమతి విషయంలో ఒక్క దేశం పైనే ఆధారపడకుండా పలు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నాం. ఈ విషయంలో ఇప్పటికే అనేక దేశాలతో భారత్ సుదీర్ఘకాలానికి ఒప్పందాలు చేసుకుంది. ఔషధాల తయారీ కోసం ఇతర దేశాల నుంచి ముడిసరకు దిగుమతిపై ఆధార పడటాన్ని తగ్గించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నాం అని జేపీ నడ్డా లోక్‌సభలో వివరించారు. 2లో

## అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కృతం

సైన్స్, ఆధ్యాత్మికత కలబోతగా జరిగిన ఈ 'సూర్య తిలకం' వేడుకను చూసి లక్షలాది మంది భక్తులు పులకించి పోయారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ సూర్య తిలక వేడుకను నిర్వహించారు. మధ్యాహ్నం 12:00 గంటలకు ప్రారంభమై సుమారు కొన్ని నిమిషాల పాటు ఈ కాంతి తిలకం రామ్ లల్లాను ప్రకాశింపజేసింది. ఐఐటీ రూర్కీ శాస్త్రవేత్తల నేతృత్వంలో రూపొందించిన ఆవిటో-మెకానికల్ సిస్టమ్ ద్వారా సూర్య కిరణాలు నేరుగా విగ్రహంపై పడేలా ఎ-లాన్ చేశారు. ఈ అద్భుత దృశ్యాన్ని వీక్షించేందుకు దేశ విదేశాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంతో పాటు అయోధ్య అంతటా ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా భక్తులు ఈ వేడుకను ప్రత్యక్షంగా వీక్షించారు. సూర్య కిరణం రామ్ లల్లా నుదుటిపై పడగానే భక్తులు 'జై శ్రీరామ్' అంటూ చేసిన నినాదాలతో అయోధ్య నగరం మారుమోగిపోయింది. సూర్యవంశీయుడైన శ్రీరాముడికి సూర్యభగవానుడే స్వయంగా తిలకం దిద్దినట్లుగా ఉన్న ఈ దృశ్యం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ అద్భుతం భక్తులకు కనువిందు చేయడమే కాకుండా భారతీయ ఇంజనీరింగ్ నైపుణ్యానికి ప్రతీకగా నిలిచింది.

## దేశంలో మరో అతిపెద్ద అంతర్జాతీయ విమానాశ్రయం




ఒక్కోసారి కీలక సమయాల్లో ఒత్తిడిని తట్టుకోలేకపోతుంది. దీంతో ఎప్పటినుంచో మరో అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు నిర్మించాలని డిమాండ్ ఉంది. దీంతో కేంద్ర ప్రభుత్వం రూ.11,200 కోట్ల వ్యయంతో నోయిడాలోని జేవార్ ప్రాంతంలో రెండో అతిపెద్ద అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నిర్మించింది.ఈ విమానాశ్రయాన్ని పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) పద్ధతిలో నిర్మించారు. 3,900 మీటర్ల పొడవైన రన్‌వే.. ఏటా 12 మిలియన్ల ప్రయాణికులు ప్రయాణం చేసేలా అత్యంత అద్భుతంగా నిర్మించారు. తాజాగా ఓపెనింగ్‌కు సిద్ధమైంది. నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశ ప్రారంభం కానుంది. ప్రధాని మోడీ చేతుల మీదుగా ప్రారంభం కానుంది. అనంతరం టెర్మినల్‌ను మోడీ పరిశీలించనున్నారు. ఇక ఈ ఎయిర్‌పోర్టు ప్రారంభం కాగానే ఢిల్లీ విమానాశ్రయంలో ప్రయాణీకుల రద్దీ తగ్గి.. విమానాల సామర్థ్యం పెరుగుతుంది. మొదటి దశలో విమానాశ్రయం సంవత్సరానికి 12 మిలియన్ల (2 కోట్ల) మంది ప్రయాణికులు ప్రయాణం చేయవచ్చు. తదుపరి దశలలో ఈ సామర్థ్యాన్ని 70 మిలియన్ల (7 కోట్ల) మంది ప్రయాణికులకు విస్తరింపజేస్తారు. ఆధునిక నావిగేషన్ వ్యవస్థలు, ఇన్‌స్ట్రుమెంట్ ల్యాండింగ్ సిస్టమ్, ఆధునిక లైటింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేశారు.ఈ విమానాశ్రయం యమునా ఎక్స్‌ప్రెస్‌వే సమీపంలో ఉంది. మల్టీ-మోడల్ ట్రాన్స్‌పోర్ట్ హబ్‌గా రూపొందించారు. ఇది రోడ్డు, రైలు, మెట్రో, ఇతర ప్రాంతీయ రవాణా మార్గాల ద్వారా అద్భుతమైన కనెక్టివిటీని అందిస్తుంది. విమానాశ్రయం డిజైన్, ఘాట్‌లు, భవనాలు భారతీయ సంస్కృతిని ప్రతిబింబిస్తుంది. అన్ని వాతావరణ పరిస్థితుల్లో 24 గంటల విమాన సర్వీసులను అందించనుంది. నేటి నుంచి రెండో అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి రానుందని కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ప్రతిష్ఠాత్మకమైన నోయిడా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రారంభించనున్నారని ఆయన వెల్లడించారు. ఈ విషయాన్ని తెలియజేస్తున్నందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఉత్తరప్రదేశ్ ప్రజలందరికీ అభినందనలు తెలిపారు. 'రేపు జేవార్ వద్ద మీ అందరినీ కలుస్తా' అంటూ రామ్మోహన్ నాయుడు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. దేశంలో విమాన ప్రయాణికుల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోవడంతో ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రయాణికుల తాకిడి విపరీతంగా పెరిగింది. దీంతో ఈ ప్రాంతాల్లో మరో నూతన అంతర్జాతీయ ఎయిర్ పోర్టును నిర్మించాలని భావించింది. మేరకు ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం జేవార్‌లో నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేసింది. అత్యాధునిక టెక్నాలజీ, హంగులతో దీన్ని నిర్మించారు. మార్చి 28న జేవార్‌లో ప్రారంభోత్సవానికి తేదీ సైతం ఖరారు చేశారు. ఈ కొత్త విమానాశ్రయం దేశ విమానాశ్రయ మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేస్తుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

## చికెన్ ప్రియులకు షికింగ్ న్యూస్

### భారీగా కుళ్లిన చికెన్ పట్టివేత

హైదరాబాద్,మార్చి 27 : సిటీలో చికెన్ తినే వారికి షికింగ్ న్యూస్. కోల్డ్ స్టోరేజ్ లో గట్టిగా గడ్డ కట్టి.. బూజు పట్టి.. కుళ్లిపోయిన పరిస్థితిలో షాపులకు చేరుతోంది.శుక్రవారం ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీల్లో దొరికిన చికెన్ చూస్తే షాకవ్వాల్సిందే. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ప్రజారోగ్యానికి హాని కలిగించే విధంగా నిల్వ ఉంచిన కుళ్ళిన చికెన్‌ను స్థానిక విక్రేతలకు సరఫరా చేస్తున్న ఒక వ్యక్తిని హైదరాబాద్ కమిషనర్ టాస్క్ ఫోర్స్ బృందం అరెస్ట్ చేసింది. విశ్వసనీయ సమాచారం మేరకు, హెచ్-ఫాస్ట్ బృందం వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ కె. నాగార్జునతో కలిసి మూసాపేట సమీపంలోని భరత్ నగర్, జింకలవాడ వద్ద ఉన్న 'మెసర్స్ ఎస్.పి.ఆర్ చికెన్' ప్రాంగణంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో అత్యంత అపరిశుభ్రమైన వాతావరణంలో నిల్వ ఉంచిన కుళ్ళిన చికెన్‌ను గుర్తించారు. దీనిని స్థానిక హోటళ్లు, చికెన్ షాపులకు సరఫరా చేస్తున్నట్లు నిర్ధారణ అయింది. ఈ ఘటనకు సంబంధించి సూరజ్ పాల్ (66), అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కూకట్‌పల్లి రాజీవ్ గాంధీ నగర్ లో నివాసం ఉండే పాల్ చికెన్ హోల్ సేల్ వ్యాపారం నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. కోల్డ్ స్టోరేజ్ సెంటర్ నుంచి సుమారు 352 కిలోల గడ్డకట్టిన కుళ్ళిన చికెన్ స్వాధీనం చేసుకున్నారు. అందులో రెక్కలు, చెస్ట్, లివర్, గిజార్డ్ వంటి భాగాలు స్వాధీనం చేసుకున్నారు. చికెన్ నిల్వ ఉంచిన ప్రాంగణం అత్యంత అపరిశుభ్రంగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈఃూంఎ లైసెన్స్ గడువు ముగిసినప్పటికీ నిబంధనలు ఉల్లంఘించి నిర్వహిస్తున్నారు. నిల్వ చేసిన మాంసం తినడానికి యోగ్యమైనది కాదని తెలిపారు. హెచ్-ఫాస్ట్ బృందం స్వాధీనం చేసుకున్న మాంసాన్ని, నిందితుడిని సనత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కు అప్పగించారు. ఈ ఆపరేషన్‌లో హెచ్-ఫాస్ట్ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది, సనత్ నగర్ పోలీసులు పాల్గొన్నారు.

## ఇరాన్‌పై దాడులు తీవ్రం

### జానావాసలపై దాడిలో 26మంది మృతి

టెహ్రాన్,మార్చి 27 : ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా దాడులు కొనసాగుతున్నాయి. తాజాగా ఇరాన్‌లోని ఇస్ఫాహన్‌లో అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేశాయి. నివాసాలపై దాడి చేయడంతో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇరాన్‌లోని ఇస్ఫహాన్ ప్రావిన్స్‌లో అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో కనీసం 26 మంది మరణించినట్లు ఫార్స్ న్యూస్ ఏజెన్సీ నివేదించింది. నివాస ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని జరిగిన ఈ దాడుల్లో ఏడుగురు మహిళలు, ఏడుగురు చిన్నారులు ఉన్నారని పేర్కొంది. గత నెల 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేశాయి. ఈ ఘటనలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హతమయ్యాడు. అనంతరం ఇరాన్ ప్రతీకార దాడులు చేసింది. గల్ఫ్ దేశాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ దాడులు చేసింది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా గ్యాస్, చమురు కష్టాలు మొదలయ్యాయి. ఇక హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేసింది. అంతేకాకుండా ఇజ్రాయెల్, అమెరికా మిత్రదేశాలకు చెందిన ఆయిల్ ట్యాంకర్లను విడిచిపెట్టబోమని ఇరాన్ తేల్చి చెప్పింది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# కమనీయం.. సీతారామ కళ్యాణం

ఆయన శంకుస్థాపన చేశారు. శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీసీతారాముల కల్యాణోత్సవంఅంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా స్టేడియంలోని మండపంలో వేద మంత్రోచ్ఛరణల నడుమ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా శ్రీసీతారాములను పల్లకిలో ఊరేగింపుగా మండపానికి తీసుకొచ్చారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు స్వామివారి కల్యాణ ఘట్టం మొదలైంది. అభిజిత్ లగ్నంలో సీతారామయ్యల శిరస్సుపై ఆలయ అర్చకులు జీలకర్ర, బెల్లం పెట్టారు. ఆపై సీతమ్మ మెడలో రామయ్య మాంగళ్యధారణ చేశారు. అనంతరం తలంబ్రాల వేడుక నిర్వహించారు. ఆలయ అర్చకులు ఇతర కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. భద్రాద్రిలో జరుగుతున్న సీతారామయ్య కల్యాణాన్ని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి శ్రీరాముని భక్తులు భారీగా తరలివచ్చారు. శ్రీరామ నామస్మరణతో మిథిలా స్టేడియం ప్రాంగణం మార్మోగింది. సీతారాముల కల్యాణం సందర్భంగా మిథిలా స్టేడియంతో పాటు రామయ్య దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. భక్తులు భారీగా తరలిరావడంతో.. వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా దేవస్థానం అధికారులు, సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. లక్షల మంది భక్తులు ఆలయానికి చేరుకుని పెళ్లి వేడుకను కనులవిందుగా తిలకించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగలేటి సహా పలువురు ప్రముఖులు వేడుకలో పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం బేగంపేట విమానాశ్రయం నుంచి కుటుంబసమేతంగా సారపాక హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అనంతరం రోడ్డుమార్గాన భద్రాద్రి రాములవారి ఆలయం వద్దకు వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామిఅమ్మవార్ల వివాహ మహోత్సవానికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఉదయం 11:35 నుంచి మధ్యాహ్నం 12:25 వరకు మిథిలా స్టేడియంలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం సారపాక హెలిప్యాడ్ నుంచి హైదరాబాద్‌కు తిరిగి బయలుదేరారు.

## 25న పార్టీ పేరును, జెండాను ఎజెండాను ప్రకటిస్తా

శ్రీరామనవమి మంచి రోజు కాబట్టి ఇవాళ ప్రకటన చేస్తున్నట్లు చెప్పారు. యువత, మహిళలకు మా పార్టీలో మంచి స్థానం ఉంటుంది. ఇన్నాళ్లూ మగవాళ్లు ఏర్పాటు చేసిన పార్టీలను చూశారు. తెలంగాణ ఆడబిడ్డగా నేను పార్టీ పెడితే ఎలా ఉంటుందో మీరే చూస్తారని అన్నారు. ఈ మేరకు నూతన రాజకీయ పార్టీపై గతకొంతకాలంగా వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు కొత్త పార్టీని స్థాపించనున్నట్లు తెలిపారు. మేడ్చల్‌లోని మునీరాబాద్ వద్ద అద్వయ ఫంక్షన్ హాలులో జెండా ఆవిష్కరణ చేస్తామని ప్రకటించారు. ఆ సమయంలోనే పార్టీ పేరును కూడా ప్రకటించనున్నట్లు తెలిపారు. కార్యకర్తలంతా సమయానికి చేరుకోవాలని, ప్రతి గ్రామం నుంచి తరలి రావాలని కవిత పిలుపునిచ్చారు. జయశంకర్ పేరు పెట్టుకుంటామని చెప్పారు. యువతకు, మహిళలకు ప్రాధాన్యం ఇస్తామని వెల్లడించారు. ఆడబిడ్డల్లో మార్పు తేవడానికి ఒక ఆడబిడ్డగా ఈ పార్టీని పెడుతున్నానని తెలిపారు. బీసీ బిల్లు సాధించడం తమ వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. బీసీలు, దళితులు, గిరిజనులు, మైనారిటీలు తరలిరావాలని కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ రాజకీయాలను శ్రీరాముడి స్ఫూర్తితో గమనించాలని కవిత అన్నారు. 'నేను నిజామాబాద్ బిడ్డను.. నిజామాబాద్ మట్టి మంచిది.. ఇక్కడ తీసుకునే ఏ నిర్ణయమైనా సక్సెస్ అయింది' అని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలు సంపూర్ణంగా సాధించలేకపోయామన్నారు. రోజూ ప్రజల అవస్థలు చూస్తున్నామని కవిత వ్యాఖ్యానించారు. కచ్చితంగా ఒక కొత్త రాజకీయ పార్టీ రావాల్సిన అవసరం ఉందన్నారు. అందరూ మెచ్చేలా ఆ పార్టీ ఉండాలని అభిప్రాయపడ్డారు. సర్వోదయ తెలంగాణ రావాలని కవిత పేర్కొన్నారు. మేము ఎవ్వరికీ బీ పార్టీ కాము. మాది నంబర్ వన్ పార్టీ అవుతుంది. శ్రీరాముడి స్ఫూర్తితో, సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుని పని చేస్తాం. ఎక్కడి నుంచి పోటీ చేయాలనేది పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. 95 శాతం తెలంగాణ ప్రాంతీయ పార్టీగా, ఇంటి పార్టీగా రాబోతోంది. ప్రజా సమస్యలపై వెంటపడి అడగాలి. ఎంపీ అర్వింద్ మతిమరుపు నాయకుడు. రైల్వే ఓవర్ బ్రిడ్జిల జాప్యానికి నేనే కారణం అన్నారు. ఆయన వచ్చాక ఏం చేస్తున్నారు. అవసరమైతే ఢిల్లీలో లాబీ చేస్తా, గల్లీలో పని చేస్తా' అని కవిత స్పష్టం చేశారు.

## పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీ భారీగా తగ్గింపు

కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పురి ఇందులో సభ్యులుగా ఉంటారు. మరోవైపు సామాన్య, మధ్యతరగతి ప్రజలపై ఎలాంటి భారం పడకుండా పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను కేంద్రం తగ్గించింది. పెట్రోల్‌పై సుంకాన్ని లీటరుకు రూ.13 నుంచి రూ.3కు తగ్గించింది. లీటరుకు రూ.10గా ఉన్న డీజిల్ ఎక్సైజ్ సుంకాన్ని పూర్తిగా రద్దు చేసింది. హోర్ముజ్ జలసంధి మూసివేత భయాలు, మధ్యప్రాచ్య దేశాల మధ్య కొనసాగు తున్న యుద్ధంతో అంతర్జాతీయంగా చమురు సరఫరాకు అవాంతరాలు తలెత్తుతున్నాయి. పెరిగిన దిగుమతి వ్యయాన్ని తట్టుకుని చమురు సంస్థల రికవరీకి తాజాగా కేంద్రం తీసుకున్న చర్య ఉపయోగపడుతుంది. మరోవైపు, దేశవ్యాప్తంగా రిటైల్ ఔట్‌లెట్స్ యథాప్రకారం పనిచేస్తున్నాయని, అన్ని పంపుల్లోనూ తగినన్ని పెట్రోల్, డీజిల్ స్టాక్‌లు ఉన్నాయని పెట్రోలియం, నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ ఒక అధికారిక ప్రకటనలో పేర్కొంది. వదంతులు నమ్మవద్దని, ప్యానిక్ కొనుగోళ్లకు పాల్పడవద్దని వినియోగదారులను కోరింది. దేశంలో ఇంధన కొరతను అధిగమించేందుకు ప్రయత్నాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం.. ఆ దిశగా చర్యలు తీసుకుంటోంది. డీజిల్, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయెల్ ల ఎగుమతిపై సుంకాన్ని విధించింది. అయితే, వీటి ధరలను ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షిస్తామని తెలిపింది. ఈ మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇండైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ ఛైర్మన్ వివేక్ చతుర్వేది ప్రకటన చేశారు. యుద్ధం కారణంగా ఇంధన సరఫరాలో అంతరాయం, ముడి చమురు ధరలు పెరుగుదలతో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు నష్టాలను ఎదుర్కొంటున్నాయని వివేక్ చతుర్వేది పేర్కొన్నారు. వీటిని పూడ్చడానికే పెట్రోల్, డీజిల్‌లపై ఎక్సైజ్ డ్యూటీల్లో కోత విధించామన్నారు. వీటివల్ల వినియోగదారులకు నేరుగా ప్రయోజనం చేకూరనప్పటికీ.. చమురు మార్కెటింగ్ కంపెనీలకు ఊరట లభించనుందన్నారు. ఈ చర్యల వల్ల వచ్చే పదిహేను రోజుల్లో రూ. ఏడు వేల కోట్ల ఆదాయాన్ని ప్రభుత్వం కోల్పోతుందన్నారు. మరోవైపు, ఎగుమతులను అరికట్టడానికి డీజిల్, ఏటీఎఫ్‌లపై అదనపు సుంకాలను విధించామని సీబీఐటీ ఛైర్మన్ పేర్కొన్నారు. వీటి వల్ల వచ్చే పదిహేను రోజుల్లో ప్రభుత్వానికి రూ.1500 కోట్ల ఆదాయం వస్తుందన్నారు. దేశీయంగా డీజిల్, ఏటీఫ్‌లు అందుబాటులో ఉంచడానికే ఈ చర్యలు తీసుకున్నామన్నారు.

## కోర్టుల్లో ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయాలి

న్యూఢిల్లీ : కోర్టుల్లో ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయాలని, ప్రధానంగా మహిళా జడ్జీల పదోన్నతిపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఈ మేరకు సిజెఐ గతవారం 25 హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులకు లేఖ రాశారని సంబంధిత వర్గాలు శుక్రవారం తెలిపాయి. న్యాయవ్యవస్థలో జడ్జిల ఖాళీల భర్తీ విషయాన్ని, ధర్మాసనాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచాల్సిన అవసరముందని లేఖలో పేర్కొన్నారు. ముఖ్యంగా కోర్టుల్లో మహిళా జడ్జీల సంఖ్య తక్కువగా ఉందని అన్నారు. కొలీజియం సిఫారసులను ఆలస్యం చేయవద్దని, ఖాళీ కానున్నాయని తెలిసిన వెంటనే వాటిని భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన జడ్జిలకు సూచించారు. న్యాయరంగంలోని మరింత మంది మహిళలు వచ్చేలా న్యాయవ్యవస్థలో పెద్ద ఎత్తున సంస్థాగత మార్పులు చేపట్టాల్సి వుందని మార్చి8న అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఒక కార్యక్రమంలో సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. హైకోర్టు కొలీజియంలు జడ్జిల పదవుల భర్తీ కోసం ప్రతిభావంతులైన మహిళా జడ్జిలను మినహాయించకుండా, వారిని కేటాయించడం ఒక నిబంధనగా పరిగణించాలని అన్నారు. పదోన్నతి కోసం తమ పరిశీలన పరిధిని విస్తృతం చేయాలని, తమ రాష్ట్రాల్లోని, సుప్రీంకోర్టులో న్యాయవాదులుగా ప్రాక్టీస్ చేస్తున్న మహిళా న్యాయవ్యాదులను కూడా చేర్చుకోవాలని హైకోర్టు జడ్జిలకు సూచించారు. ప్రస్తుతం వివిధ హైకోర్టుల్లో పలువురు మహిళలు ప్రధాన జడ్జీలుగా విధులు నిర్వహిస్తున్నారని, పంజాబ్, హర్యానా హైకోర్టులో 18మంది మహిళా జడ్జీలు ఉన్నారని పేర్కొన్నారు. మద్రాస్, ముంబయి హైకోర్టుల్లో కూడా సుమారు 12మంది మహిళా జడ్జీలు ఉన్నారని ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలో పనిచేస్తున్న న్యాయాధికారుల్లో మహిళలు సుమారు 36.3శాతం ఉన్నారని సిజెఐ పేర్కొన్నారు. ఇది ఒక సాధారణ గణాంకం కాదని, ఇది తరాల మార్పును ప్రతిబింబిస్తుందని అన్నారు. వ్యవస్థ పునాదిలోనే ఎక్కువ మహిళా భాగస్వామ్యం ఉన్నప్పుడు, అది అత్యున్నత న్యాయవ్యవస్థలో కూడా త్వరలోనే ప్రతిబింబిస్తుందని అన్నారు.

## పారాక్వాట్ గడ్డి మందును నిషేధించండి



న్యూఢిల్లీ : పారాక్వాట్ డైక్లోరైడ్ (గడ్డి మందు)పై పూర్తి నిషేధం విధించాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో డిమాండ్ చేశారు. శుక్రవారం పార్లమెంట్ జీరో అవర్‌లో ఆమె ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ.. ఈ రసాయనం వల్ల పర్యావరణం , మానవ ఆరోగ్యంపై పడుతున్న దుష్ప్రభావాలను వివరించారు. పారాక్వాట్ డైక్లోరైడ్ కేవలం కలుపు మొక్కలను నివారించే రసాయనం మాత్రమే కాదని, ఇది నేల, నీరు, గాలిని తీవ్రంగా కలుషితం చేస్తోందని ఎంపీ స్పష్టం చేశారు. వ్యవసాయ క్షేత్రాల్లో దీని మితిమీరిన వాడకం వల్ల భూసారం దెబ్బతినడమే కాకుండా.. భూగర్భ జలాలు కూడా విషతుల్యం అవుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఇది పరోక్షంగా ఆహారపు గొలుసులోకి చేరి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోందని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ గడ్డి మందు ఆత్మహత్యలకు ప్రధాన సాధనంగా మారడం అత్యంత కీలకమైన అంశం అని అన్నారు. చిన్నపాటి మనస్పర్థలు లేదా క్షణికావేశంలో ఈ రసాయనాన్ని సేవించిన వారు ప్రాణాలు కోల్పోతున్నారని ఆమె పేర్కొన్నారు. పారాక్వాట్ సేవించిన సందర్భాల్లో మరణాల రేటు దాదాపు 100 శాతం ఉండటం అత్యంత భయానకమైన విషయం. దీనికి ఇప్పటివరకు ఎటువంటి విరుగుడు అందుబాటులో లేకపోవడం వల్ల ఆసుపత్రికి చేరినా ప్రాణాలు కాపాడటం అసాధ్యంగా మారుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్ సహా తెలంగాణలోని అనేక జిల్లాల్లో పారాక్వాట్ వల్ల జరుగుతున్న ప్రాణనష్టాన్ని ఎంపీ వివరించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, పలువురు వైద్య నిపుణులు కూడా ఈ రసాయనం వల్ల కలిగే ముప్పును గుర్తించి, దీనిపై నిషేధం విధించాలని ఇప్పటికే గళమెత్తారు. ప్రజల ప్రాణాలను కాపాడటం కంటే వేరే ఏదీ ముఖ్యం కాదని, అందుకే కేంద్ర ప్రభుత్వం తక్షణమే దీని తయారీ, అమ్మకాలు , వినియోగంపై సంపూర్ణ నిషేధం విధించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రమాదకరమైన ఇటువంటి రసాయనాలకు బదులుగా పర్యావరణహితమైన, సురక్షితమైన ప్రత్యామ్నాయాలను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని.. ఈ దిశగా ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆమె కోరారు.

## ఇరాన్‌పై దాడులు నిలిపివేయాలి

### దౌత్యమార్గాలరు కేంద్రం పరిశీలించాలి

### జమ్మూకాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా

శ్రీనగర్,మార్చి 27 : ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ దాడులను జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యుడు మహమ్మద్ యూసుఫ్ తరిగమి తీవ్రంగా ఖండించారు. ఈ సంఘర్షణను తక్షణమే నిలిపివేసి దౌత్య మార్గాల్లో పరిష్కారం కనుగొనాలని ఇద్దరూ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీలో మాట్లాడిన ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, ఇరాన్ సర్వోన్నత నాయకుడు అయతొల్లా అలీ ఖమేనీతో పాటు ఇతరుల హత్యలను ప్రస్తావిస్తూ, యుద్ధ విధానాన్ని సమర్థించలేమని స్పష్టం చేశారు. పిల్లలు సహా పౌరుల ప్రాణనష్టం, యుద్ధ ప్రభావాలు అసహ్యకరమని ఆయన పేర్కొన్నారు. ఈ దాడుల వెనుక ప్రకటించిన లక్ష్యాలపై ప్రశ్నలు లేవనెత్తిన అబ్దుల్లా, యుద్ధ ప్రభావాలు జమ్మూ కాశ్మీర్‌లో కూడా కనిపిస్తున్నాయని తెలిపారు. ఇరాన్‌లో కొంతమంది భారతీయులు చిక్కుకుపోయారని, పెట్రోల్ పంపుల వద్ద పొడవైన క్యూలు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలను ప్రభావితం చేసే అంశాలపై చర్చించేందుకు అసెంబ్లీకి పూర్తి హక్కు ఉందని అన్నారు. ఇదే విషయంపై స్పందించిన మహమ్మద్ యూసుఫ్ తరిగమి, సంఘర్షణను ముగించడంలో కేంద్రం చురుకైన, నిర్మాణాత్మక పాత్ర పోషించాలని కోరారు. ఇరాన్‌తో భారతదేశానికి ఉన్న చారిత్రక, సాంస్కృతిక సంబంధాలను గుర్తుచేస్తూ, దేశవ్యాప్తంగా యుద్ధ వ్యతిరేక స్వరాలు వినిపించాలని సూచించారు. పరిస్థితిని శాంతింపజేయడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## మూడ్రోజుల్లో ఈదురుగాలుల వర్షం



ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో రానున్న మూడు రోజుల పాటు వాతావరణం చల్లబడనుందని అంచనా వేసింది. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణపై ప్రస్తుతం ఉన్న వాతావరణ ద్రోణి ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. మరఠ్వాడా నుంచి కర్ణాటక తీరం వరకు సముద్ర మట్టానికి సుమారు 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఏర్పడిన ఈ ద్రోణి కారణంగా రాష్ట్రవ్యాప్తంగా వాతావరణంలో మార్పులు సంభవించాయి. దీని ఫలితంగా శుక్ర, శని, ఆదివారాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా వర్షం కురిసే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని, ఉరుములు మెరుపులతో కూడిన జల్లులు పడతాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. అయితే.. ఈ ఉపశమనం తాత్కాలికమేనని, వచ్చే వారం నుంచి ఎండల తీవ్రత మళ్లీ పెరిగే అవకాశం ఉందని, సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు అధికం కావచ్చని అధికారులు వెల్లడించారు.

## దేశంలో ఎరువుల కొరత లేదు

పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ఇటీవల కేంద్ర మంత్రివర్గం సమావేశమైంది. ఇందులో నిత్యావసరాలు, ఎరువుల సరఫరా గురించి చర్చించినట్లు సమాచారం. ప్రస్తుతానికి ఖరీఫ్ సీజన్ వరకూ ఎరువులకు కొరత ఉండదు. కానీ ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే.. ఎరువుల ఉత్పత్తి 0.6 నుంచి 0.9 మిలియన్ టన్నుల మేరకు తగ్గే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఎరువుల వాడకంలో భారత్ రెండో అతిపెద్ద దేశం. ఫెర్టిలైజర్స్ ఉత్పత్తిలో మూడో స్థానంలో ఉంది. ఎల్ఎన్‌జీ ధరల పెరుగదల కారణంగా యూరియా ఉత్పత్తి వ్యయాలపై ప్రత్యక్ష ప్రభావం పడుతోంది. అదే సమయంలో, ఎరువులు, ముడి పదార్థాల రవాణా ఆలస్యం అవడం వల్ల కొన్ని ప్రాంతాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.

## రామనవమి, రామ్‌చరణ్ బర్త్‌డే

### చిరంజీవి ఇంట్లో హోమం

హైదరాబాద్,మార్చి 27 : మెగాస్టార్ చిరంజీవి ఇంట్లో హోమం జరిగింది. శ్రీరామనవమి, రామ్ చరణ్ పుట్టిన రోజులను పురస్కరించుకుని చిరు తన ఇంట్లో హోమం ఏర్పాటు చేశారు. చరణ్‌తో హోమం చేయించారు. చిరంజీవి, సురేఖ దంపతులు దగ్గరుండి హోమం ఏర్పాట్లు చూసుకున్నారు. ఈ విషయాన్ని స్వయంగా మెగాస్టార్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో శుక్రవారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'శ్రీరామజయం.. ఆ శ్రీరాముని అడుగుజాడల్లో నడిస్తే మనదే విజయం. ఈ ఏడాది శ్రీరామనవమి రోజు యాదృచ్ఛికంగా చరణ్ బాబు పుట్టినరోజు కలిసి రావడం ఎంతో సంతోషం. ఆ శ్రీరామచంద్రుని ఆశీస్సులతో పాటు.. రాముని చరణాల వద్ద తేజోరూపుడై కొలువుండే మా ఇలవేల్పు హనుమంతుని ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుతూ.. అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు.. జై శ్రీరామ్...!' అని రాసుకొచ్చారు. చరణ్ హోమం చేస్తున్న వీడియోను కూడా షేర్ చేశారు. రామ్ చరణ్ 'పెద్ది' సినిమాలో హీరోగా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ తుది దశకు చేరుకుంది. ఈ నేపథ్యంలో రెండు రోజల క్రితం యాక్షన్ సీన్స్ చిత్రీకరిస్తుండగా చరణ్ ప్రమాదానికి గురయ్యారు. ఆయన కంటికి గాయం అయింది. నాలుగు కుట్లు పడ్డాయి. గాయం మానకముందే చరణ్ మళ్లీ షూటింగ్‌లో పాల్గొన్నారు. ఫ్యాన్స్‌ను సర్‌ప్రైజ్ చేశారు. చరణ్ కంటికి బ్యాండేజీతో షూటింగ్ స్పాట్ దగ్గరకు వచ్చిన దృశ్యాల తాలూకా వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## 30 బీహార్ సిఎంగా నితీశ్ రాజీనామా

పాట్నా,మార్చి27 : బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మార్చి 30న సీఎం పదవికి రాజీనామా చేయనున్నారు. అలాగే ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేసే అవకాశం ఉంది. ఈనెల 16న రాజ్యసభకు నితీశ్ ఎన్నికయ్యారు. రాజ్యాంగ ప్రకారం ఒక వ్యక్తి ఒకేసారి రెండు సభల్లో పదవులు నిర్వహించరాదు. ఒక పదవిని 14 రోజుల్లోపు వదులుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం బిహార్ శాసనసభ, శాసన మండలికి మార్చి 29 వరకూ విరామం ఇచ్చారు. తిరిగి ఉభయసభలు ఈనెల 30న సమావేశమవుతాయి. అదే రోజు నితీశ్ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయనుండటం దాదాపు ఖరారైందని చెబుతున్నారు. మార్చి 16న బిహార్ నుంచి రాజ్యసభకు నితీశ్ ఎన్నికయ్యారు. మొత్తం 37 రాజ్యసభ స్థానాలకు ఖాళీ ఏర్పడగా, బిహార్, ఒడిశా, హర్యానాలోని 11 సీట్లకు మాత్రమే ఎన్నికలు జరిగాయి. తక్కిన స్థానాలకు ఎన్నికలకు ముందే పోటీలేకుండా అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా, జేడీయూ అధ్యక్ష పదవికి నితీశ్ కుమార్ ఈనెల 24న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నితీశ్ మినహా ఎవరూ ఈ పదవికి నామినేషన్ వేయలేదు. లోక్‌సభ ఎన్నికలకు ముందు 2023 డిసెంబర్‌లో జేడీయూ అధ్యక్ష పదవికి లలన్ సింగ్ రాజీనామా చేయడంతో అప్పటి నుంచి ఆ పదవిని నితీశ్ నిర్వహిస్తున్నారు. అయితే కేం÷-దరంలో ఆయనకు కీలక మంత్రి పదవి కట్టబెట్టే అవకాశం ఉంది.

## ఎల్‌బి స్టేడియంలో శాసనసభ్యుల క్రీడోత్సవాలు

### ఏర్పాట్లను పరిశీలించిన స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి

హైదరాబాద్,మార్చి 27 : ఎల్బీ స్టేడియంలో ప్రారంభం కాబోతున్న శాసనసభ్యుల క్రీడోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. 28 నుంచి ఎల్ బి స్టేడియంలో ప్రారంభం కానున్న ఫస్ట్ ఎడిషన్ లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్ 2026 ఏర్పాట్లను ఆయన స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో అన్ని వర్గాల్లో క్రీడల పట్ల అవగాహన తీసుకురావడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న శాసనసభ్యుల క్రీడోత్సవ పోటీలను ఘనంగా నిర్వహించబోతున్నామని, తద్వారా రాష్ట్రంలో క్రీడల పట్ల అవగాహన ఆసక్తి పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని వినియోగించ బోతున్నామని తెలిపారు. దాదాపు 14 సంవత్సరాల తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా నిర్వహించబోతున్న ఈ క్రీడా పోటీలలో పార్టీల భేద భావాలు లేకుండా, అన్ని పక్షాల శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు భాగస్వామ్యం కావడం సంతోషకరమని అన్నారు. ఈ ప్రారంభోత్సవ వేడుకల్లో టగ్ ఆఫ్ వార్, ఫుట్బాల్, క్రికెట్ , అ÷-లథెటిక్స్, కబడ్డీ,వాలీబాల్ బాడ్మింటన్,టేబుల్ టెన్నిస్, తోపాటు కొన్ని రిక్రియేషనల్ క్రీడా పోటీలు నిర్వహించబోతున్నయని తెలిపారు. ఈ పోటీలు వీక్షించడానికి అందరికీ ఉచిత ప్రవేశం కల్పించబోతున్నామని, అందరికీ అవసరమైన సౌకర్యాలను సమకూర్చామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## తమిళనాడులో సీట్ల పంపకాలపై అన్నామలై అసంతృప్తి

### బిజెపి గెలిచే చోట కేటాయించలేదని అసహనం
### కేంద్ర నాయకత్వానికి లేఖ రాసినట్లు సమాచారం

చెన్నై,మార్చి 27 : తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ-అన్నాడీఎంకే మధ్య సీట్ల పంపకాలపై బీజేపీ రాష్ట్ర శాఖ మాజీ అధ్యక్షుడు కె.అన్నామలై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పార్టీ వర్గాల సమాచారం. సీట్ల పంపకాల ఒప్పందంలో భాగంగా బీజేపీకి కేటాయించిన నియోజకవర్గాలపైనా ఆయన ఆందోళన వ్యక్తం చేస్తూ ఢిల్లీలోని పార్టీ అధిష్ఠానానికి లేఖ రాసినట్టు ఆ వర్గాలు తెలిపాయి. బీజేపీ తేలిగ్గా గెలిచే కినితుకడవు నియోజకవర్గంతో సహా పలు నియోజకవర్గాలను అన్నాడీఎంకే కేటాయించలేదని అన్నామలై ఆ లేఖలో పేర్కొన్నట్టు తెలుస్తోంది. తమిళనాడు ఎన్నికల్లో తాను పోటీ చేసేది లేదని కూడా పార్టీ అధిష్ఠానానికి తెలియజేసినట్టు చెబుతున్నారు. సీట్ల పంపకాల ఒప్పందంపై కినితుకడవు నియోజకవర్గంలో బీజేపీ కార్యకర్తలు గురువారంనాడు నిరసన ప్రదర్శన కూడా నిర్వహించారు. తమిళనాడులో ఎన్డీయే ఇటీవల సీట్ల కేటాయింపు ఒప్పందాన్ని ఖరారు చేసింది. 169 సీట్లలో అన్నాడీఎంకే పోటీ చేయనుండగా, బీజేపీకి 27 సీట్లు కేటాయించింది. ఇతర భాగస్వామ్య పార్టీలైన పీఎంకే 18, ఏఎంఎంకే 11 స్థానాల్లో పోటీ చేస్తున్నాయి. 27 సీట్లతో బీజేపీ సంతృప్తికరంగా ఉన్నట్టు ఆపార్టీ తమిళనాడు ఇన్‌చార్జి, కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ప్రకటించారు. 234 మంది సభ్యులున్న తమిళనాడు అసెంబ్లీకి ఏప్రిల్ 23న ఒకే విడతలో పోలింగ్ జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

## ప్రవాస తెలుగు మహిళకు అరుదైన గౌరవం

### యూకేలోని వార్విక్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్‌కు హేమ ఎంపిక

వరంగల్,మార్చి 27 : హనుమకొండకు చెందిన ప్రవాస భారతీయురాలు హేమ ఎల్లాప్రగడ అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. యూకేలోని వార్విక్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్‌కు 2023లో అధికార గ్రీన్ పార్టీ సభ్యురాలిగా ఎన్నికైన ఆమె తాజాగా క్యాబినెట్ కౌన్సిల్ మెంబర్‌గా ఎంపికయ్యారు. స్థానిక నగరాల్లో పాలన సాగించేందుకు డిస్ట్రిక్ట్ కౌన్సిల్స్ ఉంటాయి. డిస్ట్రిక్ట్ కౌన్సిల్‌లో అత్యధిక స్థానాలు గెలుపొందిన పార్టీ నేతను లీడర్ ఆఫ్ ది కౌన్సిల్‌గా పిలుస్తారు. సభ్యుల్లో కొందరిని క్యాబినెట్ కౌన్సిల్ మెంబర్‌గా ఎంపిక చేసి వివిధ పరిపాలనా విభాగాలను అప్పగిస్తారు. అలాగే హేమ ఎల్లాప్రగడకు ఇప్పుడు డీకార్బనైజేషన్ బాధ్యతలు అప్పగించారు.

## నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు

### సిఎం రేవంత్ సహా పలువురు స్టార్ కాంపెయినర్లు

న్యూఢిల్లీ,మార్చి 27 : నాలుగు రాష్ట్రల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రచారాన్ని విస్తృతం చేస్తోంది. మూడు రాష్ట్రాలకు సంబంధించి స్టార్ క్యాంపెయినర్ల జాబితాను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విడుదల చేశారు. ఒక్కో రాష్ట్రానికి 40 మంది చొప్పున నియమించారు. కేరళ, అస్సాం, పుదుచ్చేరితో పాటు గోవాలోని పోండా ఉప ఎన్నికల స్టార్ క్యాంపెయినర్‌గా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవహరించనున్నారు. మరోవైపు పుదుచ్చేరి స్టార్ క్యాంపెయినర్లుగా తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ నియమితులయ్యారు.

## కూలిన కళ్యాణోత్సవ వేదిక

### ఎమ్మెల్యే వేములకు తృటిలో తప్పిన ప్రమాదం

నల్లగొండ,మార్చి 27 : ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశంకు తృటిలో ప్రమాదం తప్పింది. కేతేపల్లి మండలం బండపాలెంలో శ్రీరామనవమి వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. శ్రీసీతారాముల కల్యాణోత్సవం నిర్వహిస్తున్న వేదిక అకస్మాత్తుగా కుప్పకూలింది. ఈ ప్రమాదంలో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు ఈ వేడుకల్లో పాల్గొని వెళ్లిన కొద్దిసేపటికే ఈ ప్రమాదం జరిగింది. సీతారాముల కల్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఇలాంటి సమయంలో వేదిక కూలడంతో భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లే ఈ అపశృతి జరిగిందంటూ తీవ్రంగా విమర్శించారు.

# తెలంగాణలో సమృద్ధిగా పెట్రో నిల్వలు

### గణాంకాలు విడుదల చేసిన ప్రభుత్వం




హైదరాబాద్,మార్చి 27 : తెలంగాణ రాష్ట్రంలో ఇంధన సరఫరాకు సంబంధించి ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేస్తూ ప్రభుత్వం తాజా నివేదికను విడుదల చేసింది. మార్చి 27నాటి అధికారిక గణాంకాల ప్రకారం, రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ నిల్వలు డిమాండ్ కంటే అత్యధికంగా అందుబాటులో ఉన్నాయని స్పష్టమైంది. సాధారణంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజూ అవసరమయ్యే ఇంధన పరిమాణం కంటే మార్చి 26వ తేదీన జరిగిన సరఫరా దాదాపు రెండింతలు ఎక్కువగా ఉండటం గమనార్హం. ఇది రవాణా రంగం, సామాన్య వినియోగదారులకు పెద్ద ఊరటనిచ్చే అంశం. పెట్రోల్ వినియోగాన్ని పరిశీలిస్తే, రాష్ట్రంలో రోజువారీ సగటు సరఫరా 5,883 కిలో లీటర్లుగా ఉంటుంది. అయితే, మార్చి 26 నాటికి ఏకంగా 16,609 కిలో లీటర్ల పెట్రోల్‌ను సరఫరా చేశారు. అంటే సాధారణ డిమాండ్ కంటే 182 శాతం అధికంగా పెట్రోల్ అందుబాటులో ఉంది. అదేవిధంగా, రవాణా , వ్యవసాయ రంగాలకు అత్యంత కీలకమైన డీజిల్ (ఊ÷ూఆ) సరఫరా కూడా ఆశాజనకంగా ఉంది. రోజువారీ సగటు అవసరం 7,348 కిలో లీటర్లు కాగా, ప్రభుత్వం ఏకంగా 19,580 కిలో లీటర్లను సరఫరా చేసింది. ఇది సాధారణ డిమాండ్ కంటే 167 శాతం ఎక్కువ. మొత్తంగా చూస్తే, రాష్ట్రవ్యాప్తంగా ఇంధన అవసరాలు తీర్చడానికి అవసరమైన సగటు 13,231 కిలో లీటర్లు అయితే, ప్రస్తుతం సరఫరా అవుతున్న పరిమాణం 36,189 కిలో లీటర్లుగా నమోదైంది. ఈ గణాంకాలను బట్టి చూస్తే రాష్ట్రంలో ఎక్కడా ఇంధన కొరత లేదని, సరఫరా వ్యవస్థ అత్యంత పటిష్టంగా ఉందని ప్రభుత్వం భరోసా ఇస్తోంది. ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మవద్దని, ఇంధనం కోసం కంగారుపడి బంకుల వద్ద క్యూ కట్టాల్సిన అవసరం లేదని ఈ నివేదిక ద్వారా స్పష్టమవుతోంది. 'తెలంగాణ రైజింగ్' లక్ష్యంగా ఇంధన సరఫరాలో ఎక్కడా అంతరాయం కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది.

## పశ్చిమాసియాలో ఘర్షణలు

### హోర్ముజ్ జలసంధి మూసివేత భయాల
### తాజా పరిస్థితులపై సిఎంలో ప్రధాని మోడీ చర్చ

న్యూఢిల్లీ : పశ్చిమాసియాలో ఘర్షణలు, హోర్ముజ్ జలసంధి మూసివేత భయాల కారణంగా అంతర్జాతీయ సంక్షోభం తలెత్తడంతో రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఇంధన సంక్షోభంపై చర్చించారు. పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ, ఎరువుల సరఫరాకు ఎదురవుతున్న సమస్యలు, రాష్ట్రాల సన్నద్ధతను సమీక్షించారు. అసెంబ్లీ ఎన్నికలు ప్రకటించిన రాష్ట్రాల ముఖ్యమంత్రులు మినహా తక్కిన రాష్ట్రాల మఖ్యమంత్రులు ఈ వర్చువల్ సమావేశంలో పాల్గొన్నారు. దేశ ఇంధన అవసరాలను తీర్చేందుకు, ఇంధన సరఫరా స్థిరంగా ఉండేందుకు కేంద్రం పలు చర్యలు తీసుకుంటోంది. అయితే క్షేత్రస్థాయిలో అమలు కోసం రాష్ట్రాల సహకారాన్ని ఇప్పటికే కోరింది. పశ్చిమాసియాలో పరిస్థితుల ప్రభావం అంతర్జాతీయంగా అన్ని దేశాలపై పడిందని, భారత్‌పైనా ప్రభావం ఉందని ప్రధాని మోదీ పార్లమెంటు ఉభయసభల్లోనూ ప్రకటించారు. కోవిడ్ మహమ్మారిని సమష్టిగా ఎదుర్కొన్నట్టే తాజా పరిస్థితులను కేంద్రం, రాష్ట్రాలు కలిసికట్టుగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. నిత్యావసర వస్తువుల సరఫరాకు ఎలాంటి అవాంతరం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని రాష్ట్రాలను కోరారు. టీమిండియా స్పిరిట్‌తో పనిచేసి దేశానికి మారదర్శకంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రులతో మోదీ తాజాగా వర్చువల్ సమావేశంలో పాల్గొనడం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రధానమంత్రి నిర్వహించిన వర్చువల్ మీట్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయి, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, జేకే సీఎం ఒమర్ అబ్దుల్లా, పంజాబ్ సీఎం భగవంత్ మాన్, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ మూసివేత పరిస్థితి రాదు

### రాజ్యసభలో కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ

న్యూఢిల్లీ,మార్చి27 : విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియాలో విలీనం చేసే పరిస్థితులు ఉత్పన్నం కావని కేంద్ర ఉక్కుశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ స్పష్టం చేశారు. శుక్రవారం రాజ్యసభలో వైకాపా ఎంపీ వైవీసుబ్బారెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. దేశంలో ప్రభుత్వరంగంలో పనిచేస్తున్న అన్ని స్టీల్‌ప్లాంట్లలో మాదిరిగానే కొన్ని కార్యకలాపాల కోసం కొన్ని ఏజెన్సీల సాయం తీసుకుంటున్నట్లు చెప్పారు. 'రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ ఆస్తులన్నింటినీ ఆ సంస్థ శాశ్వత ఉద్యోగులే నిర్వహిస్తున్నారు. కొన్ని కార్యకలాపాల కోసం కొన్ని ఏజెన్సీల నుంచి సాయం తీసుకుంటున్నాం. కేంద్ర ప్రభుత్వ రంగంలోని ఇతర స్టీల్‌ఎ÷-లాంట్ల తరహాలోనే ఈ చర్యలు ఉన్నాయి' అని చెప్పారు. ఈ నేపథ్యంలో ఇవి దశలవారీగా ఎ÷-లాంట్‌ను ప్రైవేటీకరించడం కిందికి రావని పేర్కొన్నారు.

## మంచుచరియలు విరిగిపడి ఏడుగురు మృతి

శ్రీనగర్,మార్చి27 : లద్దాఖ్‌లో శ్రీనగర్- లేహ్ హైవేపై జోజిలా పాస్ వద్ద మంచు చరియలు విరిగిపడిన ఘటనలో ఏడుగురు మృతి చెందారు. మరో ఐదుగురికి గాయాలయ్యాయి. మంచు చరియల కింద అనేక వాహనాలు చిక్కుకుపోయాయి. సమాచారం అందుకున్న వెంటనే బార్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బీఆర్‌వో), పోలీసు బృందాలు రంగంలోకి దిగాయి. మంచును తొలగించడంతోపాటు ట్రాఫిక్‌ను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టాయి.ఈ ప్రమాదంపై లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. ఘటనా స్థలాన్ని సందర్శించి, సహాయక చర్యలను పర్యవేక్షించారు. మృతుల కుటుంబాలకు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ సంతాపం ప్రకటించారు. గాయపడిన వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నట్లు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.

## వడ్డెర సంఘాల ఏర్పాటు

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం
### మీడియాతో మంత్రి సవిత వెల్లడి

అమరావతి,మార్చి27 : నూతన వ్డడెర సొసైటీల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని మంత్రి సవిత తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని స్పష్టం చేశారు. వడ్డెర్లకు ఇచ్చిన హామీలను మంత్రి నారా లోకేశ్ నిలబెట్టుకున్నారన్నారు. వ్డడెర్ల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని.. వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని సీఎం సంకల్పించారని మంత్రి సవిత వెల్లడించారు. కూటమితోనే వ్డడెర్లకు ఆర్థిక, సామాజిక గుర్తింపు అని మంత్రి తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మైనింగ్ లీజుల్లో వ్డడెర సొసైటీలకు 15 శాతం కేటాయింపు చేయనున్నట్లు తెలిపారు. సీనరేజీలో 50 శాతం మినహాయింపు కల్పించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర పండుగగా వడ్డె ఓబన్న జయంతిని నిర్వహిస్తున్నట్లు మంత్రి సవిత పేర్కొన్నారు. మైనింగ్ లీజుల్లో రిజర్వేషన్ల కేటాయింపు, 50 శాతం సీనరేజీ మినహాయింపు చర్యలపై వ్డడెర కులస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితకు వ్డడెర కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వరరావు, డైరెక్టర్లు ధన్యవాదాలు తెలిపారు. అలాగే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ చిత్రపటాలకు వ్డడెర్లు పాలాభిషేకం చేశారు.

## ఎక్సైజ్ సుంకం తగ్గించడం శుభవార్త

### మోడీకి కృతజ్ఞతలు తెలిపిని రామచంద్రరావు

హైదరాబాద్,మార్చి 27 : ప్రధాని నరేంద్ర మోడీ శ్రీ రామ నవమి పర్వదినం సందర్భంగా ఎక్సైజ్ సుంకాన్ని భారీగా తగ్గించడం ఒక సాహసోపేతమైన నిర్ణయమని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అభివర్ణించారు. దేశ ప్రజలకు తీపి కబురు అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరుగు తున్నప్పటికీ, సామాన్య, మధ్య తరగతి ప్రజల ప్రయోజనాలే పరమావధిగా, జనరంజకమైన నిర్ణయంగా ఆయన అభివర్ణించారు. కేంద్ర ప్రభుత్వం డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని ఏకంగా 'సున్నా' స్థాయికి తగ్గించడం పెట్రోల్‌పై కూడా రూ. 10 భారాన్ని తగ్గించి కేంద్రం తన బాధ్యతను చాటుకుందని తెలిపారు. ఇప్పుడు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం తన బాధ్యతను ఎప్పుడు నెరవేరుస్తుందని రాంచందర్ రావు ప్రశ్నించారు.

### తిరుమలలో సీతారాములకు స్నపన తిరుమంజనం

తిరుమల,మార్చి 27 : శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం తిరుమలలోని శ్రీ సీతా లక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్ర స్వామి ఉత్సవమూర్తులకు, స్నపన తిరుమంజనం నిర్వహించారు.శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలోని ప్రత్యేక వేదికపై ఉత్సవ మూర్తులకు కన్నుల పండుగగా స్నపన తిరుమంజనం జరిగింది. తిరుమల పెద్ద జీయర్ స్వామి, టీటీడీ ఈవో రవిచంద్ర, అదనపు ఈవో వెంకయ్య చౌదరి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దేశీయ విమానయానరంగం భద్రత

### పార్లమెంటరీ ప్యానల్ తీవ్ర ఆందోళన

న్యూఢిల్లీ,మార్చి 27 దేశంలోని పౌర విమానయాన రంగంలో భద్రతపై పార్లమెంటరీ ప్యానెల్ తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. 50 శాతం వాణిజ్య విమానాల్లో సాంకేతిక లోపాలు ఉన్నాయని స్టాండింగ్ కమిటీ ఆన్ సివిల్ ఏవియేషన్ తాజాగా వెల్లడించింది. ఏడాదికాలంగా చేపట్టిన తనిఖీల్లో వాటిని గుర్తించామని, తరచూ అవే సాంకేతిక సమస్యలు వెలుగు చూస్తున్నాయని పేర్కొన్నది. జనవరి 2025 నుంచి ఫిబ్రవరి 2026 వరకు 754 విమానాల్లో ఆడిట్ నిర్వహించగా.. 377 విమానాల్లో లోపాలు ఉన్నట్లు గుర్తించారు. ఆడిట్ చేసిన వాటిలో ఇండిగో విమానాల సంఖ్యే ఎక్కువని.. లోపాలు కూడా వాటిలోనే అధికంగా ఉన్నాయని స్టాండింగ్ కమిటీ ఆన్ సివిల్ ఏవియేషన్ వెల్లడించింది. ఫిబ్రవరి మూడు వరకు 405 విమానాల్లో ఆడిట్ నిర్వహించగా.. 148 ఫ్లైట్లలో లోపాలు ఉన్నాయని పేర్కొన్నది. కొన్ని లోపాలు రిపీట్ అయ్యాయని తెలిపింది. 166 ఎయిరిండియా, 101 ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానాల్లో తనిఖీలు చేపట్టారు. వాటిల్లోనూ లోపాలు వెలుగు చూశాయి. దాదాపు సగం ఈ రెండు విమానయాన సంస్థలకు చెందిన వాటిల్లోనే ఉన్నాయి. ఈ స్థాయిలో లోపాలు వెలుగు చూడటంపై కమిటీ ఆందోళన వ్యక్తంచేసింది. ఇవి ప్రయాణికుల భద్రత, సంస్థల విశ్వసనీయతపై ప్రభావం చూపిస్తాయని హెచ్చరించింది. గత ఏడాది అహ్మదాబాద్ విమాన ప్రమాదం తర్వాత ఎయిరిండియాపై డీజీసీఏ నిర్వహించిన ఆడిట్‌ను కూడా నివేదిక ప్రస్తావించింది. ఆ ఆడిట్‌లో దాదాపు 100 భద్రతాలోపాలను గుర్తించారు. అందులో 7 ఉల్లంఘనలు లెవెల్-1కి సంబంధించినవని, వాటివల్ల తీవ్ర ముప్పు పొంచి ఉండటంతో వెంటనే వాటిని సరిచూసుకోవాలని ఎయిరిండియాకు డీజీసీఏ సూచించింది. విమానాల మోడళ్లను బట్టి శిక్షణ విషయంలో వ్యత్యాసాలు ఉండటాన్ని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ప్రస్తావించింది. 2025 చివరి నాటికి భద్రతా ఉల్లంఘనలకు సంబంధించి 19 నోటీసులను విమానయాన సంస్థలకు డీజీసీఏ జారీ చేసింది. వాటిలో 9 నోటీసులు ఎయిరిండియాకే వెళ్లాయని వెల్లడించింది.

## సూర్యఘర్ పనులను వేగవంతం చేయాలి

### సిఎండిలను ఆదేశించిన మంత్రి గొట్టిపాటి

అమరావతి : రాష్ట్ర వ్యాప్తంగా ఆర్డీఎస్ఎస్ పనులు వేగంగా పూర్తి చేయాలని సీఎండీలకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ప్రణాళికాబద్ధంగా పీఎం సూర్యఘర్ కనెక్షన్లను అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. డిస్కంల సీఎండీలతో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి శుక్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పీఎం సూర్యఘర్, ఆర్డీఎస్ఎస్ పనుల పురోగతిపై సీఎండీలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రతీ నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా అందించే పీఎం సూర్యఘర్ కనెక్షన్లను వేగవంతంగా చేపట్టాలని మంత్రి తెలిపారు. జగజ్జీవన్ రామ్ జయంతి నుంచి అంబేడ్కర్ జయంతి నాటికి ప్రతీ నియోజకవర్గంలో కనీసం 2 వేల కనెక్షన్లు పూర్తి చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. వచ్చే వ్యవసాయ సీజన్‌కు పెండింగ్‌లో ఉన్న అగ్రికల్చర్ కనెక్షన్లు మంజూరు చేయాలన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో విద్యుత్ ప్రమాదాలు, ట్రాన్స్‌ఫార్మర్ చోరీలను అరికట్టేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీఎం చంద్రబాబు సూచనల మేరకు విద్యుత్ ఛార్జీల భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో శాఖాధికారులు, ఉద్యోగులు రెట్టింపు ఉత్సాహంతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

## ఆకివీడు పెద్దపేటలోని శ్రీరామనవమి వేడుకల్లో ఘర్షణ

### హరిజనపేటలో రామాలయ నిర్మాణంపై విభేదాలు
### ఓ వర్గంపై మరో వర్గం దాడితో పలువురికి గాయాలు

భీమవరం : ఆకివీడు పెద్దపేటలోని శ్రీరామనవమి వేడుకల్లో ఘర్షణ రాజుకుంది. ఓ వర్గం మరో వర్గంపై దాడి చేయడంతో జనసేన నాయకుడికి, ఇద్దరు కార్యకర్తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానిక పెద్దపేటలోని రామాలయం వద్ద శ్రీరామనవమి వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్ రఘురాం కృష్ణంరాజు పాల్గొన్నారు. ఈ వేడుకలను పెదపేటలోని ఒక వర్గం బహిరంగంగానే వ్యతిరేకించినట్లు సమాచారం. హరిజన పేటలో రామాలయంకు వారు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారు. మరో వర్గం అనుకూలంగా ఉంది. ఈ స్థితిలో రామాలయం నిర్మాణం చేపడతామని స్థానిక ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు ఇటీవల ప్రకటించారు. ఎమ్మెల్యే అభిప్రాయాన్ని వ్యతిరేకిస్తున్న ఒక వర్గం ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాకను వ్యతిరేకించారు. అయినప్పటికీ పోలీసులు బందోబస్తు మధ్య రఘురామ కృష్ణంరాజు రామాలయంలోకి వచ్చి హారతిచ్చి కొబ్బరికాయలు కొట్టి వెళ్లిపోయారు. అయితే రఘురామకృష్ణ రాజు రాకను వ్యతిరేకించిన వర్గీయులు ఆయన రాకను అడ్డుకున్నారు. దాడికి దిగారు. ఈ దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన కొందరిపై ఎమ్మెల్యే వెళ్ళిపోగానే మరోసారి దాడి జరిగింది. ఈ దాడిలో జనసేన నాయకుడు గవర అనిల్ తీవ్రంగా గాయపడ్డారు. అతనిపై ఇనప వస్తువులు గాజు వస్తువులతో దాడి చేసినట్లు తెలుస్తోంది. మరో ఇద్దరు కార్యకర్తలకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే వీరందరినీ స్థానిక పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు వైద్య సహాయం అందించారు. దాడిని ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు. అయితే ఈ దాడి ఒక పథకం ప్రకారం ఎమ్మెల్యే పై జరగవలసిందని, తప్పిందని అక్కడ కొందరు గుసగుసలాడుకుంటున్నట్లు సమాచారం. ఈ విషయం ఎమ్మెల్యే చెవికి చేరడంతో తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ కార్యకర్తల పై దాడి తనపై చేసిన ప్రయత్నం ఎలాంటి పరిస్థితుల్లో వదిలేది లేదని హెచ్చరించారు.

## తుంగభద్రలో మునిగి నలుగురు మృతి

కర్నూలు,మార్చి 27 : తుంగభద్ర నదిలో స్నానానికి దిగి నలుగురు మృతి చెందిన దుర్ఘటన శుక్రవారం కర్నూలు జిల్లా కోసిగి ఆర్డీఎస్ ఆనకట్ట వద్ద జరిగింది. పెండ్లి వేడుకలో పాల్గొనడానికి కర్నాటకలోని మాన్వికి చెందిన 15 మంది రెండు రోజుల క్రితం కందుకూరు గ్రామానికి వచ్చారు. వివాహం ముగిసిన తర్వాత ఈరోజు ఉదయం వారంతా సరదాగా తుంగభద్ర నదిలో స్నానం చేసేందుకు వెళ్లారు. నదిలో దిగిన నలుగురు ఈత రాకపోవడంతో నీటమునిగి మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు ఉన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఇంధనంపై ఎక్సైజ్ డ్యూటీ తగ్గింపు

### ప్రధానికి చంద్రబాబు, లోకేశ్ అభినందనలు

అమరావతి,మార్చి 27 : పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం తగ్గింపును ఏపీ స్వాగతిస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. సవాళ్ల సమయంలో నాయకత్వ పటిమ బయటపడుతుందన్నారు. క్లిష్టపరిస్థితుల్లో దేశానికి స్థిరత్వం కల్పిస్తున్న మోదీ నేతృత్వం దేశానికి ఓ వరమన్నారు. అనేక దేశాలు ఇంధన ధరల భారం ప్రజలపై మోపుతున్నాయి. భారత్ మాత్రం ప్రజా ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకుంటోంది. ఇది ఎన్డీయే ప్రభుత్వ ప్రజా ప్రాధాన్యానికి నిదర్శనం అని చంద్రబాబు అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. పెట్రోల్, డీజిల్‌పై సుంకాలు తగ్గించిన ప్రధానికి మంత్రి నారా లోకేశ్ ధన్యవాదాలు తెలిపారు. ప్రజలపై భారం పడకుండా ప్రధాని తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. ఎక్సైజ్ సుంకం లీటర్ పెట్రోల్‌పై రూ.10, డీజిల్‌పై పూర్తిగా రద్దు చేసినట్లు చెప్పారు. ప్రజా సంక్షేమ ప్రభుత్వమని ఎన్డీయే నిరూపించుకుందని అన్నారు.

# సంపాదకీయం

## ఆందోళనకరంగా ద్రవ్యోల్బణం

పశ్చిమాసియా సంక్షోభం, ముడి చమురు ధరలు, ద్రవ్యోల్బణం, వడ్డీరేట్ల పెంపు.. ఇలా అనేక అంశాలు దేశ ఆర్థిక ప్రగతికి ప్రతిబంధకాలుగా మారుతున్నాయి. ముఖ్యంగా ధరల పెరుగుదల, చమురు అలభ్యత, రూపాయి మారకం విలువ పెరగడం వెరసి భారత జిడిపిపై తీవ్ర ప్రభావం చూపుతోంద. ద్రవ్యోల్బణానికి కూడా కారణమవుతోంది. పశ్చిమాసియా యుద్ధ పరిస్థితులు ఇప్పట్లో సద్దుమణిగేలా లేవు. దీంతో ఇధంన లభ్యత ఎలా ఉంటుందో తెలియదు. ధరలు పెరగడం మాట ఎలా ఉన్నా అభ్యత అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ట్రంప్, ఇరా÷- పట్టుదలతో ఈ సంక్షోభం ఇప్పట్లో చల్లారేలా లేదు. ఈ ఏడాదికిగాను దేశ జీడీపీ వృద్ధి అంచనాలను అమెరికా బహుళజాతి ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్, అంతర్జాతీయ ఆర్థిక సేవల దిగ్గజం గోల్డ్‌మన్ సాచ్స్ మరోసారి తగ్గించింది. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియా భగ్గుమంటున్న విషయం తెలిసిందే. గల్ఫ్ దేశాల్లో ముడి చమురు, ఎల్‌పీజీ, ఎల్‌ఎన్‌జీ ఉత్పత్తికి బ్రేకులుపడ్డాయి. భారత ఇంధన అవసరాల్లో దాదాపు 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతుండగా.. మిడిల్ ఈస్ట్ నుంచి పెద్ద ఎత్తునే వస్తున్నది. గత నెల 28 నుంచి ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ వైమానిక దాడులను ప్రారంభించాయి. అప్పట్నుంచి గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. అమెరికాకు మద్దతిస్తున్నారని పొరుగు దేశాలైన కువైట్, ఖతార్, యూఏఈ, సౌదీ అరేబియా, బహ్రెయిన్, ఇరాక్‌లపై ఇరాన్ దాడులు చేస్తున్నది. ఆయా దేశాల్లోని చమురు, గ్యాస్ క్షేత్రాలనే లక్ష్యంగా చేసుకుని క్షిపణులు, డ్రోన్లను ప్రయోగిస్తున్నది. దీంతో క్రూడాయిల్, సహజ వాయువు ఉత్పత్తి నిలిచిపోయింది. పైగా మిడిల్ ఈస్ట్ నుంచి భారత్, చైనా సహా ఇతర దేశాలకు జరిగే రవాణాలో కీలకమైన హార్ముజ్ జలసంధిని కూడా ఇరాన్ మూసేసింది. ఈ పరిణామం ఒక్కసారిగా గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు, గ్యాస్ ధరల పెరుగుదలకు దారితీసింది. ఈ నేపథ్యంలో దేశీయ మార్కెట్‌లో ఆయా పెట్రో ఉత్పత్తుల ధరలూ పెరిగాయి. గ్యాస్ కొరత కూడా కనిపిస్తుండగా, దేశవ్యాప్తంగా చాలా హోటళ్లు, ఇతర గ్యాస్ ఆధారిత వ్యాపారాలు, పరిశ్రమలు మూతబడుతున్నదీ చూస్తూనే ఉన్నాం. ఎరువుల తయారీ కుంటుబడి వ్యవసాయ రంగం సైతం ప్రభావితం అవుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈసారి దేశ ఆర్థిక వృద్ధిరేటు 5.9 శాతాన్ని మించి ఉండబోదని గోల్డ్‌మన్ సాచ్స్ తాజాగా అభిప్రాయపడింది. 2026లో దేశ జీడీపీ వృద్ధి 7 శాతంగా ఉండొచ్చని గతంలో గోల్డ్‌మన్ సాచ్స్ అంచనా వేసింది. అయితే ఈ నెల 13న దీన్ని 6.5 శాతానికి తగ్గించింది. ఇప్పుడు 5.9 శాతానికి కుదించింది. కేవలం 11 రోజుల్లోనే అర శాతానికి పైగా కోత పెట్టడం గమనార్హం. దీని వెనుక మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలే కారణంగా ప్రధానంగా కనిపిస్తున్నాయి. ఇక రవాణా రంగంపైనా భారం పడుతుండగా.. పెరిగిన పెట్రోల్, డీజిల్ రేట్లతో ఆయా వస్తూత్పత్తులన్నింటి ధరలూ ఎగబాకి ద్రవ్యోల్బణం విజృంభిస్తున్నది. ఇది మరింత ముదిరితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రాబోయే ద్రవ్య సమీక్షల్లో కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించే అవకాశాలు లేకపోలేదు. దీంతో వడ్డీరేట్లు పెరుగడం ఖాయమనే మెజారిటీ విశ్లేషకులు అంటున్నారు. అదే జరిగితే రుణ లభ్యత క్షీణించి అన్ని రంగాల్లో కార్యకలాపాలు మందగిస్తాయి. మొత్తంగా దేశ ఆర్థిక వ్యవస్థ ప్రభావితమవుతుందని గోల్డ్‌మన్ సాచ్స్ చెప్తున్నది. ముడి చమురు దిగుమతుల్లో ఏర్పడిన అంతరాయం.. దేశంలో అన్నింటి ధరల్ని ఎగదోయ గలదని గోల్డ్‌మన్ సాచ్స్ హెచ్చరిస్తున్నది. ఈ క్రమంలోనే ఈ ఏడాది ద్రవ్యోల్బణం 4.6 శాతానికి పెరుగవచ్చని అంచనా వేస్తున్నది. గతంలో ఇది 3.9 శాతంగానే ఉండటం గమనార్హం. కాగా, హార్ముజ్ జలసంధిలో వచ్చే నెల ప్రథమార్ధం వరకు పరిస్థితులు ఇలాగే ఉంటాయన్న అభిప్రాయాన్ని గోల్డ్‌మన్ సాచ్స్ వెలిబుచ్చుతున్నది. దీంతో భారత్ జీడీపీ అంచనాలు ఇంకా తగ్గిపోయినా ఆశ్చర్యం లేదన్న సంకేతాలు వస్తున్నాయి. డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయిలో కదలాడుతున్నది. దీంతో ఈ ఒత్తిడి ఆర్బీఐపై తప్పక ఉంటుందని, అందుకే రెపోరేటు 50 బేసిస్ పాయింట్లు పెరిగే వీలున్నదని గోల్డ్‌మన్ సాచ్స్ అంచనా వేస్తున్నది. ఈ ఏడాదిలో ఇప్పటిదాకా రూపీ వాల్యూ దాదాపు 4 శాతం పతనమైంది. సోమవారం తొలిసారి 94 మార్కునూ దాటేసింది. నిజానికి గత ఏడాది మొత్తంగా 4.7 శాతం పతనం నమోదైంది. కానీ ఈ 3 నెలల్లోనే ఇంచుమించుగా అంతటి నష్టాలు వాటిల్లాయి. రూపాయి విలువ పడిపోయినకొద్దీ దేశంలోకి వచ్చే దిగుమతులు ఖరీదవుతాయి. చివరకు ఈ భారం వినియోగ దారులపైనే పడుతుంది. ఇక దేశీయ కరెంట్ ఖాతా లోటు జీడీపీలో ఈ సంవత్సరం 2 శాతానికి పెరుగవచ్చని గోల్డ్‌మన్ సాచ్స్ చెప్తున్నది. ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థపై విదేశీ రుణ భారం పెరుగు తుందని, డాలర్ నిల్వలు పడిపోయే వీలుందని అంటున్నది. దీనికితోడు రూపాయి కనిష్ఠ స్థాయికి పడిపోతోంది. మారకం విలువ పడిపోవడం వివిధ రంగాలపై ప్రభావం చూపుతోంది. దీంతో రానున్న రోజుల్లో ద్రవ్యోల్బణం మరింత ఆందోళనకరంగా ఉండనుంది.

# ఇంకా తేలని లక్షలాది ఓటర్ల భవిత



పశ్చిమబెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. తృణమూల్ కాంగ్రెస్, బిజెపి, ఇతర పార్టీలు జోరుగా ప్రచారాలు సాగిస్తున్నా ఇంకా కొన్ని లక్షల మంది ఓటర్ల భవిత ఎటూ తేలక న్యాయ పరిశీలనలో ఉండడం ఉత్కంఠ రేపుతోంది. ఎన్నికల కమిషన్ చేపట్టిన ప్రక్షాళన ప్రక్రియలో దాదాపు 64 లక్షల ఓటర్ల పేర్లు తొలగించడం తీవ్ర ప్రకంపనలు సృష్టించింది. దీంతో తొలగింపునకు గురైన ఓటర్ల విషయంలో సుప్రీం కోర్టు జోక్యంతో న్యాయపరిశీలన జరుగుతున్నప్పటికీ ఇంకా దాదాపు 30 లక్షల మంది తుది నిర్ణయం కోసం నిరీక్షిస్తున్నారంటే ఈ ఎన్నికలు ఎంత గందరగోళం రేపుతున్నాయో తెలుస్తోంది. ఎన్నికల కమిషన్ ప్రత్యేక సమగ్ర పరిశీలన (సర్) చేపట్టక ముందు పశ్చిమబెంగాల్‌లో మొత్తం ఓటర్ల సంఖ్య 7కోట్ల 89 లక్షలు ఉండేది. స్థానికంగా వారు లేరని, కొందరికి డూప్లికేట్ ఓట్లు ఉన్నాయని, మరికొందరికి సరైన రికార్డులు లేవని ఇలా వివిధ కారణాలతో ఎన్నికల కమిషన్ 64 లక్షల ఓటర్లను జాబితాల్లోంచి తొలగించింది. ూశ్రీంశీ =ఘుు - మనం తెలుసుకోవాల్సిన చరిత్ర ూాంజవతీఅంవఎవత్ మరింత స్క్రూటినీ అవసరం అన్న కేటగిరి కింద మరో 60 లక్షల మంది ఓటర్ల పేర్లు ఉంచింది. దీనిపై ఫిర్యాదుల వెల్లువ రావడంతో సుప్రీం కోర్టు జోక్యం చేసుకుని ఎన్నికల కమిషన్ పక్కన పెట్టిన ఓటర్ల వివరాలను పరిశీలించి న్యాయం చేకూర్చాలని ప్రత్యేకంగా న్యాయాధికారులను ఏర్పాటు చేయించింది. అలాగే వచ్చిన వివాదాలను పరిష్కరించడానికి కలకత్తా హైకోర్టు పర్యవేక్షణలో 19 ట్రిబ్యునళ్లు ఏర్పాటయ్యాయి. పెండింగ్‌లో ఉన్న 60 లక్షల ఓటర్లలో న్యాయాధికారులు పరిష్కరించిన 29 లక్షల ఓటర్ల జాబితా సోమవారం రాత్రి విడుదలయింది. సోమవారం ప్రకటించిన తొలి అనుబంధ జాబితాలో మంత్రి గులాం రబ్బనీ, తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థి పేర్లు కూడా ఉండడం గమనార్హం. బుధవారం వరకు 60 లక్షల ఓటర్లలో 32 లక్షల ఓటర్లు న్యాయపరిశీలనలోనే ఉన్నారని రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయం ప్రకటించింది. ఈ 32 లక్షల ఓటర్ల పేర్లలో కనీసం 40 శాతం అంటే దాదాపు 13 లక్షల మంది పేర్లు జాబితా లోంచి తొలగించినట్టు అనధికారిక సమాచారం. మరిన్ని కనుగొనండి బ్రేకింగ్ న్యూస్ న్యాయ సలహా సేవలు ూశ్రీఙఅఎం ూశ్రీంశీ =ఘుు - భారత్-అమెరికా వాణిజ్యంలో అసమానతలు ఇంకా 28 లక్షల మంది ఓటర్ల పేర్లు న్యాయపరిశీలనలోనే చిక్కుకున్నాయి. వీరంతా తాము ఈసారి ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం లభిస్తుందో లేదో అన్న సందిగ్ధంలో నిరీక్షిస్తున్నారు. ఎన్నికల కమిషన్ మొదటి సప్లిమెంటరీ జాబితా 10 లక్షల పేర్లతో మార్చి 23 అర్ధరాత్రిని విడుదల చేసింది. ఆ జాబితా విడుదల చేసి 40 గంటలైనా కూడా మొదటి జాబితాలో పేర్లు ఎందుకు తొలగించారో అధికారిక సమాచారం ఏదీ లేదు. రాష్ట్రం మొత్తం మీద 60 లక్షల పేర్లు 700 జ్యుడీషియల్ అధికారుల పరిశీలనలో ఉన్నాయి. నియోజకవర్గాలు, బూత్‌లవారీగా ఆన్‌లైన్‌లో డేటా అందుబాటులో ఉన్నప్పటికీ, ఏ ప్రభుత్వ కార్యాలయంలోనూ కాగితాలపై జాబితాలు కనిపించడం లేదని ఓటర్లు ఆందోళన చెందుతున్నారు. డిజిటల్ సదుపాయం లేకుంటే వారికి ఎలాంటి సమాచారం అందనట్టే. అదీ కూడా ఎలెక్షన్ కమిషన్ వెబ్‌సైట్ లోకి పేర్లు వెళ్లినప్పుడే ఓటర్లు వ్యక్తిగతంగా పరిశీలించుకోగలుగుతారు. ఎవరి పేర్లు అయితే తొలగించబడ్డాయో వారు రాష్ట్రం లోని జిల్లాల్లో ఏర్పాటు చేసిన 19 ట్రిబ్యునళ్లలో అప్పీలు చేసుకోవచ్చు. ఆ విధంగా వచ్చిన అభ్యంతరాలను ట్రిబ్యునళ్లు తిరిగి పరిశీలిస్తాయని అధికారులు చెబుతున్నారు. కానీ కేవలం నెలరోజుల గడువు మాత్రమే మిగిలి ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈ పరిశీలన పూర్తవుతుందా? అన్నదే ప్రశ్న. పరిష్కరించిన ఓటర్ల సప్లిమెంటరీ జాబితాలను ప్రతీ శుక్రవారం ప్రకటించే బదులు, ప్రతిరోజూ విడుదల చేయడానికి కలకత్తా హైకోర్టు అనుమతిని ఎన్నికల అధికారులు పొందారు. మరిన్ని కనుగొనండి వార్తాపత్రిక యాప్ ఆధ్యాత్మిక పుస్తకాలు తెలుగు వార్తలు ూశ్రీంశీ =ఘుు - ఇరాన్ ధాటికి చేతులెత్తేసిన డొనాల్డ్ ట్రంప్ ూాంజవతీఅంవఎవత్ కానీ క్షేత్రస్థాయి పరిశీలనలో అనేక మంది తమ పేర్లు తొలగించబడడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉదాహరణకు మాల్దా జిల్లా సుజాపూర్ నియోజకవర్గం లోని శిలంపూద్ ఒకటో గ్రామ పంచాయతీ ఏరియాలో 522 మంది ఓటర్లు న్యాయపరిశీలనలో ఉన్నారు. అయితే వీరిలో 427 మంది పేర్లు తొలగించారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ గ్రామ పౌరులమైన తాము ఇప్పుడేం చేయాలి? అని 70 ఏళ్ల వృద్ధుడు ప్రశ్నిస్తున్నారు. ఈ వృద్ధుని పేరు కూడా జాబితా నుంచి ఎన్నికల అధికారులు తొలగించేశారు. సర్ ప్రక్రియ నిర్వహించినప్పుడు డాక్యుమెంట్లు సమర్పించినప్పటికీ భారీ ఎత్తున పేర్లు తొలగించబడ్డాయని స్థానిక ప్రజల ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా బెంగాల్‌లో మరో సమస్య తెరపైకి వచ్చింది. సరిహద్దు లోని ఓటర్లు చొరబాటుదారులుగా వారిని ఈసారి గుర్తించడం లేదు. ూశ్రీంశీ =ఘుు - కేరళ ఎన్నికల్లో ఫిరాయింపుల బెడద 1972 లో బంగ్లాదేశ్ విముక్తి పోరాటం జరిగినప్పుడు బంగ్లాదేశ్ నుంచి భారీ సంఖ్యలో కాందిశీకులు భారత్‌కు తరలి వచ్చారు. వారిలో అత్యధికులు ముస్లింలు. 1974 లో భారత్ బంగ్లాదేశ్ భూసరిహద్దు ఒప్పందం అమలు లోకి వచ్చింది. ఈ ఒప్పందం ద్వారా తమకు భారత పౌరసత్వ గుర్తింపు లభించినప్పటికీ వీరిని ఎన్నికల కమిషన్ ‘అనిశ్చితి’ కేటగిరిలో ఉంచింది. 2002 ఓటర్ల జాబితాలో వీరికి చట్టపరమైన డేటా లేదని ఎన్నికల కమిషన్ అభ్యంతరం చెబుతోంది. ఇటువంటి వందల కుటుంబాలు ఇప్పుడు ఓటు హక్కు కోల్పోయి తార్కిక వాదంలో ఇరుక్కున్నారు. మార్చి 23న ఎన్నికల కమిషన్ విడుదల చేసిన తొలి జాబితాలో వీరి పేర్లు లేవు. ఈ కారణంగా వీరి ఓటు హక్కు సందిగ్ధంలో ఊగిసలాడుతోంది. పౌరులుగా ధ్రువీకరణ పత్రాలు లేక ఓటు హక్కు కోల్పోయిన ఇటువంటి వారి ఓటు హక్కు రక్షణ కోసం గట్టిగా పోరాటం సాగిస్తానని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించారు.

## గల్ఫ్ ఆఫ్ మెక్సికోలో భారీ స్థాయిలో చమురు తెట్టు

### సముద్ర జీవులపై తీవ్ర ప్రభావం

మెక్సికో : గల్ఫ్ ఆఫ్ మెక్సికోలో 600 కి.మీ మేర భారీ స్థాయిలో చమురు తెట్టు ఏర్పడటం ఆందోళన కలిగిస్తోంది. చమురు తెట్టు విస్తరించి సముద్ర జీవ వైవిధ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నట్లు మెక్సికో అధికారులు వెల్లడించారు. దీనివల్ల ఏడు ప్రకృతి సంరక్షణ ప్రాంతాలతో సహా సముద్రంలోని జీవరాశులపై పెను ప్రభావం పడిందన్నారు. రెండు సహజ చమురు ఊటలు, ఓ చమురు నౌక సముద్రంలో బోల్తాపడడం వల్ల ఈ ముప్పు సంభవించిందన్నారు. కొన్ని నెలల క్రితం భారీ వర్షాలు, వరదల కారణంగా మెక్సికోలోని వెరాక్రూజ్ ప్రాంతంలో సహజంగా చమురు బయటకు వచ్చే పైప్‌లైన్ దెబ్బతింది. దీంతో లీకైన చమురు నదుల ద్వారా సముద్రంలోకి చేరి, సుమారు 200 కిలోమీటర్ల తీరప్రాంతాన్ని దాటి మొత్తం 600 కిలోమీటర్ల వరకు వ్యాపించింది. అదనంగా, కాంపెచే బేలోని మరో సహజ చమురు ఊట కూడా నిరంతరం లీక్ అవుతూ కాలుష్యాన్ని మరింత పెంచుతోంది. ఇంకా ?. మూడు నెలల క్రితం సముద్రంలో ఒక చమురు నౌక మునిగిపోవడం వల్ల పరిస్థితి మరింత విషమించింది. ఈ ఘటనల వల్ల సముద్రంలోని వందలాది చేపలు, సముద్ర తాబేళ్లు వంటి జలచరాలు ప్రాణాలు కోల్పోతున్నాయి. అలాగే, ప్రకృతి సంరక్షణ ప్రాంతాలు, బయోస్పియర్ రిజర్వులు, జాతీయ పార్కులు కూడా తీవ్రంగా ప్రభావితమ య్యాయి. ప్రస్తుతం కాలుష్యాన్ని నియంత్రించేందుకు అధికార సిబ్బంది శుభ్రపరిచే చర్యలు చేపడుతున్నారు.

## వరంగల్ రైల్వే ట్రాక్‌పై గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

వరంగల్,మార్చి 27 : కాజీపేట-వరంగల్ రైల్వే స్టేషన్ల మధ్య రైల్వే ట్రాక్‌పై గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కలకలం రేపింది. గురువారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. జీఆర్పీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 35-40 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి ఏపీ ఎక్స్‌ప్రెస్ కిందపడి మృతి చెందాడు. రైలు కింద పడటంతో తలకు, ఇతర శరీర భాగాలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు క్రీమ్ కలర్ ఫార్మల్ ప్యాంట్, యాష్ / బ్లూ కలర్ ఫుల్ షర్ట్ ధరించి ఉన్నాడు. సుమారు 5 అడుగుల 6 అంగుళాల ఎత్తు, ఎరుపు వర్ణం, నల్లని తల వెంట్రుకలు, గడ్డం, మీసాలు కలిగి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కుడి చేతి పైన ఇంగ్లీష్ పచ్చబొట్టు తప్ప మరే ఇతర ఆధారాలు లభించలేదు. రైల్వే అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. అనంతరం మృతదేహాన్ని ఎంజీఎం దవాఖాన మార్చురీలో భద్రపరిచి, దర్యాప్తు చేపట్టారు. మృతుడి ఆచూకి తెలిసిన వారు. 9701747014, 8712658627 ఫోన్ నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు.


## ఒంటిమిట్టలో ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకుశ్రీకారం

### తలంబ్రాల ప్యాకింగ్ పనిలో మహిళలు

ఒంటిమిట్ట,మార్చి 27 : ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం ధ్వజారోహణంతో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమ య్యాయి. ఉదయం 9.30 నుండి 10.15 గంటల మధ్య వృషభ లగ్నంలో పాంచరాత్ర ఆగమశాస్త్రబద్ధంగా గరుడపటాన్ని ప్రతిష్టించి శాస్త్రోక్తంగా ధ్వజారోహణ ఘట్టం నిర్వహించారు. కంకణబట్టర్ శ్రీ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా గరుడ ధ్వజపటాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి గరుడ ప్రతిష్ట, ప్రాణప్రతిష్ట, నేత్రోన్మీలనం నిర్వహించారు. ధ్వజస్తంభానికి నవకలశ పంచామృతాభిషేకం చేసినట్టు చెశారు. రాగతాళ నివేదన ద్వారా ఇంద్రాది సకలదేవతలను, నవగ్రహాలను, అష్టదిక్పాల కులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించి ధ్వజారోహణం నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు చతుర్వేద పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవోలు శ్రీమతి ఎ. ప్రశాంతి, శ్రీ ఎ. శివప్రసాద్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఇకపోతే శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 1న జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణం కోసం ఆలయంలో శుక్రవారం తలంబ్రాల ప్యాకింగ్‌ను టీటీడీ శాస్త్రోక్తంగా ప్రారంభించింది. శ్రీ సీతా రామ కళ్యాణం కోసం తలంబ్రాల తయారీకి అవసరమయ్యే పసుపు వినియోగిం చేందుకు మార్చి 25న పుసుపు దంచే కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడి హాలులో బియ్యం, పసుపు, నెయ్యి కలిపి తలంబ్రాలు తయారు చేస్తున్నారు. తలంబ్రాలతో పాటు ముత్యం, కంకణం ఉంచి 1.60 లక్షల ప్యాకెట్లను సిద్ధం చేస్తున్నారు.

## సతులి విజ్ఞత గృహపతు అజ్ఞత

శ్రీశుక ఉవాచ- రాజేంద్రా! రామకృష్ణులు గోపకులతో కూడి బృందావన ధామానికి దూరంలో గోవులను మేపుతున్నారు. అది మండు వేసవి. చండ కిరణుని ఎండ తాపం భరించలేక దండి చెడి- బడలిపోయి గోప కుమారులు తరుల దండ- వృక్ష సమూహాలను అండగా గైకొన్నారు. గొడుగుల వలె నీడలు ఇస్తున్న ఆ చెట్లను చూచి కడు వేడుక పడి గోప బాలకులు శ్రీకృష్ణ బలరామాదులతో ఇలా నుడివారు.. ‘మిత్రులారా! ఈ ద్రుమాలను చూడండి. ఎవ్వరికీ ఎలాంటి హాని కలిగించవు. ఒకరి జోలి- జోక్యం లేకుండా, కాని పనులకు పోకుండా ఏకాంతంగా ఉంటాయి. ఎండ వాన చలిగాలి మంచుల బారి నుండి ఆశ్రయిం చిన వారిని రక్షిస్తాయి. కోరువారికి భూరిగా- జోరుగా తమ పట్టలు- బెరళ్లు, గంధం, జిగురు, భస్మం, చిగురుటాకులు, తేనెలు, వేళ్లు, పూలు, పండ్లు సమంచి తంగా పంచి ఇచ్చి ఎంతగానో మేలుచేస్తాయి.’ ఇలా చెప్పుకొంటూ బాలలందరూ తిన్నగా కాళిందీ తీరానికి చేరుకున్నారు. అందులో ఉన్న పెద్ద మడుగులో మెల్లగా పశువులకు చల్లని నీరు తాగించి, ఆ దగ్గరలోనే వాటికి కసవు మేపుతూ ‘అన్నా! ఆకలి వేస్తోంద’ని కన్నయ్యకు విన్నవించారు. తన భక్తురాండ్రగు ముని భార్యలను కనికరింపదలచి వనమాలి మాధవుడు ఆ యాదవ బాలురతో%ా% ‘వల్లవ కుమారులారా! ఈ వనంలో వేదవేత్తలైన విప్రులు స్వర్గలోక ప్రాప్తికై ఘనంగా ఆంగిరసమనే జన్నం- యజ్ఞం చేస్తున్నారు. వారి చెంతకు వెళ్లి నేను అడిగానని ఇంత అన్నం అర్థించి తెండి’ అని అన్నాడు. శుకముని ఔత్తరేయునితో- అవనీపతీ! గొల్లపిల్లలు గ్రద్దన- వేగంగా యాగశాల వద్దకు వచ్చారు. గగనం దద్దరిల్లే విధంగా నిగమ- వేదధ్వని వినిపిస్తోంది. జన్నపు పెద్దలను కని మ్రొక్కి పిన్నలు ‘అవనీ సురు(బ్రాహ్మణు)లారా! ఓ మహనీయు లారా! బలరామకృష్ణులు వని- అడవిలో పసువులను మేపుతూ అలసి ఆగొన్నారు. దయచేసి అన్నం పెట్టండి’ అని అర్థించారు.



ఆధ్యాత్మికం

# పటాన్చెరులో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం..

● పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు ● భారీ సంఖ్యలో భక్తులు హాజరు ● నియోజకవర్గంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్





**పటాన్చెరు, మార్చ్ 27(ది క్రైమ్ న్యూస్):** శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రఖ్యాత శ్రీ కోదండ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో భక్తుల హర్షధ్వానాల మధ్య, మంగళ వాయిద్యాల నాదంతో, పండితుల వేదమంత్రోచ్చారణల మధ్య అభిజిత్ లగ్నంలో శుక్రవారం మధ్యాహ్నం శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం కన్నుల పండుగగా సాగింది. శుక్రవారం ఉదయం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి దంపతులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి మేళతాళాల మధ్య తమ స్వగృహం నుండి వేడుకగా బయలుదేరి స్వామి వార్లకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నంలో అర్చకులు సాంప్రదాయబద్ధంగా కల్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం ఆలయ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. వేల సంఖ్యలో భక్తులు కల్యాణాన్ని వీక్షించేందుకు తరలివచ్చారు. ఆలయం అందంగా పుష్పాలతో అలంకరించబడగా, ఆధ్యాత్మిక వాతావరణం మరింత పులకరించింది. ఎమ్మెల్యే జిఎంఆర్ సూచనలకు అనుగుణంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు పూర్తి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. పటాన్చెరు పట్టణం మొత్తాన్ని విద్యుత్ దీపాలతో, సీతారాముల చిత్రాలతో, పుష్పాల అలంకరణలతో ఆధ్యాత్మిక వైభవాన్ని సృష్టించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ఆ భగవంతుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం పటాన్చెరు డివిజన్ పరిధిలోని బండలగూడ, పంచముఖి హనుమాన్, శ్రీ రామ్ నగర్, శాంతినగర్ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయాలలో ఏర్పాటుచేసిన సీతారాముల కళ్యాణ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయా దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరికీ శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ప్రజాప్రతినిధులు, పట్టణ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.


# గీతంలో “డిజిటల్ సాన్నిహిత్యం”పై ఆతిథ్య ఉపన్యాసం



**పటాన్చెరు, మార్చ్ 27(ది క్రైమ్ న్యూస్ ):** హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఆంగ్లం, ఇతర భారత విభాగం ఆధ్వర్యంలో “డిజిటల్ సాన్నిహిత్యం: అంతర్-ఆసియాలో యువతులు” అనే శీర్షికతో శుక్రవారం ప్రత్యేక ఆతిథ్య ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెంటర్ ఫర్ ఏషియన్ స్టడీస్ డైరెక్టర్ ప్రొఫెసర్ తేజస్విని నిరంజన ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఆసియా నగరాలైన హాంగ్‌కాంగ్, సింగపూర్, గ్వాంగ్‌జౌ, బెంగళూరుల్లో ఆమె నిర్వహించిన బహుళ ప్రాంతీయ పరిశోధన ఆధారంగా, నయా ఉదారవాద ఆర్థిక వ్యవస్థలు,అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల సంస్కృతులు డిజిటల్ మాధ్యమాన్ని ఎలా ప్రభావితం చేస్తున్నాయో వివరించారు. ముఖ్యంగా యువతులు తమ గుర్తింపు, సంబంధాలు, ఆత్మీయతను నిర్వహించుకునే విధానాల్లో డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు ఎలా మార్పులు తీసుకువస్తున్నాయో విశ్లేషించారు. ప్రజా, వ్యక్తిగత జీవితాల మధ్య సరిహద్దులు ఎలా మారుతున్నాయి, డిజిటల్ మాధ్యమాల ద్వారా సామాజికత ఎలా ఆవిర్భవిస్తోంది, రోజువారీ జీవితంలో స్మార్ట్‌ఫోన్‌ల ప్రాధాన్యం ఎంతగా పెరిగిందనే అంశాలను ఆమె ప్రాధాన్యంగా ప్రస్తావించారు. అలాగే భాషా వినియోగం, ఆన్‌లైన్--ఆఫ్‌లైన్ సంబంధాలు, డిజిటల్ సన్నిహిత ప్రవర్తనలో వస్తున్న కొత్త రూపాలను విశ్లేషించారు. సమకాలీన కాలంలో భావప్రసార విధానాలు, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల వినియోగం, ఎంపిక చేసిన భాషా శైలి భావోద్వేగ వ్యక్తీకరణను, సామాజిక సంబంధాలను ఎలా పునర్నిర్మిస్తున్నాయో ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జీఎస్‌హెచ్‌ఎస్ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ థరు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. చివరగా విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మోండల్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ప్రొఫెసర్ తేజస్విని నిరంజన గీతంలో సెంటర్ ఫర్ ఏషియన్ స్టడీస్ డైరెక్టర్‌గా కొనసాగుతూ, హాంకాంగ్‌లోని లింగ్నాన్ విశ్వవిద్యాలయంలో అనుబంధ ప్రొఫెసర్‌గా కూడా సేవలందిస్తున్నారు. సంస్కృతి, సంగీతం, వలసానంతర అధ్యయనాల్లో ఆమెకు విశేష ప్రతిష్ఠ ఉంది. అనేక ప్రాముఖ్యమైన రచనలు, సంపాదకత్వం నిర్వహించిన ఆమె, అమెరికన్ లిటరరీ ట్రాన్స్‌లేటర్స్ అసోసియేషన్ నుంచి జాతీయ అనువాద పురస్కారం అందుకున్నారు.

# రామచంద్రస్వామి చల్లగా చూడు.. మా నియోజకవర్గ ప్రజలను ఆశీర్వదించు

● మాదారంలో కన్నుల పండువగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ ● పూజ కార్యక్రమాలకు హాజరైన సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ● ఆలయానికి 1,01,116 విరాళం అందజేత





**పటాన్చెరు, మార్చ్ 27(ది క్రైమ్ న్యూస్):** “రామచంద్రస్వామి చల్లగా చూడు.. నియోజకవర్గ ప్రజలను ఆశీర్వదించు” అంటూ సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. జిన్నారం మండలం, గడ్డపోతారం పురపాలక సంఘం పరిధిలోని మాదారం గ్రామంలో 42 అడుగుల భారీ హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. శుక్రవారం శ్రీరామనవమి పురస్కరించుకొని ఈ భారీ విగ్రహ ప్రతిష్టాపన వేడుకకు గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపనతో పాటు ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారంగా 1,01,116 నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత సిద్ధిస్తుందని, ఇటువంటి కార్యక్రమాలు గ్రామంలో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. శ్రీరామచంద్ర స్వామి కృపతో నియోజకవర్గ ప్రజలు ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం...





**సుల్తానాబాద్, మార్చి 27 (ది క్రైమ్ న్యూస్):** సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి, బొంతకుంటపల్లి, ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామాల్లో , సుల్తానాబాద్ పట్టణంలోని శాస్త్రినగర్, మార్కండేయ కాలనీ శ్రీ.రామనవమి మహోత్సవని పురస్కరించుకొని శుక్రవారం రోజున పలు రామాలయాల్లో శ్రీ.సీతారాముల కల్యాణాన్ని వీక్షించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ముందుగా అర్చకులు గ్రామ ప్రజలు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు... తదుపరి ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్, పలు గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు...

# అందరికి ఆదర్శం శ్రీరాముని జీవితం

శ్రీ సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్






**ధర్మపురి, మార్చి 27, (ది క్రైమ్ న్యూస్):** శ్రీరాముని జీవితం అందరికి ఆదర్శమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు. ధర్మపురి మండలం దొంతాపూర్ గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో నిర్వహించిన కళ్యాణ వేడుకల్లో మంత్రి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. అలాగే ధర్మపురి మండలం తీగల ధర్మారం శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణం వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ధర్మపురి పట్టణంలోని శ్రీలక్ష్మీ నరసింహా కాలనీ నిర్వహించిన సీతారామ కళ్యాణంలో మంత్రి అడ్లూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పలు అభివృద్ధి పనులకు సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్యారావు శంఖుస్థాపన



**తిమ్మాపూర్, మార్చి27(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ లో డంపింగ్ యార్డ్, ప్రభుత్వ పాఠశాలలో క్రీడా మైదానం అభివృద్ధి పనులను సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్యారావు శుక్రవారం టెంకాయ కొట్టి ప్రారంభించారు.అనంతరం సర్పంచ్ సంధ్యారావు మాట్లాడుతూ... ఎన్నికల్లో గ్రామ యువతకిచ్చిన మాట ప్రకారం మైదాన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, గ్రామంలో పారిశుధ్య నిర్వహణను శాస్త్రీయంగా చేపట్టేందుకు డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. పర్యావరణాన్ని రక్షించేలా,గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడమే లక్ష్యంగా డంపింగ్ యార్డ్ ఉపయోగపడుతుందని పేర్కొంటూ చెత్తను ఏడవడితే ఆడ వేయకుండా డంపింగ్ యార్డ్‌ను ఉపయోగించుకుంటూ పరిశుభ్రమైన గ్రామానికై ప్రతి ఒక్కరూ బాధ్యతగా అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సంధ్యారావు ప్రజలను కోరారు.మాజీ వైస్ ఎంపిపి,మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు(టైగర్)ఉప సర్పంచ్ అంజలి రెడ్డి, వార్డు సభ్యులు నూనె సురేష్, వంగల శ్రీనివాస్ రెడ్డి, దాడి మొండయ్య, రొడ్డ హరిత అనిల్, అవుల నర్సయ్య, సిరిగినేని కొండల్ రావు, స్వరూప కొండయ్య, ఆలువాల ప్రశాంత్, నాగ్మా నౌషీన్ నిసార్ గ్రామ యువత, క్రీడాకారులు, గ్రామస్తులు సర్పంచ్ సంధ్యారావుతో పాటు శంఖుస్థాపనలో పాల్గొన్నారు.

# రాములవారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న తిప్పర్తి నిఖేష్



**గన్నేరువరం, మార్చి27(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలంలో శుక్రవారం శ్రీరామ నవమి సందర్భంగా వివిధ గ్రామాల్లోని ఆంజనేయ ఆలయాల్లో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. బీజేపీ మండలాధ్యక్షుడు తిప్పర్తి నికేష్ రాములవారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిఖేష్ మాట్లాడుతూ....రాములవారు సీతమ్మను వివాహమాడిన పర్వదినాన్ని శ్రీరామ నవమిగా హిందువులు జరుపుకుంటారని, కుటుంబ విలువలకు,ధర్మానికి ప్రాధాన్యమిస్తూ సాగిన సీతారాముల బంధానికి భారత సంస్కృతిలో పవిత్రమైన స్థానం ఉందని నికేష్ పేర్కొన్నారు. కష్ట సుఖాల్లో ఒకరికొకరు తోడుగా నీకు నేనున్నాననే ధైర్యాన్నిస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన సీతారాముల ప్రేమ బంధం అజరామరమని కొనియాడుతూ సుభిక్షంగా,సుఖ శాంతులతో జీవించేలా సీతారాముల చల్లని దీవెనలు మండల ప్రజలపై ఉండాలని వెడుకున్నట్లు నిఖేష్ పేర్కొన్నారు.

# కరీంనగర్‌లో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

● పాల్గొన్న డిప్యూటీ మేయర్ యాదగిరి అపర్ణ-సునీల్ రావు దంపతులు





కరీంనగర్ టౌన్, మార్చ్ 27(ది క్రైమ్ న్యూస్)నగరంలోని పలు ఆలయాల్లో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి యాదగిరి అపర్ణ - సునీల్ రావు దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై, కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.నగరంలోని పలు ప్రాంతాల్లో జరిగిన కళ్యాణ వేడుకలో పాల్గొన్నారు. భగత్ నగర్ హెలిప్యాడ్ గ్రౌండ్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణం.హరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలు.అంజనాద్రి (గుట్టమీద) శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం మరియు కపిశ్వర స్వామి దేవాలయాల్లో పూజలు.రామ్ నగర్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో 47వ డివిజన్ కార్పొరేటర్ గాజ రమ-శివరాం ఆధ్వర్యంలో జరిగిన కళ్యాణం.లక్ష్మీ నగర్ శ్రీ హనుమాన్ దేవాలయం సమీపంలో 38వ డివిజన్ కార్పొరేటర్ దేవసాని సరస్వతి - సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు.లోక కళ్యాణం కోసం జరిగిన ఈ మహోత్సవాల్లో అపర్ణ-సునీల్ రావు దంపతులు సీతారాముల వారికి భక్తిశ్రద్ధలతో పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన వితరణ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ నగర ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ సీతారాముల ఆశీస్సులతో నగరం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని తరించారు.

# సుల్తానాబాద్‌లో వైభవంగా సీతారాముల కల్యాణం


**సుల్తానాబాద్, మార్చి 27 (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌లోని మార్కండేయ కాలనీ లో శ్రీరామనమవి పర్వ దినాన్ని పురస్కరించుకొని శ్రీ పెరుగిద్ద ఆంజనేయ స్వామి ఆలయం లో శ్రీ సీతారాముల కల్యాణం మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది: శ్రీరామనవమి పర్వదినాన ఆలయ ప్రాంగణంలో సీతారాముల కళ్యాణాన్ని అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ వేడుకను వీక్షించడానికి సుల్తానాబాద్ చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలు పూలతో అందంగా అలకరించారు భక్తుల "జై శ్రీరామ్" నినాదాలతో సుల్తానాబాద్ కాలనీలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎండ తీవ్రత దృశ్య ఆలయ కమిటీలు మంచినీరు మజ్జిగ సౌకర్యాలు కల్పించాయి. కళ్యాణ అంతరం వితరణ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు .ఈ క్షేత్రం సుల్తానాబాద్ ప్రాంతంలో అత్యంత శక్తివంతమైన హనుమాన్ దేవాలయాలలో ఒకటిగా గుర్తింపు పొందింది. ఇక్కడి ఆంజనేయ స్వామిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, చైర్ పర్సన్ అంతటి పుష్పలత,రైస్ మిల్లు యజమానులు పల్లమురళి ,ఆలయ నిర్వాహకులు ఆకుల రామూర్తి ,భక్తులు, ప్రజా ప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు.





# శ్రీ పట్టాభిరామ, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం...

**కరీంనగర్ టౌన్, మార్చ్27(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పట్టాభిరామ , శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో శుక్రవారం రోజున శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుక లుఅంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితులు తిరునగిరి వెంకటాద్రి స్వామి, తిరునగిరి హర్షవర్ధన్ స్వామి ల వేదమంత్రోత్సవాల తో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుక కన్నుల పండుగ గా కొనసాగింది. ఈ సందర్భంగా వేద పండితులు తిరునగరి వెంకటాద్రి స్వామి మాట్లాడుతూ ధర్మరక్షణలో, ఆదర్శ పరిపాలనకు నిదర్శనం మన శ్రీరామచంద్రుడన్నారు. ధర్మాన్ని కాపాడేందుకు జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత ప్రజా పాలకుడు శ్రీ రామచంద్ర ప్రభువేనన్నారు. హిందూ బంధువులందరూ రాముడి అడుగుజాడల్లో నడుస్తూ , ధర్మబద్ధంగా జీవిస్తూ, ఐక్యంగా ముందు కొనసాగాలన్నారు. ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 18న తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ ( సుభాష్ నగర్ ) లో నిర్వహిస్తున్న హిందు సమ్మేళనం ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హిందూ ఐక్యతనే హిందూ సమాజానికి పెద్ద బలం లాంటిదన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ కళ్యాణ మహోత్సవానికి అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకుతీర్థ, ప్రసాదము, అన్న ప్రసాద వితరణ చేపట్టారు . కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న డివిజన్ కార్పొరేటర్ కాల్వ మల్లేశం, మహాత్మా నగర్ సర్పంచ్ పొన్నాల సంపత్, మాజీ ఎంపీపీ కుంట రాజేందర్ లను దేవాలయ కమిటీ సన్మానించింది. ఈ కార్యక్రమంలో శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయ ధర్మకర్తల సేవాసమితి అధ్యక్షులు చిందం నరసయ్య, గడప శేఖర్, సల్ల రాజయ్య, మల్లేశం, సిరిపురం శ్రీనివాస్, చిందం ముత్యం, ఐతం వెంకన్న, శంకర శర్మ, బూట్ల కర్ణాకర్ , రాజేందర్, సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, కుమార్, మొగిలి, మధు, మహేందర్, మృత్యుంజయం, నారాయణ, భరత్, చిందం అంజి, కొత్తూరి శ్రీనివాస్, సాయి, అక్షయ్, రేవంత్ లతోపాటు మహిళా భక్తులు తదితరులు అశేష సంఖ్యలో పాల్గొన్నారు.





# శేషప్ప కళావేదికపై శ్రీ స్వామివారల నిత్య కళ్యాణంతో పాటు శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం

**ధర్మపురి, మార్చి 27, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి ఆలయంలో శుక్రవారం శ్రీ రామనవమి సందర్భంగా శేషప్ప కళా వేదిక పై శ్రీ స్వామివారల నిత్యకళ్యాణంతో పాటు శ్రీ సీతారాముల వారి కళ్యాణం ఘనంగా నిర్వహించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం వలె ఈ సంవత్సరం కూడా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం వారి ఆలయం ప్రాంగణంలోగల శ్రీ శేషప్ప కళావేదికపై శ్రీ స్వామివారల నిత్యకళ్యాణంతో పాటు శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం దేవస్థానం వేదపండితులు, అర్చకులచే వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసచార్యులు, ముఖ్య అర్చకులు నంభి శ్రీనివాసాచార్యులు, అర్చకులు నంభి అరుణ్ కుమార్, చక్రపాణి కిరణ్ కుమార్, వొద్దిపర్తి కార్తీక్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ మరియు అర్చకులు సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.







# ఘనంగా ధర్మపురిలో మున్నూరు కాపు దినోత్సవ ర్యాలీ





**ధర్మపురి, మార్చి 27, (ది క్రైమ్ న్యూస్):** శుక్రవారం శ్రీరామనవమి రోజు మున్నూరు కాపుల దినోత్సవ సందర్భంగా ధర్మపురి పట్టణంలో పెద్ద సంఖ్యలో సభ్యులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ ఈ రోజు శ్రీరామ నవమి సందర్భంగా అందరూ రాముణ్ణి ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని, మున్నూరు కాపులు ఐకమత్యంతో ఉండి రాముని ధర్మంను పాటిస్తూ సమాజశీలో ఆదర్శంగా నిలవాలని కోరారు. అనంతరం రాష్ట్ర ఎస్సి ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కి మున్నూరు కాపులకు నామినేటెడ్ పదవులలో తగిన గౌరవం కల్పించాలని కోరడం జరిగింది. గత 40 సంవత్సరాల నుండి కాపులకు దేవస్థాన ఛైర్మెన్ పదవి ఇవ్వలేదని మున్నూరు కాపు కులస్థులకు ఈసారి అవకాశం కల్పించాలని, అదేవిదంగా మార్కెట్ కమిటీ చైర్మన్ విషయంలో మున్నూరు కాపులకు అవకాశం కల్పించాలని మంత్రి అడ్లూరి. లక్ష్మణ్ కుమార్‌కి క్యాంపు కార్యాలయంలో సభ్యులు కలిసి వినతి పత్రం సమర్పించారు. దినికి మంత్రి సానుకూలంగా స్పందించారని సభ్యులు పేర్కొన్నారు.

## రైలు ప్రమాదంలో మానకొండూరువాసి మృతి...!



**మానకొండూర్, మార్చి27(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలానికి చెందిన శ్రీరామోజు శ్రీనివాస్ అనే వ్యక్తి కాశికి వెళ్తూ రైలు ప్రమాదానికి గురై మృతి చెందాడు. మానకొండూర్ లో బంగారం పని చేసే శ్రీనివాస్ కుటుంబంతో పాటు కరీంనగర్ లో స్థిరపడగా గత మూడు నెలల క్రితం శ్రీనివాస్ తల్లి మరణించింది. తల్లి అస్థికలు తీసుకుని గురువారం సాయంత్రం కాశీకి వారణాశి రైలులో వెళుతుంగా మహారాష్ట్రలోని అహమ్మద్ నగర్ జిల్లా కేంద్రానికి సమీపంలోని సేవగావ్ రైల్వేస్టేషన్ లో త్రాగు నీటి కోసం రైలు దిగే క్రమంలో మరో రైళ్లు డీకొట్టగా శ్రీనివాస్ అక్కడిక్కడే మృతిచెందాడు.మృతుడికి భార్య,ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నారు.

# కళ్యాణం కమనీయం అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని గోదావరిఖని పట్టణంలోని కాకతీయ నగర్ భక్తాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో భద్రాచలంలో మాదిరిగానే గత 17 సంవత్సరాల నుంచి ఈ సంవత్సరంతో 18వ సంవత్సరం 18 శక్తి పీఠాల మాదిరిగానే ఆలయ ప్రధాన అర్చకులు బూర్ల గణేష్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు అభిజిత్ లగ్న మూర్తన అంగరంగ వైభవంగా కన్నుల పండుగ శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించారు, ఆలయ ప్రధాన అర్చకులతో పాటు నూతి అంబాదాసు నెల్లి లక్ష్మీనారాయణ పవనశర్మ ఆడేపు శ్రీరాములు చాణక్య శర్మ బండారి రాజమల్లు శ్రీరాముల శర్మ, తదితర వేద పండితుల మధ్య అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు వేలాది మంది భక్తులు పాల్గొని వారి ముక్కులను ఆ సీతారాముల సాక్షిగా మొక్కుకున్నారు, వారి కుటుంబాలు పిల్లాపాపలు వారి గ్రామాలు తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో సకల జీవులు సకల ప్రాణులు సంతోషంగా ఆయురారోగ్యాలతో జీవించాలని భక్తులు ఆ సీతారాముల కళ్యాణం సాక్షిగా వారి వారి మొక్కులను మొక్కుకున్నారు, ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు దాట్ల జేమ్స్ రెడ్డి డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య యాదవ్ బారసా నాయకు లు నీరటి శ్రీనివాస్ గొర్రె నర్సింగరావు మొలుగూరి మహేష్ కాకతీయ నగర్ బస్తి వాసులు ఉప్పరి మల్లమ్మ ఆగయ్య గొర్రె రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## గుండె సమస్యలకు దానిమ్మ రసం దివ్యౌషధం..

ఫైబర్, విటమిన్లు, ఖనిజాలతో నిండిన దానిమ్మ పండు శరీరానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నందున్న శరీర కణాలను రక్షించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. ఇది దీర్ఘకాలిక మంటను తగ్గించడంలో, టైప్-2 మధుమేహం వంటి వ్యాధులను నివారించడంలో కూడా ప్రభావవంతంగా పనిచేస్తుంది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు వ్యతిరేకంగా ప్రతిఘటించే సామర్థ్యం దానిమ్మ పండులోని కొన్ని భాగాల్లో ఉంటాయని అధ్యయనాలు చెబుతున్నాయి. దానిమ్మపండులో పాలీఫెనోలిక్ అనే ప్రయోజనకరమైన సమ్మేళనం ఉంటుంది. ఈ పండు గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. దానిమ్మ రసం తాగితే ఛాతీ నొప్పి తీవ్రత తగ్గుతుందని నిపుణులు అంటున్నారు. కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా దానిమ్మ రసం నివారిస్తుంది. అందుకే ఈ జ్యూస్‌ని రెగ్యులర్‌గా తాగితే కిడ్నీలు బాగుంటాయని నిపుణులు సూచిస్తుంటారు. దానిమ్మ రసం నోటి దుర్వాసనను తగ్గిస్తుంది. నోటిలోని బ్యాక్టీరియాను తగ్గించడం ద్వారా దంత క్షయాన్ని నివారిస్తుంది. క్రమం తప్పకుండా దానిమ్మ రసాన్ని తింటే జీర్ణశక్తి మెరుగుపడుతుంది. దానితో పాటు ప్రేగులలో ఉండే ప్రయోజనకరమైన బ్యాక్టీరియా సంఖ్య కూడా పెరుగుతుంది. ఫలితంగా గ్యాస్-గుండె మంట సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. దానిమ్మలో ఉండే ఎల్లాగిటానిన్ అనే యాంటీఆక్సిడెంట్ అల్జీమర్స్, పార్కిన్సన్స్ వ్యాధులను నివారించడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తుంది.

# చిట్కుల్‌లో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

● నీలం మధు ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు ● స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాలు సమర్పణ ● భారీగా హాజరైన భక్త జనులకు స్వామి వారి ముత్యాలు పంచిన నిర్వాహకులు.. ● అలరించిన సంగీత కార్యక్రమాలు ● భక్తి గీతాలకు మహిళలతో కలిసి కోలాటం ఆడిన నీలం మధు దంపతులు.. ● సీతారాముల గుడి కట్టించి, శ్రీరామనవమి వేడుకలు జరిపిన నీలం దంపతులు

**పటాన్చెరు,మార్చ్ 27(ది క్రైమ్ న్యూస్ ):** పటాన్ చెరు నియోజకవర్గంలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ జి టి ఎన్ కాలనీలో శ్రీరామనము సందర్భంగా శ్రీ సీతారామ కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు .మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ సహకారంతో కళ్యాణ వేడుకలు అత్యంత వైభవోపేతంగా కోనసాగాయి. నీలం మధు సొంత నిధులతో నిర్మించిన ఈ ఆలయంలో గత ఐదు రోజులుగా వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు జరిగాయి. జలధివాసం, ధాన్యాధివాసం వంటి క్రతువులతో పాటు లోక కల్యాణం కోసం నిర్వహించిన హోమాలు, యజ్ఞ యాగాదులతో చిట్కుల్ గ్రామం భక్తిపారవశ్యంలో మునిగిపోయింది. ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్టించిన స్వామివారి విగ్రహాలకు మహా కుంభాభిషేకం నిర్వహించి, భక్తుల సందర్శనార్థం ఆలయాన్ని సిద్ధం చేశారు. శ్రీరామనవమి రోజున అభిజిత్ లగ్నంలో సీతారాముల కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. నీలం మధు ముదిరాజ్ దంపతులు తమ స్వగృహం నుంచి పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను ఊరేగింపు గా తీసుకుని వచ్చి స్వామి వార్లకు సమర్పించి కళ్యాణ వేడుకలో పాల్గొన్నారు. సీతారాముల విగ్రహాలను చూడముచ్చటగా అలంకరించి ముత్యాల తలంబ్రాలతో సాగిన ఈ కల్యాణ ఘట్టం భక్తులకు కనువిందు చేసింది. ఈ మహత్తర కార్యక్రమానికి భక్తజనసంద్రం పెద్ద ఎత్తున హాజరై స్వామివారి కళ్యాణ మహోత్సవంలో భాగస్వాములు అయ్యారు. సీతారాముల





కళ్యాణం సందర్భంగా ఏర్పాటుచేసిన సంగీత విభావరిలో గాయని భవాని ఆధ్వర్యంలో గాయకులు ఆలపించిన గీతాలు ఆహుతులను విశేషంగా అలరించాయి. ఆలయ ప్రాంగణమంతా జైశ్రీరామ్ నినాదాలతో మార్మోగి ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ప్రముఖ గాయని గాయకులు ఆలపించిన భక్తి పాటలకు మహిళలతో కలిసి నీలం మధు దంపతులు కోలాటం ఆడి ఉత్సాహం పెంచారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామస్తులందరి సహకారంతో నూతన ఆలయ నిర్మాణం పూర్తి కావడం, సీతారాముల ప్రతిష్టాపన జరగడం తనకెంతో సంతోషాన్ని కలిగిస్తోందని అన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను, శాంతిని పెంపొందిస్తాయని తెలిపారు. ఆ సీతారాముల దయతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ ఉత్సవాలకు విచ్చేసిన భక్తులందరికీ అన్న వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



# రామ-చంద్ర పట్టాభిషేకం కై ఎదురుచూస్తున్న ప్రజలు

● తెలంగాణలో రావణ పాలన అంతంకై వానర సైన్యం వలె కార్యకర్తలు ఉద్యమించాలి: వ్యాల్ల హరీష్ రెడ్డి

**గోదావరిఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీరామ నవమి ని పురస్కరించుకొని శ్రీ సీతారామ కళ్యాణం మహోత్సవానికి విచ్చేస్తున్న ప్రజలు భక్తులు మహిళలకు దాహార్తి తీర్చాలనే సంకల్పంతో రామగుండం నియోజకవర్గం లోని ప్రధాన ఆలయాల వద్ద జరిగే కళ్యాణోత్సవ వేడుకలలో ఉచిత మజ్జిగ, చలి వేంద్ర కేంద్రాలు ప్రారంభించామని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎనిమిదవ కాలనీ, గోదావరిఖని కోదండ రామాలయం, గంగానగర్, చంద్రశేఖర్ నగర్ లో అన్న ప్రసాదం తో పాటు గోదావరిఖని బస్టాండ్ సమీపంలోని ఐబి కాలనీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం కల్యాణోత్సవానికి వచ్చే ప్రజలకి ఉచిత, మజ్జిగ పంపిణీ చేశామని తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ... సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవం రామచంద్రుడి పట్టాభిషేకం భక్తులు ఆశీర్వచనం పొందేందుకు పెద్ద సంఖ్యలో వస్తారని వారి సౌకర్యార్థమే వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఉచిత మజ్జిగ పంపిణీ చేస్తున్నామని అన్నారు. అలాగే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు ఎగవేసి, రైతులకు రైతుబంధు మోసం, మహిళలకు పింఛన్లు, నిరుద్యోగులకు టోకరా పెట్టిన రావణ పాలన అంతం కొరకు ఎదురుచూస్తున్నారని, రాబోయే తెలంగాణ ప్రభుత్వం లో రామ-చంద్ర( కేటీఆర్-కెసిఆర్)




పట్టాభిషేకం కై భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు ఉద్యమించాలని ప్రజల అభీష్టం మేరకు రామచంద్ర పట్టాభిషేకం నిర్వహించేలా కంకణబద్ధులై ముందుకు సాగాలని హరీష్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజల కోరికలు సిద్ధించేలా రైతులు మంచి లాభసాటి వ్యవసాయం పొందేలా సీతారామాంజనేయ స్వామి ఆశీస్సులు అందించాలని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గంగాజమున తహజీబ్ ముస్లిం లు పెద్ద ఎత్తున పాల్గొనడం హర్షించదగ్గ విషయమని అన్నారు.

# ధర్మపురి ప్రజల గుండెల్లో నిలిచిపోయే విధంగా అభివృద్ధి చేస్తా

● 11కేవీ నూతన లైన్‌ను ప్రారంభించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి, మార్చి 27, (ది క్రైమ్ న్యూస్):** 2009 నుండి ప్రతిపక్షంలో ఉంటు ధర్మపురి నియోజకవర్గంలోని అనేక ప్రజా సమస్యలపై అవగాహన ఉందని అన్ని సమస్యలకు ఒక్కటొక్కటిగా పరిష్కరిస్తు ధర్మపురి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతానని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ధర్మపురి పట్టణంలో ఇళ్లపై ప్రమాదకరంగా ఉన్న 11కేవీ విద్యుత్ లైన్ తొలగింపు పనులు పూర్తి కావడంతో నూతన ఏర్పాటు చేసిన 11కేవీ లైన్ ను మంత్రి లక్ష్మణ్ కుమార్ పట్టణంలోని కమలాపూర్ రోడ్డులో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ 2014లో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను ఏనాడు పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. తాను 2009 నుండి ధర్మపురిలో ప్రతిపక్ష నాయకుడిగా ఉంటూ అనేక ప్రజా సమస్యలపై పోరాటం చేశానని మంత్రి గుర్తు చేశారు. నియోజకవర్గంలోని ప్రజా సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నానని మంత్రి అన్నారు. ప్రజలకు సేవ చేయాలనే చిత్తశుద్ధి ఉంటేనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని మంత్రి తెలిపారు. ధర్మపురి పట్టణంలో నైట్ కళాశాల ప్రారంభించడంతో పాటు విద్యార్థులకు కొత్తగా డిగ్రీ కళాశాల తీసుకువచ్చామని మంత్రి తెలిపారు. ధర్మపురిలో బస్ డిపో నిర్మాణం పూర్తి చేస్తామని అలాగే రానున్న గోదావరి పుష్కరాలకు పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి ధర్మపురి పట్టణానికి కావాల్సిన బైపాస్ రోడ్లు ఇతర మౌలిక సదుపాయాలు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ధర్మపురి పట్టణంలో 11 కేవీ విద్యుత్ లైన్ తో 110 కుటుంబాలు ఇబ్బంది పడేవని మంత్రి అన్నారు. శ్రీరాములపల్లి నుండి ధర్మపురి వరకు 11కేవీ లైన్ షిఫ్టింగ్ చేయడంతో అనేక మందికి ఉపయోగం కలిగిందని మంత్రి తెలిపారు. ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి రూ. 4.60 కోట్లతో విద్యుత్ లైన్స్ షిఫ్టింగ్ అవుతున్నాయని మిగిలిన గ్రామాల్లో సైతం విద్యుత్తు లైన్ల షిఫ్టింగ్ పనులు పూర్తి చేసి నియోజకవర్గంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలో విద్యుత్ షాక్ తో మరణించిన పశువుల యజమానులకు ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ చెక్కులు పంపిణీ చేశారు. బుగ్గారం సెక్షన్ పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన అనిల్ కు రూ. 40 వేలు, గోపులాపూర్ గ్రామానికి చెందిన విజయకు రూ. 40 వేలు, రాయపట్నం కి చెందిన సత్తయ్య కు రూ. 40వేలు, నక్కల పేటకు చెందిన గంగవ్వకు రూ. 40వేలు, తుమ్మెనాలకు చెందిన గంగన్నకు రూ.7 వేల విలువైన చెక్కులను మంత్రి ఈ సందర్భంగా అందజేశారు. ధర్మపురి పట్టణంలో 30 ఏళ్లుగా 11 కేవీ విద్యుత్ వైర్లతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అనేక సందర్భాల్లో విద్యుత్తు వైర్లు తొలగించాలని వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ సమస్య పరిష్కారం రాలేదని ఈ సందర్భంగా స్థానికులు తెలిపారు. ఇళ్లపై నుంచి 11 కేవీ విద్యుత్ వైర్లు పోవడంతో పలువురు విద్యుత్ షాక్





తో మరణించడంతో పాటు తీవ్రగాయాలతో బయటపడ్డారని స్థానికులు గుర్తు చేశారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో సమస్యకు పరిష్కారం దొరికింది అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, వైస్ చైర్మన్ ఇందారం రామన్న, ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సంగనభట్ల దినేష్ తో పాటు పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, ట్రాన్స్ కో ఎస్ఈ సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.

# కరివేపాకు మజ్జిగ

## ఒక గ్లాసు తాగితే ప్రయోజనాలే వేరు..!



ఉత్తమ ఆహారాలలో మజ్జిగ అతి ముఖ్యమైనది. మజ్జిగను భోజనానికి ముందు, భోజనం తర్వాత, పడుకునే సమయంలో ఎప్పుడైనా తీసుకోవచ్చు. ఒక గ్లాసు మజ్జిగ తాగడం వల్ల సహజంగా వేసవి ఎండ నుంచి శరీర ఉష్ణోగ్రతను చల్లబరుస్తుంది. మజ్జిగ జీర్ణక్రియను మెరుగుపరిచే ప్రోబయోటిక్. ఇది గట్‌లోని ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాను కూడా సమతుల్యం చేస్తుంది. మజ్జిగను ఇతర మూలికలు, సుగంధ ద్రవ్యాలతో కలిపి తీసుకోవడం వల్ల అదనపు ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అలాగే, కరివేపాకు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కరివేపాకులో కార్బోహైడ్రేట్లు, ఫైబర్, కాల్షియం, ఫాస్పరస్, ఐరన్, విటమిన్లు సి,ఎ,బి,ఇ మొదలైనవి ఉంటాయి. ఇవి మంచి యాంటీ ఆక్సిడెంట్లు, రక్తాన్ని శుద్ధి చేస్తాయి. ఇది ఇన్ఫెక్షన్లతో కూడా పోరాడుతుంది. కరివేపాకు జుట్టు పెరుగుదల, చర్మ సంరక్షణలో సహాయపడుతుంది. కరివేపాకు తినడం వల్ల గుండె పనితీరు కూడా మెరుగుపడుతుంది. అయితే మీరు ఎప్పుడైనా కరివేపాకు మజ్జిగ తాగారా? ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కరివేపాకు మజ్జిగకు కావలసినవి: పెరుగు 1కప్పు, నీరు 2 కప్పులు, కరివేపాకు- 1కట్ట, మిరియాల పొడి - 1/2, ఉప్పు రుచికి తగినంతగా కరివేపాకు మజ్జిగ ఎలా తయారు చేయాలి: ముందుగా పెరుగును నీళ్లలో కలిపి మజ్జిగ చేసుకోవాలి. తర్వాత మిక్సీ జార్‌లో కరివేపాకు, పచ్చిమిర్చి,మిరియాలు, ఉప్పు వేసి పేస్ట్‌లా చేసుకోవాలి.తర్వాత ఈ కరివేపాకు మిశ్రమాన్ని మజ్జిగలో వేసి బాగా కలపాలి.ఇప్పుడు హెల్తీఅండ్ టేస్టీ కరివేపాకు మజ్జిగ రెడీ.

# టెన్షన్‌లో ఉన్నారా.. ఇలా చేస్తే చాలా త్వరగా రిలాక్స్ అవ్వోచ్చు..



కాలంతో పరిగెడుతున్న జీవితాలు మనవి. ఎప్పుడూ ఉరుకులు పరుగుల జీవితాలే. కాస్త టైమ్ దొరికితే రిలాక్స్ అవ్వడానికి చూస్తాం. కానీ టైమే ఉండదు. దీనికి తోడు పని ఒత్తిడి.అందుకే చాలా మంది స్ట్రెస్ ఫీల్ అవ్వడం ఒక్కోసారి ఫ్రెస్టేట్ కూడా అవుతాం. దీంతో మానసిక ప్రశాంతత అనేది లేకుండా పోతుంది. స్ట్రెస్ కారణంగా ఏదో ఒక ఆరోగ్య సమస్య తలెత్తుతున్నాయి. అయితే వీటన్నిటికీ చెక్ పెట్టాలంటే ఇలా చేయండి అంటున్నారు నిపుణులు. ప్రతిరోజు రెగ్యులర్ పనులన్నీ పూర్తయిపోయాక.. బాడీ అంతా అలసిపోయిన కానీ నిద్ర రాదు. వర్క్ టెన్షన్, ఒత్తిడి కారణం ఏదైనా రిలాక్స్ అవుదామని అనుకున్నా నిద్ర రాదు. ఇలాంటివి మనం రెగ్యులర్?గా గమనిస్తూ ఉంటాం. ఇలా అనిపించినప్పుడు ఏమీ ఆలోచించకుండా కేవలం నేలపై పడుకోవలని నిపుణులు సూచిస్తున్నారు. యోగ చేసే వారికే కాదు.. చేయని వారికి తెలిసిన ఆసనం శవాసనం. నేల మీద వెల్లకిలా పడుకొని కాళ్లు చేతులను దూరంగా ఉంచడమే శవాసనం. ఈ శవాసనం చేయడం ద్వారా కండరాల మధ్య ఉన్న ఒత్తిడి తొలగిపోతుంది. ఆందోళనలో ఉన్నప్పుడు ఇలా నేలపై పడుకోవడం ద్వారా అసంకల్పిత ప్రతీకార చర్యను శాసించే నాడులు ఉత్తేజం చెంది.. ఒత్తిడి హార్మోన్లను నియంత్రిస్తాయి. దీంతో మనసు కుదటపడుతుంది అని అంటున్నారు నిపుణులు. నిత్యం యోగా, ఆసనాలు, ధ్యాసం లాంటివి చేసే వారికి ఇవన్నీ కొత్తేమీ కాదు. కానీ వీటిని రెగ్యులర్ గా చేయని వారికి కూడా ఈ శవాసనంచాలా చక్కగాఉపయోగపడుతుందిఅనిఅంటున్నారు నిపుణులు.

# గోర్లు కొరికే అలవాటు మీకు ఉందా..? అయితే తెలియకుండానే సమస్యల్లో..



దైనందిన జీవితంలో ఎన్నో అనారోగ్య సమస్యలు మనల్ని వెంటాడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మనం ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం.. అయితే, మన గోర్లలో ఎన్నో రకాల బ్యాక్టిరియా దాగుంటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. సాధారణంగా మనం రోజు మొత్తంలో చేతులను చాలా సార్లు తాకుతాము. ముఖం నుంచి శరీరంలోని ఇతర భాగాల వరకు.. చేతులతో తాకుతాం.. అయితే, మీ అందమైన గోర్ల క్రింద లక్షలాది సూక్ష్మ జీవులు నివసిస్తాయన్న విషయం మీకు తెలుసా? తెలియకపోతే.. ఈ స్టోరీ చదవాల్సిందే.. మన గోర్ల కింద 32 రకాల బాక్టీరియాలు, 28 రకాల ఫంగస్‌లు ఉన్నాయని ఓ పరిశోధన వెల్లడించింది. ఈ పరిశోధన 2021లో జరిగింది. అమెరికన్ పాడియాట్రిక్ మెడికల్ అసోసియేషన్ జర్నల్‌లో ప్రచురించారు. పరిశోధకులు గోర్ల కింద నుంచి శాంపిల్స్ తీసుకుని వాటిని టెక్నికల్ పద్దతుల్లో విశ్లేషించగా అందులో 32 రకాల బ్యాక్టీరియా, 28 రకాల ఫంగస్ ఉన్నట్లు గుర్తించారు. వీటిలో, 50% నమూనాలలో బ్యాక్టీరియా మాత్రమే ఉంది. 6.3% మాత్రమే ఫంగస్‌ను కలిగి ఉంది. 43.7% బ్యాక్టీరియా, ఫంగస్‌ల మిశ్రమ సమూహాన్ని కలిగి ఉన్నట్లు అధ్యయనం తెలిపింది. కాలి గోర్లలో కూడా బ్యాక్టీరియా ఉంటుందని అధ్యయనం పేర్కొంది. అందుకే గోర్లు, చేతుల పరిశుభ్రతపై శ్రద్ధ వహించాల్సిన ఆవశ్యకతపై నివేదికలు నొక్కిచెబుతున్నాయి. అన్నింటికంటే, మనం తినడానికి, ముక్కు తుడుచుకోవడానికి లేదా ఎవరినైనా కౌగిలించుకోవడానికి, ప్రతిదానికీ మన చేతులను ఉపయోగిస్తాము. అటువంటి పరిస్థితిలో, గోర్ల శుభ్రత మన అందానికే కాదు, మన ఆరోగ్యానికి కూడా చాలా ముఖ్యమంటున్నారు నిపుణులు.. పరిశోధకులు ఏమి చెప్పారు? గోర్ల కింద ఉండే బ్యాక్టీరియా, ఫంగస్ సాధారణంగా హానిచేయనివని పరిశోధకులు చెబుతున్నారు. అయితే, కొన్ని సందర్భాల్లో, ఈ సూక్ష్మజీవులు బలహీనమైన ఇమ్యూనిటీ పవర్ ఉన్నవారిలో లేదా గోళ్లలో ఏదైనా గాయం లేదా ఇన్ఫెక్షన్ ఉన్నవారిలోకి ఈజీగా ప్రవేశిస్తాయి. ఇన్ఫెక్షన్ లక్షణాలు గోర్లు రంగు మారడం, వాపు, నొప్పి, చీము కారడం వంటివి ఉండవచ్చు. గోర్లను శుభ్రంగా ఉంచుకోవడం ఎలా? మీ చేతులు, గోర్లను సబ్బు, నీటితో కనీసం రోజుకు రెండుసార్లు కడగాలి. గోర్ల కింద మురికి పేరుకుపోకుండా ఉండేందుకు సాఫ్ట్ బ్రష్ ఉపయోగించండి. పొడవాటి గోర్లు ఉంచుకోవడం మానుకోండి. ఎందుకంటే వాటిలో ధూళి, క్రిములు సులభంగా పేరుకుపోతాయి. గోర్లను క్రమం తప్పకుండా కత్తిరించుకోండి.. గోళ్లను క్రమం తప్పకుండా కత్తిరించడానికి పదునైన సాధనాలను ఉపయోగించండి. నెయిల్ పెయింట్ వేయడానికి ముందు, తర్వాత మీ గోర్లను శుభ్రం చేసుకోండి. గోళ్లలో ఫంగల్ ఇన్ఫెక్షన్ లేదా ఏదైనా అసాధారణత కనిపించినట్లయితే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

# కన్నుల పండుగగా శ్రీరామ నవమి వేడుకలు

● అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం... ● పట్టణంలోని పలు ఆలయాలలో మున్సిపల్ చైర్ పర్సన్ నూగిళ్ల మల్లన్నతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు.







**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శ్రీరామ నవమి వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. పట్టణంలోని శాస్త్రినగర్, శాంతి నగర్, శ్రీరామ్ నగర్, రంగంపల్లి లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని పలు ఆలయాలలో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలలో ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మున్సిపల్ చైర్ పర్సన్ నూగిళ్ల మల్లన్నతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ.రామనవమి మహోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పలు రామాలయాల్లో శ్రీ.సీతారాముల కల్యాణాన్ని వీక్షించి ఆలయాల్లో తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణా రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా అర్చకులు గ్రామ ప్రజలు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. తదుపరి ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ శ్రీ సీతారాముల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్, పలు గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్య భక్తులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ క్రాక్‌డౌన్ 1.0

# 138 కోట్ల భారీ సైబర్ స్కామ్ బట్టబయలు

## ● 13 మంది నిందితులను అరెస్ట్ చేసిన కరీంనగర్ పోలీసులు




**కరీంనగర్ టౌన్, మార్చ్27:** సైబర్ నేరగాళ్ల వెన్నులో వణుకు పుట్టిస్తూ, కరీంనగర్ పోలీసులు చేపట్టిన "ఆపరేషన్ క్రాక్‌డౌన్ 1.0" లో భారీ విజయం లభించింది. మ్యూల్ ఖాతాల ద్వారా దేశవ్యాప్తంగా జరుగుతున్న భారీ సైబర్ దోపిడీ నెట్‌వర్క్‌ను పోలీసులు ఛేదించారు. మొత్తం 24 మంది నిందితులను గుర్తించగా, అందులో 13 మందిని శనివారం అరెస్ట్ చేశారు. ఈ ముఠా ద్వారా సుమారు 138 కోట్ల భారీ అక్రమ లావాదేవీలు జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. బ్యాంక్ నెట్‌వర్క్: రత్నాకర్ బ్యాంక్ లిమిటెడ్ మరియు కొన్ని కో-ఆపరేటివ్ సొసైటీల వర్చువల్ ఖాతాలను ఈ మోసాలకు వేదికగా చేసుకున్నారు. నిందితులపై భారత న్యాయ సంహిత సెక్షన్ 112, 318(4), ఐటీ యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు. ఈ ముఠా మూడు అంచెల్లో పని చేస్తోంది. నెట్‌వర్క్‌ను నడిపిస్తూ అకౌంట్ల ఏర్పాటును పర్యవేక్షిస్తారు. అమాయక ప్రజలకు డబ్బు ఆశ చూపి వారి వివరాలు సేకరిస్తారు. తమ బ్యాంక్ అకౌంట్లను నేరగాళ్లకు అప్పగించి, విదేశాలకు నిధులు మళ్లించడానికి సహకరిస్తారు. వర్చువల్ ఖాతాల ద్వారా: 12.25 కోట్లు ఆర్ బి ఎల్ మ్యూల్ ఖాతాల ద్వారా: ?125.80 కోట్లు మొత్తం: సుమారు ?138 కోట్లు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ "చిన్నపాటి కమిషన్ కోసం మీ బ్యాంక్ ఖాతాలు, ఏటీఎం కార్డులు లేదా లాగిన్ వివరాలను ఇతరులకు ఇవ్వకండి. అలా చేస్తే మీరు కూడా నేరస్థులుగా శిక్షార్హులవుతారు." సహాయం కోసం సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 కాల్ చేయండి లేదా ఫిర్యాదు చేయండి అన్నారు. అరెస్ట్ అయిన వారిలో కీలక వ్యక్తులు: భువనగిరి కళ్యాణ్ (52): కరీంనగర్ =దీూ బ్యాంక్ మేనేజర్ (నివాసం: హన్మకొండ). ఈయన నేరగాళ్లకు మ్యూల్ ఖాతాల ఏర్పాటులో సహకరించినట్లు తేలింది. అయేషా బేగం (30): అదే బ్యాంకులో క్యాషియర్ (నివాసం: కరీంనగర్). ఈమె కూడా ఈ అక్రమ నెట్‌వర్క్‌లో భాగస్వామిగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మీడియా ముందు పోలీసులు శనివారం మొత్తం 13 మంది నిందితులను అరెస్ట్ చూపగా, అందులో 12 మందిని మీడియా ముందు ప్రవేశపెట్టారు. క్యాషియర్ అయేషా బేగం నాలుగు నెలల గర్భవతి కావడంతో, మానవతా దృక్పథంతో ఆమెను మీడియా ముందుకు తీసుకురాలేదు. బ్యాంక్ మేనేజర్ కళ్యాణ్ సహా మిగిలిన 11 మందిని పోలీస్ కమిషనర్ సమక్షంలో మీడియాకు చూపించడం జరిగింది. సామాన్య ప్రజల పేరుతో మ్యూల్ ఖాతాలు తెరవడం, నిబంధనలకు విరుద్ధంగా భారీ లావాదేవీలకు సహకరించడం ద్వారా వీరు భారీగా కమీషన్లు పొందినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఆర్ బి ఎల్ బ్యాంక్ మ్యూల్ ఖాతాల ద్వారానే దాదాపు 125.80 కోట్లు చేతులు మారడం గమనార్హం. పోలీస్ కమిషనర్ హెచ్చరిక: బ్యాంక్ అధికారులు లేదా సిబ్బంది ఎవరైనా సరే, చట్టవిరుద్ధమైన పనులకు సహకరిస్తే కఠిన చర్యలు తప్పవని కమిషనర్ స్పష్టం చేశారు. వ్యవస్థలోని లొసుగులను వాడుకుని ప్రజల సొమ్మును కొల్లగొట్టే ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోమని ఆయన హెచ్చరించారు.

# హాలియా మున్సిపాలిటీలో ఘనంగా శ్రీరాముని కళ్యాణం మహోత్సవం







**నల్గొండ (ది క్రైమ్ న్యూస్):** నల్గొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అనుముల గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వాముల కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి గారు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలకు అన్నప్రసాద వితరణను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ పిల్లి చంద్రకళ ఆంజనేయులు దంపతులు, 11వ వార్డు కౌన్సిలర్ దీపావత్ ప్రసాద్ నాయక్ దంపతులు, 12వ వార్డు కౌన్సిలర్ ఎడవల్లి మేరీ రంజిత్ దంపతులు, మజ్జిగపు అశోక్ రెడ్డి దంపతులు, అలాగే అనుముల గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇలాంటి ఛాతీ నొప్పిని నమ్మితే డేంజర్..!

## అది ప్రాణాంతక గుండె జబ్బులకు సంకేతం కావొచ్చు..!



హార్ట్ ఎటాక్, గుండెపోటు ప్రస్తుతం ఇలాంటి ప్రజల్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ రోజుల్లో చాలా మంది గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. కానీ, మన శరీరంలో ఈ గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించిన కొన్ని సంకేతాలు ముందుగానే కనిపిస్తాయని, వాటిని మనం పెద్దగా పట్టించుకోకపోవటం వల్లే గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాలు, మరణాలు సంభవిస్తున్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. కానీ, గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాలకు ముందు కనిపించే లక్షణాలు, సంకేతాలలో ఛాతీ నొప్పి ఒకటి. అయితే, మనలో చాలా మందికి ఛాతీ నొప్పి అనిపిస్తుంది.. కానీ, కొన్ని రకాల చాతీ నొప్పి ప్రమాదం అంటున్నారు నిపుణులు. ఇలాంటి చాతి నొప్పి కొన్నిసార్లు అకస్మాత్తుగా చాలా తీవ్రంగా మారుతుంది. ఆ తర్వాత తగ్గిపోతుంది. అలాగే, కొన్నిసార్లు ఇది తక్కువ వ్యవధిలో జరుగుతుంది. తేలికపాటిగా వచ్చిపోతుంది.. నొప్పితో పాటు, కొందరికీ ఛాతీలో మంటగా అనిపిస్తుంది. అయితే, కొన్ని రకాల ఛాతీ నొప్పి గుండె జబ్బులకు సంకేతం కావచ్చు.. దానిని విస్మరిస్తే అది ప్రాణాలకే ప్రమాదం అవుతుంది. ప్రస్తుతం గుండె సంబంధిత వ్యాధుల కేసులు వేగంగా పెరుగుతున్నాయి. గుండె జబ్బుల విషయంలో శరీరంలో కొన్ని సంకేతాలు కనిపిస్తాయి. ఈ సంకేతాలను గుర్తించడం ద్వారా సమయానికి మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చునని నిపుణులు చెబుతున్నారు.. అందులో భరించలేనంతగా వచ్చే ఛాతీ నొప్పి చిన్నదే. దీంతో పెద్దగా ముప్పు ఏమీ ఉండదు. కానీ కొన్ని సందర్భాల్లో నొప్పి మెడ, దవడకు, తరువాత వెనుకకు లేదా కిందకి, ఒకటి లేదా రెండు చేతులకు వ్యాపిస్తుంది. మీరు ఈ రకమైన నొప్పిని అనుభవిస్తున్నట్లయితే, దానిని అస్సలు విస్మరించకూడదని వైద్య ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే ఈ నొప్పి గుండె సంబంధిత సమస్యలకు ప్రత్యక్ష కారణం కావచ్చునని చెబుతున్నారు. వీటిని నిర్లక్ష్యం చేయడం వల్ల గుండెపోటు, పక్షవాతం వచ్చే ప్రమాదం ఉంది. అటువంటి పరిస్థితిలో, వివిధ రకాల ఛాతీ నొప్పి, దానితో సంబంధం ఉన్న వ్యాధుల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. గుండె సంబంధిత ఛాతీ నొప్పి.. నిపుణుల ప్రకారం.. ఛాతీ నొప్పి సాధారణంగా గుండె జబ్బులతో ముడిపడి ఉంటుంది. అయితే గుండె జబ్బులు ఉన్న చాలా మంది వ్యక్తులు తేలికపాటి అసౌకర్యాన్ని అనుభవిస్తుంటారు. వారు వాస్తవానికి నొప్పిని వర్ణించలేరు. అటువంటి పరిస్థితిలో గుండెపోటు లేదా ఏదైనా ఇతర గుండె సమస్య కారణంగా ఛాతీ అసౌకర్యానికి గురవుతుంటారు. ఈ క్రింది లక్షణాలు ఉంటే విస్మరించకండి.. వికారం లేదా వాంతులు చల్లని చెమట శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. గుండె వేగంగా కొట్టుకుంటుంది మైకము లేదా బలహీనత ఛాతీలో ఒత్తిడి, భారం, దహనం లేదా బిగుతు వెన్ను, మెడ, దవడ, భుజాలు, ఒకటి లేదా రెండు చేతులను నలిపివేస్తున్నట్టుగా, కత్తితో పొడిచేస్తున్నట్టుగా నొప్పి నొప్పి కొన్ని నిమిషాల కంటే ఎక్కువ ఉంటుంది. చర్యతో మరింత తీవ్రమవుతుంది, కొంతకాలం తర్వాత వెళ్లి తిరిగి వస్తుంది. ఇతర రకాల ఛాతీ నొప్పి.. ఛాతీలో నొప్పి గుండెకు సంబంధించినదా లేక మరేదైనా కారణమా అని చెప్పడం కష్టం. అటువంటి పరిస్థితిలో మీరు దానిని గుర్తించడం ద్వారా నొప్పిని గుర్తించవచ్చు. సాధారణంగా, మీరు ఈ క్రింది లక్షణాలను అనుభవిస్తే గుండె సమస్య కారణంగా ఛాతీ నొప్పి వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది. మింగడానికి ఇబ్బందిగా ఉంటుంది. నొప్పి ఎక్కువ సమయం ఉంటుంది. మీరు మీ శరీర స్థితిని మార్చినప్పుడు తగ్గిపోవటం గానీ, లేదంటే మరింత తీవ్రంగా గానీ, మారుతుంది. పుల్లని రుచి లేదా ఆహారం నోటిలోకి తిరిగి రావడం గుండెల్లో మంట క్లాసిక్ లక్షణాలు రొమ్ము ఎముక వెనుక బాధాకరమైన, మండే అనుభూతి కలుగుతుంది. గుండె లేదా కడుపు సమస్యల వల్ల సంభవించవచ్చు.

# మాంసాహారం ఎక్కువగా తినేవారిలో ఈ క్యాన్సర్ ముప్పు ఎక్కువ!

మాంసం తినేవారికి కొలొరెక్టల్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని తాజా అధ్యయనంలో వెల్లడైంది. కొలొరెక్టల్ క్యాన్సర్ ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలను ప్రభావితం చేసే ఒక ముఖ్యమైన సవాలు, వైద్య పరిశోధకులు ఆందోళన చెందుతున్నారు. పెద్దప్రేగు క్యాన్సర్ జీర్ణవ్యవస్థలోని ప్రధాన అవయవాలను ప్రభావితం చేస్తుంది. ఇది పోషకాలను గ్రహించడంలో, కడుపు నుండి వ్యర్థాలను తొలగించడంలో జోక్యం చేసుకుంటుంది. కొన్ని ప్రమాద కారకాలు ఈ క్యాన్సర్‌తో సంబంధం కలిగి ఉంటాయి. మాంసాహారం ఎక్కువగా తినడం వల్ల పెద్దపేగు క్యాన్సర్ కూడా వస్తుంది. తగినంత వ్యాయామం చేయకపోవడం, స్థూలకాయంగా ఉండటం, ఆల్కహాల్ లేదా పొగాకు తాగడం, పండ్లు, కూరగాయలు తక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం, ఫైబర్, కొవ్వు అధికంగా ఉన్న ఆహారం తీసుకోవడం వంటివి పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. ముఖ్యంగా రెడ్ మీట్ లేదా ప్రాసెస్ చేసిన మాంసాన్ని దీర్ఘకాలికంగా తీసుకోవడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మాంసాలను అధిక ఉష్ణోగ్రతల వద్ద వండినప్పుడు, అవి క్యాన్సర్ కారక రసాయనాలను ఉత్పత్తి చేస్తాయి. సమతుల్య ఆహారం, వ్యాయామం, ఆరోగ్యకరమైన శరీర బరువును నిర్వహించడం, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటం వంటి ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా పెద్దప్రేగు క్యాన్సర్‌ను నివారించవచ్చు. పెద్దప్రేగు క్యాన్సర్ లక్షణాలు: మలబద్ధకం, విరేచనాలు, మలంలో రక్తం, మలవిసర్జన సమయంలో కడుపునొప్పి, రక్తహీనత, అలసట, బరువు తగ్గడం వంటివి పట్టించుకోవద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పెద్దప్రేగు క్యాన్సర్ లక్షణాలను అర్థం చేసుకోవడం ద్వారా, వ్యాధిని ముందస్తుగా గుర్తించి చికిత్స చేయడం ద్వారా ప్రమాద తీవ్రతను తగ్గించవచ్చు.



# సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడిగా ఆత్కూరి శ్రీకాంత్



**భూపాలపల్లి, మార్చి -27:(ది క్రైమ్ న్యూస్):** సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా కమిటీ సభ్యుడిగా ఆత్కూరి శ్రీకాంత్ ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బందు క్రాంతి బందు సుజాత స్వాతితో పాటు తదితరులు ఉన్నారు.

# రోజూ గుప్పెడు ఇవి తింటే చాలు..



### 17 రకాల క్యాన్సర్ల నుంచి రక్షణ!

జీవిత ప్రయాణంలో ప్రతి మలుపులోనూ ఎన్నో ప్రశ్నలు మనల్ని వెంటాడుతుంటాయి. కానీ, మన ఆరోగ్యం విషయానికి వస్తే, సమాధానం మన ప్లేట్‌లోనే దాగి ఉంది! మనం తినే ప్రతి ముద్ద, మన కణాల నిర్మాణానికి పునాది వేస్తుంది. అది ఆరోగ్యాన్ని పెంచే అమృతమా, లేక వ్యాధులను ఆహ్వానించే విషమా అనేది మన చేతుల్లోనే ఉంది. శరీరానికి నిజమైన సూపర్ ఫుడ్స్ నేటి వేగవంతమైన జీవనశైలిలో, ప్రాసెస్ చేసిన ఆహారాలు, ఎర్ర మాంసాలు , చక్కెర పానీయాలు మన దైనందిన జీవితంలో భాగమైపోయాయి. ఇవి రుచికి బాగుండొచ్చు కానీ, వీటి ప్రభావం మాత్రం భయంకరమైనది. ఈ ఆహారపు అలవాట్లు కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని పెంచుతాయని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. అయితే నిరాశ చెందాల్సిన అవసరం లేదు. ప్రకృతి మనకు అద్భుతమైన రక్షణ కవచాన్ని కూడా ఇచ్చింది. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు , ఆరోగ్యకరమైన కొవ్వులు వంటి పోషకాలు అధికంగా ఉండే ఆహారాలు యాంటీఆక్సిడెంట్లను , కణాలను దెబ్బతినకుండా రక్షించే సమ్మేళనాలను అందిస్తాయి. ఇవి మన శరీరానికి నిజమైన సూపర్ హీరోలు! %హాశ్రీంశీ =ఝు%ు% తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు..!! చిన్నవే .. కానీ మేలులో అపారం: "ప్రతి భోజనం ఆరోగ్యం , హాని మధ్య ఒక ఎంపిక" అని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆరోగ్యకరమైన ఆహారంతో సహా జీవనశైలి మార్పుల ద్వారా 30-50% క్యాన్సర్ కేసులను నివారించవచ్చని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం సమాజాన్ని పట్టిపీడిస్తున్న వ్యాధుల్లో క్యాన్సర్ ఒకటి. డ్రై ఫ్రూట్స్ వివిధ రకాల క్యాన్సర్లను నివారించడంలో సహాయపడతాయని కనుగొన్నారు. డ్రై ఫ్రూట్స్... చిన్నవిగా కనిపించే ఈ ఆహార పదార్థాలు, మన ఆరోగ్యానికి చేసే మేలు మాత్రం అపారం! జీవితకాలం పెంపు : "70 సంవత్సరాలు , అంతకంటే ఎక్కువ వయస్సు గల వారిపై జరిపిన అధ్యయనంలో ఆసక్తి విషయాలు వెలుగులోకి వచ్చాయి. రోజువారీ నట్స్ వినియోగం ఆరోగ్యకరమైన జీవితకాలంతో సంబంధం కలిగి ఉందని కనుకొన్నారు. ఈ అధ్యయనంలో 9,916 మంది పాల్గొన్నారు. వారిలో సాధారణ తీసుకోవడం లేనిది, అరుదుగా, వారానికి లేదా రోజువారీగా వర్గీకరించారు. వారానికి మూడు లేదా అంతకంటే ఎక్కువ సేర్విన్గ్స్ నట్స్ తీసుకోవడం వల్ల మరణాలు, క్యాన్సర్ మరణాలతో పాటు అన్ని కారణాల మరణాల ప్రమాదాన్ని తగ్గించవచ్చని పరిశోధకులు గట్టిగా చెబుతున్నారు. 17 రకాల క్యాన్సర్ల ప్రమాద ముప్పును రక్షణ: ప్రతిరోజూ గుప్పెడు డ్రై ఫ్రూట్స్ తినడం వలన రొమ్ము, పెద్దప్రేగు , క్లోమ క్యాన్సర్‌లతో సహా ఏకంగా 17 రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు , ఖనిజాలు పుష్కలంగా ఉన్న బాదం, వాల్‌నట్స్, పిస్తా వంటి డ్రై ఫ్రూట్స్ ఆక్సీకరణ ఒత్తిడి , మంటను తగ్గిస్తాయి. ఈ ఆక్సీకరణ ఒత్తిడి , మంటలే క్యాన్సర్ అభివృద్ధికి ప్రధాన కారకాలు.' వాల్‌నట్స్‌లో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, పాలీఫెనోల్‌లు ఉన్నాయి, ఇవి కణితి పెరుగు దలను నిరోధిస్తాయి. బాదం , ఎండుద్రాక్ష ఫైబర్ అధికంగా ఉంటాయి, ఇది ప్రేగు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది . పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మీ ఆహారంలో డ్రై ఫ్రూట్స్ మిశ్రమాన్ని చేర్చడం వల్ల రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా క్యాన్సర్‌కు వ్యతిరే కంగా సహజమైన, పోషక-నిండిన రక్షణగా కూడా పనిచేస్తుంది. కనుక మీ ఆహారపు అలవాట్లు అంతంత మాత్రంగా ఉన్నా, డ్రై ఫ్రూట్స్ మాత్రం మీ ఆరోగ్యానికి ఒక వరంలా పనిచేస్తాయని పరిశోధకులు చెబుతున్నారు. కాబట్టి ఇప్పుడే మీ ఆహారపు అలవాట్లను మార్చుకోండి, డ్రై ఫ్రూట్స్‌ను మీ డైట్‌లో చేర్చుకోండి.



## రాత్రి భోజనం మానేస్తే నిజంగానే బరువు తగ్గుతారా?

### ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారంటే?

మనమందరం క్రమం తప్పకుండా మూడు పూటలా భోజనం చేస్తుంటాము. కొంతమంది ఉదయం తినడం మానేసి మధ్యాహ్నం, రాత్రుళ్ళు తింటుంటారు. అయితే ఎప్పుడైతే ఈ ఫిట్నెస్ కోచెస్ వచ్చారో, అప్పటి నుంచి చాలా మంది రాత్రుళ్ళు భోజనం మానేస్తున్నారు. ఇలా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండడంతో పాటు బరువు తగ్గొచ్చని చెబుతున్నారు. ఇంతకీ రాత్రుళ్ళు భోజనం మానేస్తే నిజంగానే బరువు తగ్గుతారా? ఆరోగ్య నిపుణులు దీనిపై ఏమంటున్నారు? భోజనం మానేస్తే ఎలాంటి ఉపయోగాలు కలుగుతాయి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. బరువు తగ్గడం: రాత్రి భోజనం మానేయడం వల్ల శరీరానికి అందే కేలరీల సంఖ్య తగ్గుతుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. రాత్రి సమయంలో మన శారీరక శ్రమ తక్కువగా ఉంటుంది, కాబట్టి అదనపు కేలరీలు కొవ్వుగా మారే అవకాశం ఉంది. రాత్రి భోజనం మానేయడం ద్వారా ఈ ప్రక్రియను నివారించవచ్చు. "అయిదు నిమిషాల్లో సూపర్ టేస్టీ ఎగ్ బుర్జీ.. సింపుల్‌గా ఎలా చేసుకోవాలంటే?" జీర్ణక్రియ మెరుగుదల: రాత్రి భోజనం మానేయడం వల్ల జీర్ణవ్యవస్థకు విశ్రాంతి లభిస్తుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. రాత్రి పూట ఆహారం తినడం వల్ల కొందరికి జీర్ణ సమస్యలు వస్తాయి, అలాంటప్పుడు రాత్రి భోజనం మానేయడం మంచిది. "కోడిగుడ్డు ఎల్లిపాయ కారం..ఇలాంటి రుచి జన్మలో మరెక్కడా దొరకదు, ఎలా చేయాలంటే" నిద్ర నాణ్యత: రాత్రి ఆలస్యంగా భోజనం చేయడం వల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. రాత్రి భోజనం మానేయడం లేదా తేలికపాటి భోజనం చేయడం వల్ల నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది. "అద్భుతమైన పౌష్టికాహారం ఇదే..డయాబెటిస్ ఉన్నోళ్లు కూడా తినొచ్చు,జొన్న ఖిచిడి ఎలా చేయాలంటే" పోషకాహార లోపం: రాత్రి భోజనం మానేయడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందకపోవచ్చు. దీనివల్ల బలహీనత, అలసట, ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఆకలి మరియు అతిగా తినడం: రాత్రి భోజనం మానేయడం వల్ల మరుసటి రోజు ఉదయం ఆకలి ఎక్కువగా ఉంటుంది, ఇది అతిగా తినడానికి దారితీస్తుంది. దీనివల్ల బరువు తగ్గడానికి బదులుగా పెరిగే అవకాశం ఉంది.

# నల్ల పసుపు మీ వంటింట్లో ఉంటే ఆరోగ్యం మీ వెంటే..

### క్యాన్సర్‌తో సహా ఈ రోగాలు మాయం!




పసుపు అంటేనే ఆరోగ్యానికి మేలు చేసే దివ్య ఔషధం. అలాంటిది నల్ల పసుపు అంటే దాని ప్రయోజనాలు మరింత ఎక్కువగా ఉంటాయనడంలో సందేహం లేదు. నల్ల పసుపు (బ్లాక్ టర్మెరిక్) చూడటానికి నలుపు రంగులో ఉన్నప్పటికీ, దీని ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం అమోఘం. సాధారణ పసుపులో ఉండే గుణాలే కాకుండా, నల్ల పసుపులో ప్రత్యేకమైన పోషకాలు, ఔషధ గుణాలు మెండుగా ఉంటాయి. ఇవి మన శరీరాన్ని అనేక వ్యాధుల నుండి రక్షించడంలో, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. నల్ల పసుపులోని పోషకాలు, ఔషధ గుణాలు: నల్ల పసుపులో కర్కుమిన్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ సమృద్ధిగా ఉంటుంది. ఇది శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతుంది, కణాలను నష్టం నుండి కాపాడుతుంది. అంతేకాకుండా, ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు కూడా ఉన్నాయి. విటమిన్లు, ఖనిజాలు కూడా తగినంత మొత్తంలో లభిస్తాయి. %హాశ్రీంశీ =ఝు%ు% తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు..!! రోగనిరోధక శక్తిని పెంచుతుంది: నల్ల పసుపులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. ఇది ఇన్ఫెక్షన్లు, వ్యాధుల నుండి శరీరాన్ని రక్షిస్తుంది. నల్ల పసుపులో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. శరీరంలో ఎక్కడైనా వాపు, నొప్పి ఉన్నా, నల్ల పసుపు తీసుకోవడం వల్ల ఉపశమనం లభిస్తుంది. కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, ఇతర వాపు సమస్యలకు ఇది చక్కటి పరిష్కారం. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: నల్ల పసుపు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది డయాబెటిస్ ఉన్నవారికి చాలా ఉపయోగకరమైనది. నల్ల పసుపు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. క్యాన్సర్ నివారణలో సహాయపడుతుంది: నల్ల పసుపులో క్యాన్సర్ నిరోధక లక్షణాలు కూడా ఉన్నాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇది క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో సహాయపడుతుంది. ఇది మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుందని నమ్ముతారు. ఇది ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. చర్మ సౌందర్యాన్ని పెంచుతుంది: నల్ల పసుపు చర్మానికి కూడా చాలా మేలు చేస్తుంది. ఇది మొటిమలు, మచ్చలు, చర్మంపై ఇతర సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. చర్మాన్ని యవ్వనంగా, కాంతివంతంగా ఉంచడానికి నల్ల పసుపు ఉపయోగపడుతుంది. నల్ల పసుపును ఎలా ఉపయోగించాలి: నల్ల పసుపును కూరల్లో, పప్పుల్లో, ఇతర వంటకాల్లో సాధారణ పసుపులాగే ఉపయోగించవచ్చు. ఈ పొడిని పాలల్లో లేదా నీళ్లలో కలిపి తాగవచ్చు. చర్మ సమస్యల కోసం నల్ల పసుపు పేస్ట్‌ను చర్మంపై నేరుగా అప్లై చేయవచ్చు. నల్ల పసుపు క్యాప్సూల్స్ కూడా మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. వాటిని వైద్య సలహా మేరకు తీసుకోవచ్చు. అయితే నల్ల పసుపు సాధారణంగా సురక్షితమైనది అయినప్పటికీ, గర్భిణులు, పాలిచ్చే తల్లులు, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వైద్య సలహా తీసుకున్న తర్వాతే ఉపయోగించడం మంచిది.

# మార్కెట్

## అల్ట్రాటెక్‌లో కేశోరాం విలీనం

ఆదిత్యా బిర్లా గ్రూపునకు చెందిన అల్ట్రాటెక్ సిమెంట్‌లో బీకే బిర్లా గ్రూపునకు చెందిన కేశోరాం సిమెంట్ విలీనమయ్యాయి. ఇందుకు సంబంధించి పెద్దపల్లి జిల్లాలోని పాలకుర్తి మండలం బసంత్‌నగర్ వద్ద ఉన్న యూనిట్‌లో ఇందుకు సంబంధించి అధికారిక కార్యక్రమం నిర్వహించారు. సుమారు 50 ఏండ్ల క్రితం ఉత్తర తెలంగాణలోని బసంత్‌నగర్‌లో బీకే బిర్లా సిమెంట్ ప్లాంట్‌ను నెలకొల్పారు. ఆతర్వాతి క్రమంలో ఇక్కడే కేశోరాం సిమెంట్‌ను ఉత్పత్తి చేశారు. ప్రస్తుతం ఈ కేశోరాం సిమెంట్‌ను ఆదిత్యా బిర్లా గ్రూపు కొనుగోలు చేయడంతో ఇకనుంచి ఈ ప్లాంట్‌లో అల్ట్రాటెక్ సిమెంట్‌ను ఉత్పత్తి చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇందుకు సంబంధించి శనివారం ఈ యూనిట్‌లో కార్మికులు, గుర్తింపు కార్మిక సంఘం నాయకులు, ఉద్యోగులతో సమావేశం ఏర్పాటుచేసి, అధికారికంగా అల్ట్రాటెక్ లోగోను ఆవిష్కరించారు.




# అమల్లోకి ట్రంప్ టారిఫ్‌లు.. మార్కెట్‌లు విలవిల..

### రిలయన్స్ సహా బ్లూ చిప్ కంపెనీలకు నష్టాలు..!



కెనడా, మెక్సికో, చైనాల నుంచి దిగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెంచిన టారిఫ్ అమల్లోకి రావడంతో అంతర్జాతీయ మార్కెట్లతోపాటు దేశీయ స్టాక్ మార్కెట్లు కూడా మంగళవారం భారీగా పతనం అయ్యాయి. విదేశీ మదుపర్లు నిర్విరామంగా పెట్టుబడులు ఉపసంహరిస్తుండటంతో వరుసగా మూడోసెషన్‌లోనూ నష్టాల పాలైన బీఎస్ఈ - 50 ఇండెక్స్ సెన్సెక్స్ మంగళవారం 96 పాయింట్ల పతనంతో 73 వేల పాయింట్ల దిగువన స్థిర పడింది. బీఎస్ఈ సెన్సెక్స్ 96.01 పాయింట్లు నష్టపోయి 72,989.93 పాయింట్ల వద్ద స్థిర పడింది. బీఎస్ఈ-30లో 18 స్టాక్స్ నష్టాలతో ముగిస్తే, 12 స్టాక్స్ లాభాలతో స్థిర పడ్డాయి. ఇంట్రాడే ట్రేడింగ్‌లో 452.4 పాయింట్ల నష్టంతో 72,633.54 పాయింట్ల కనిష్టానికి పతనమైనా ట్రేడింగ్ ముగిసే సమయానికి రికవరీ సాధించింది. మరోవైపు ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ వరుసగా పదో సెషన్‌లో నష్టాలతో ముగిసింది. 36.65 పాయింట్లు పతనమై 22,082.65 పాయింట్ల వద్ద స్థిర పడింది. ట్రేడింగ్ ప్రారంభంలోనే 22 వేల దిగువన 21,974.45 పాయింట్ల వద్ద ట్రేడయింది. అంతర్గత ట్రేడింగ్‌లో నష్టాల నుంచి రికవరీ సాధించింది. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్‌లో బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, నెస్లే ఇండియా, ఏషియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్, సన్‌ఫార్మా, ఇన్ఫోసిస్, మారుతి సుజుకి ఇండియా, టైటాన్, హిందూస్థాన్ యూనీ లివర్, రిలయన్స్ ఇండస్ట్రీస్ నష్టాలతో ముగిశాయి. మరోవైపు, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), జొమాటో, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), అదానీ పోర్ట్స్, పవర్ గ్రిడ్, టాటా స్టీల్, హెచ్డీఎఫ్‌సీ బ్యాంకు లాభ పడ్డాయి. ఆసియా మార్కెట్లలో టోక్యో, హాంకాంగ్, సియోల్ నష్టాలతో ముగిస్తే, షాంఘై లాభాలతో స్థిర పడింది. యూరోపియన్ మార్కెట్లు నష్టాలతో ముగిశాయి. సోమవారం అమెరికా మార్కెట్‌లు నష్టపోయాయి. గ్లోబల్ ఆయిల్ బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 1.37శాతం పతనమై 70.64 డాలర్లు పలుకుతోంది. సోమవారం నాడు దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.4,788.29 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు.

## విదేశీ మదుపర్ల బెంగ.. రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్టాక్స్‌పై అమ్మకాల ఒత్తిడి..

నష్టాలతో ముగిసిన ఈక్విటీ మార్కెట్లు..!

నిరంతరాయంగా విదేశీ మదుపర్లు నిధులు విత్‌డ్రా చేయడంతో బ్లూ చిప్ కంపెనీలు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. ఫలితంగా దేశీయ స్టాక్ మార్కెట్లలో అనిశ్చితి నెలకొంది. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ నష్టాలతో ముగిశాయి. వరుసగా రెండో సెషన్‌లో బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ 112.16 పాయింట్లు (0.15శాతం) నష్టపోయి 73,085.94 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో 73,649.72పాయింట్ల గరిష్టం నుంచి 72,784.54 పాయింట్ల కనిష్ట స్థాయికి పతనమైంది. ఇక, మరోవైపు ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ వరుసగా తొమ్మిదో రోజు నష్టాలతో ముగిసింది. సోమవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి 5.40 పాయింట్ల పతనంతో 22,119.30 పాయింట్ల వద్ద స్థిర పడింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో 120 పాయింట్లు పతనమై 22,004.70 పాయింట్లకు పడిపోయింది. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, అదానీ పోర్ట్స్, మారుతి సుజుకి ఇండియా, యాక్సిస్ బ్యాంక్, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), సన్ ఫార్మా, ఏషియన్ పెయింట్స్ తదితర స్టాక్స్ నష్టపోయాయి. మరోవైపు అల్ట్రాటెక్ సిమెంట్, భారతీ ఎయిర్‌టెల్, ఎన్టీపీసీ, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, లార్సెన్ అండ్ టర్బో, ఎస్బీఐ తదితర స్టాక్స్ లాభ పడ్డాయి. ఆసియా మార్కెట్లలో టోక్యో, హాంకాంగ్ లాభాలతో ముగిస్తే, షాంఘై నష్టాలతో స్థిర పడింది. సియోల్ స్టాక్ మార్కెట్‌కు సోమవారం సెలవు. యూరోపియన్ మార్కెట్లు సానుకూలంగా స్థిర పడ్డాయి. గ్లోబల్ ఆయిల్ బెంచ్ మార్క్ బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 0.58 శాతం తగ్గి 72.89 డాలర్ల వద్ద ట్రేడవుతున్నది.

# ఆంధ్రప్రదేశ్

## భర్తను చంపి పూడ్చిపెట్టిన భార్య

### నాలుగు నెలల తరవాత బయటపడ్డ హత్య

### పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయిన భార్య

అనంతపురం,మార్చి 27 : జిల్లాలో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. కళ్యాణదుర్గం మండలంలోని పాతచెరువు గ్రామంలో ఓ భార్య తన భర్తను హత్య చేసి అతని మృతదేహాన్ని ఇంటి ముందే పాతిపెట్టిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. మృతుడు హనుమంతుగా గుర్తించగా, నిందితురాలు అతని భార్య సుకన్యగా పోలీసులు తెలిపారు. ఈ ఘటన నాలుగు నెలల క్రితమే జరిగినప్పటికీ, తాజాగా తల్లీకూతుళ్ల మధ్య జరిగిన గొడవ కారణంగా ఈ దారుణం బయటపడింది. కుటుంబ సభ్యుల మధ్య వివాదం పెరగడంతో విషయం వెలుగులోకి వచ్చి, స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని బయటకు తీసి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇదిలా ఉండగా.. నిందితురాలు సుకన్య స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయింది. ప్రాథమిక సమాచారం ప్రకారం, భర్త హనుమంతుడు అనుమానంతో తరచూ వేధించేవాడని, అందుకే అర్ధరాత్రి సమయంలో రోకలిబండతో తలపై కొట్టి హత్య చేసినట్లు సుకన్య అంగీకరించినట్లు తెలుస్తోంది. పోలీసులు ఈ కేసులో పూర్తి వివరాలను తెలుసుకొనేందుకు విచారణ కొనసాగిస్తున్నారు. భర్త హనుమంత గొర్రెలు కాసుకుంటూ జీవనం చేసేవాడని, వీరికి ఒక కొడుకు సందీప్, ఒక కూతురు అమృత సంతానం ఉన్నారని భార్య తెలిపింది. సుకన్యకు ఎవరితోనో అక్రమ సంబంధం ఉందని, అందువల్ల భార్యాభర్తల మధ్య తరచుగా గొడవలు జరిగేవని సమాచారం. కొడుకు కూడా గొర్రెలు కాస్తుంటాడు. కూతురు కళ్యాణదుర్గం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నది. వీరి తండ్రిని చంపిన విషయం బయట ఎక్కడైనా చెబితే నిన్ను కూడా చంపుతానని సుకన్య తన కూతురును బెదిరించింది. అయితే ఈ అమ్మాయి తన తాతగారి ఊరు అనిమిరెడ్డిపల్లి గ్రామానికి వెళ్లడంతో, హత్య చేసిన విషయం అక్కడ చెబుతుందేమోనని నేడు కళ్యాణదుర్గం రూరల్ పోలీస్ స్టేషన్ కు వచ్చి సుకన్య నా భర్తను చంపి పూడ్చిపెట్టినానని చెప్పి పోలీస్ స్టేషన్ లో లొంగిపోయింది.

## సిబిఐలో ఉద్యోగమంటూ టోకరా

### మహిళను మోసం చేసి 55లక్షలు లాగిన దంపతులు

అన్నమయ్య,మార్చి 27 : కిలాడీ దంపతుల మాయ మాటలు నమ్మి ఓ వివాహిత తీవ్రంగా నష్టపోయింది. ఆ దంపతులు సీబీఐలో ఉద్యోగం ఇప్పిస్తామంటూ వివాహితనుంచి ఏకంగా 55 లక్షల రూపాయలు దోచేశారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో వారి మోసం బయటపడింది. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. అన్నమయ్య జిల్లా, పుంగనూరు మండలం వనమలదిన్నెకు చెందిన లావణ్య అనే వివాహితకు కొన్ని నెలల క్రితం పుంగనూరు ప్రభుత్వ ఆస్పత్రిలో హేమప్రద అనే మహిళతో పరిచయం అయింది. కొద్దిరోజుల తర్వాత హేమప్రద తన భర్త అశోక్‌ను సీబీఐ అధికారి అంటూ లావణ్యకు పరిచయం చేసింది. ఈ నేపథ్యంలో అశోక్, హేమప్రదలు సీబీఐలో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారు. లావణ్య వద్దనుంచి 10 లక్షల రూపాయల నగదు, 42 లక్షల రూపాయల చెక్కులు తీసుకున్నారు. నెలలు గడుస్తున్నా ఉద్యోగం రాకపోవటంతో తాను మోసపోయానని లావణ్య గుర్తించింది. భార్యాభర్తలపై పుంగనూరు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుల కోసం గాలిస్తున్నారు.

## రాయవరం ప్రమాదంలో బస్సు యజమాని అరెస్ట్

మార్కాపురం,మార్చి 27 : మార్కాపురం బస్సు ప్రమాద ఘటనలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. బస్సు యజమాని, డ్రైవర్ పి.హరికృష్ణారెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. రాయవరం వద్ద గురువారం ప్రైవేటు ట్రావెల్స్ బస్సు- కంకర టిప్పర్ లారీ ఢీకొన్న ఘటనలో 14 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. బస్సు ప్రమాద సమయంలో హరికృష్ణారెడ్డి డ్రైవింగ్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ప్రమాదం తర్వాత ప్రయాణికులను వదిలేసి అతడు పరారయ్యాడు. నెల్లూరుకు పారిపోతుండగా గురువారం సాయంత్రమే పామూరు శివారులో పోలీసులు అతడిని పట్టుకున్నారు. ఇవాళ సాయంత్రం మార్కాపురం పోలీస్‌స్టేషన్‌కు తరలించే అవకాశం ఉంది.

## ప్రజాసేవే లక్ష్యంగా ఎన్టీఆర్ ట్రస్ట్ కార్యక్రమాలు

### కుప్పంలో పలువురికి కుట్టుమిషన్లు పంపిణీ

చిత్తూరు,మార్చి 27 : కుప్పం నియోజకవర్గంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి పర్యటన కొనసాగుతోంది. శు క్రవారం కుప్పం టీటీడీ కల్యాణ మండపంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వయం ఉపాధికి చేయూత' కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 40 మంది మహిళలకు కుట్టు మిషన్లు, 30 మందికి తోపుడు బండ్లు, పలువురికి వినికిడి మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలను భువనేశ్వరి వివరించారు. ప్రజాసేవే పరమావధిగా ఎన్టీఆర్ పనిచేశారని భువనేశ్వరి తెలిపారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ స్థాపించి 29 సంవత్సరాలు పూర్తయిందన్నారు. చంద్రబాబు రాజకీయాల్లో బిజీగా ఉండటం వల్ల ట్రస్ట్ బాధ్యతలు తనకు అప్పగించారని అన్నారు. చంద్రబాబు అందించిన స్ఫూర్తితో ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. తలసేమియా వ్యాధిగ్రస్తులకు తమ వంతు సాయం అందిస్తున్నామని చెప్పారు. త్వరలోనే విజయవాడ, అనంతపురంలో కూడా తలసేమియా సెంటర్లు ప్రారంభిస్తామని నారా భువనేశ్వరి ప్రకటించారు.

## సింహాచలకొండపై వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద దారుణం

### సెక్యూరిటీ సూపర్‌వైజర్‌పై ముసుగుదొంగల దాడి

### గాయపడ్డ లక్ష్మణ్ రావును హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు

విశాఖపట్నం,మార్చి 27 : సింహాచలంలో దారుణం చోటు చేసుకుంది. సింహాచలం కొండపై శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద సెక్యూరిటీ సూపర్ వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణరావుపై ముసుగు ధరించిన ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు కర్రలతో దాడి చేశారు. కొండ దిగువన ఉన్న ఆలయ ప్రాంగణంలో ఈ ఘటన జరిగింది. కర్రలతో లక్ష్మణరావు ముఖం, తలపై బలంగా కొట్టడంతో.. అతని దవడ ఎముక విరిగి తీవ్ర రక్తస్రావం అయింది. తీవ్ర గాయాలపాలైన లక్ష్మణరావును స్థానికులు వెంటనే గోపాలపట్నంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. గత పదేళ్లుగా సింహాచలం ఆలయంలో సెక్యూరిటీగార్డుగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణరావుపై రెండేళ్ల క్రితం కూడా ఇదే తరహాలో దాడి జరిగినట్లు తెలుస్తోంది. తమ కుటుంబానికి ఆధారం తండ్రి మాత్రమేనని.. దేవస్థానం అధికారులు స్పందించి ఆదుకోవాలని బాధితుడి కుమారుడు వేడుకున్నారు. విషయం తెలిసిన వెంటనే గోపాలపట్నం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## భారత్-అమెరికా వాణిజ్యంలో అసమానతలు



భారత్ అమెరికా మధ్య 2022 నుండి 2025 వరకు వాణిజ్య సంబంధాలు గణనీయంగా విస్తరించాయి. అయితే ఈ విస్తరణ వెనుక ఒక ముఖ్యమైన ఆర్థిక వాస్తవం దాగి ఉంది. వాణిజ్య లోటు (ట్రేడ్ డెఫిసిట్). భారత్‌కు అమెరికాతో ఉన్న వాణిజ్యం పరిమాణంలో పెరుగుతున్నప్పటికీ, సమతుల్యత లోపం మాత్రం మరింత స్పష్టమవుతోంది. ఈ కాలంలో ఎగుమతులు, దిగుమతుల గణాంకాలు మాత్రమే కాకుండా, వాటి నిర్మాణం, విధానపరమైన మార్పులు, గ్లోబల్ రాజకీయాల ప్రభావం కూడా ఈ అసమానతను అర్థం చేసుకోవడానికి కీలకం. 2022 సంవత్సరంలో భారత్ నుండి అమెరికాకు జరిగిన ఎగుమతులు సుమారు 75 బిలియన్ డాలర్లకు చేరాయి. అదే సమయంలో అమెరికా నుండి భారత్‌కు దిగుమతులు సుమారు 50 బిలియన్ డాలర్ల వరకు నమోదయ్యాయి. ాశ్రీంశీ =ముం - ఇంకా తేలని లక్షలాది ఓటర్ల భవిత ాఎజవతీఅంవఎవత్ అంటే భారత్‌కు సుమారు 25 బిలియన్ డాలర్ల వాణిజ్య మిగులు కనిపించింది. ఇది చూస్తే భారత్ కు లాభదాయకంగా అనిపించినా, ఈ లాభం కొన్ని ప్రత్యేక రంగాలపై అధికంగా ఆధారపడి ఉంది. ముఖ్యంగా ఐటి సేవలు, ఔషధాలు, వస్త్రాలు వంటి రంగాలు ప్రధాన పాత్ర పోషించాయి. 2023లో ఈ వాణిజ్య పరిమాణం మరింత పెరిగింది. భారత్ ఎగుమతులు 78 బిలియన్ డాలర్లకు చేరగా, అమెరికా దిగుమతులు భారత్ లోకి 55 బిలియన్ డాలర్లకు పెరిగాయి. ఈ ఏడాది కూడా భారత్‌కు సుమారు 23 బిలియన్ డాలర్ల మిగులు ఉంది. అయితే గమనించాల్సిన విషయం ఏమిటంటే, ఈ కాలంలో అమెరికా భారత్‌కు ఎగుమతులు చేసే వస్తువుల విలువ పెరుగుతూ వచ్చింది. ముఖ్యంగా రక్షణ సామగ్రి, ఇంధన వనరులు, సాంకేతిక పరికరాలు వంటి రంగాల్లో అమెరికా ప్రభావం పెరిగింది. 2024 నాటికి ఈ వ్యాపారం మరింత వ్యూహాత్మకంగా మారింది. భారత్ నుండి అమెరికాకు ఎగుమతులు సుమారు 82 బిలియన్ డాలర్లకు చేరగా, అమెరికా నుండి భారత్‌కు దిగుమతులు 60 బిలియన్ డాలర్లకు పెరిగాయి. వాణిజ్య మిగులు సుమారు 22 బిలియన్ డాలర్లకు తగ్గింది. ఈ తగ్గుదల వెనుక ప్రధాన కారణం భారత్ అమెరికా నుండి పెరుగుతున్న ఇంధన దిగుమతులు, ముఖ్యంగా క్రూడాయిల్, ఎల్ఎన్‌జి (లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్). రష్యా- ఉక్రెయిన్ యుద్ధం ప్రభావంతో గ్లోబల్ ఎనర్జీ మార్కెట్‌లో మార్పులు చోటుచేసుకోవడం దీనికి కారణం. ాశ్రీంశీ =ముం - మనం తెలుసుకోవాల్సిన చరిత్ర 2025లో ఈ ధోరణి మరింత స్పష్టమైంది. భారత్ ఎగుమతులు సుమారు 85 బిలియన్ డాలర్లకు చేరగా, అమెరికా నుండి దిగుమతులు 65 బిలియన్ డాలర్లకు పెరిగాయి. వాణిజ్య మిగులు 20 బిలియన్ డాలర్లకు పరిమితమైంది. అంటే నాలుగేళ్లలో భారత్‌కు ఉన్న వాణిజ్య లాభం క్రమంగా తగ్గుతూ వస్తోంది. ఇది ఒక ఆందోళనకరమైన సంకేతంగా భావించాలి. ఈ గణాంకాలను పరిశీలిస్తే ఒక స్పష్టమైన ధోరణి కనిపిస్తుంది. భారత్ ఎగుమతులు స్థిరంగా పెరుగుతున్నప్పటికీ, అమెరికా నుండి దిగుమతులు మరింత వేగంగా పెరుగుతున్నాయి. దీని వెనుక ప్రధాన కారణం భారత ఆర్థిక వ్యవస్థలో ఉన్న నిర్మాణాత్మక బలహీనతలు. ముఖ్యంగా హైటెక్ తయారీ, అధునాతన రక్షణ ఉత్పత్తులు, ఇంధన స్వావలంబన లోపం వంటి అంశాలు భారత్‌ను అమెరికాపై ఆధారపడేలా చేస్తున్నాయి. విమర్శనాత్మకంగా చూస్తే ఈ వాణిజ్య సంబంధం సమాన భాగస్వామ్యం కంటే, ఆధారపడే సంబంధంగా మారుతున్నట్లు అనిపిస్తుంది. అమెరికా తన ఆర్థిక, సాంకేతిక ఆధిపత్యాన్ని ఉపయోగించి భారత్ మార్కెట్‌ను విస్తరిస్తోంది. మరోవైపు భారత్ తన సేవా రంగం ద్వారా మాత్రమే ప్రతిస్పందిస్తోంది. ఇది దీర్ఘకాలంలో ప్రమాదకరమైన అసమతుల్యతకు దారితీయవచ్చు. ాశ్రీంశీ =ముం - ఇరాన్ ధాటికి చేతులెత్తేసిన డొనాల్డ్ ట్రంప్ ాఎజవతీఅంవఎవత్ మరొక ముఖ్యమైన అంశం గ్లోబల్ రాజకీయాల ప్రభావం. అమెరికా, -చైనా వాణిజ్య యుద్ధం నేపథ్యంలో భారత్ ఒక ప్రత్యామ్నాయ తయారీ కేంద్రంగా ఎదగడానికి ప్రయత్నిస్తోంది. కానీ అదే సమయంలో అమెరికా తన వ్యూహాత్మక ప్రయోజనాలకోసం భారత్‌ను వినియోగించుకుంటోంది. రక్షణ ఒప్పందాలు, ఇంధన సరఫరా ఒప్పందాలు ఈ దిశగా స్పష్టమైన ఉదాహరణలు. 2022 నుండి 2025 వరకు అమెరికా- భారత్ వాణిజ్య సంబంధాలు విస్తరించినప్పటికీ, సమతుల్యత లోపం ఒక ప్రధాన సమస్యగా నిలుస్తోంది. గణాంకాల ప్రకారం భారత్‌కు ఇంకా మిగులు ఉన్నప్పటికీ, అది క్రమంగా తగ్గుతూ ఉండటం ఆందోళన కలిగించే విషయం. దీన్ని సరిదిద్దాలంటే భారత్ తన తయారీ రంగాన్ని బలోపేతం చేయాలి. ఇంధన స్వావలంబన సాధించాలి, సాంకేతికతలో ముందడుగు వేయాలి. లేకపోతే ఈ వాణిజ్య సంబంధం ఏకపక్షంగా మారే ప్రమాదం ఉంది.

## శ్రీవాణి దర్శన టిక్కెట్లలో మార్పులు

### సాంకేతిక ఇబ్బందులు తొలగించిన టిటిడి

తిరుమల,మార్చి 27 : శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవాలనుకునే భక్తుల కోసం టీటీడీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా జారీ చేసే విరాళం ఆధారిత దర్శన టిక్కెట్ల పక్రియను మరింత సరళతరం చేస్తూ బుకింగ్ విధానంలో విప్లవాత్మక మార్పులు ప్రవేశపెట్టింది. గతంలో ఈ టిక్కెట్లను బుక్ చేసుకునే సమయంలో భక్తులు ఎదుర్కొంటున్న సాంకేతిక ఇబ్బందులను, ముఖ్యంగా పేమెంట్ పక్రియలో జరుగుతున్న జాప్యాన్ని నివారించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు బోర్డు వెల్లడించింది. దీనివల్ల భక్తులు ఎటువంటి తడబాటు లేకుండా తమ దర్శన కోటాను సులభంగా పొందే అవకాశం కలుగుతుంది. ముఖ్యంగా ఆన్‌లైన్ ద్వారా టిక్కెట్లు బుక్ చేసుకునే భక్తుల సౌకర్యార్థం, ఇప్పుడు విరాళం , దర్శన టిక్కెట్ ధరకు సంబంధించిన మొత్తాన్ని వేర్వేరుగా కాకుండా ఒకే విడతలో చెల్లించేలా మార్పులు చేశారు. గతంలో ఉన్న సంక్లిష్టమైన పేమెంట్ విధానం వల్ల చాలామందికి ట్రాన్సాక్షన్ మధ్యలోనే ఆగిపోయేది, కానీ ఈ నూతన విధానం అమల్లోకి రావడంతో అటువంటి ఇబ్బందులు ఇకపై ఉండవు. దీనికి అదనంగా, ఒకేసారి గరిష్టంగా నలుగురు భక్తుల వరకు టిక్కెట్లను బుక్ చేసుకునే వెసులుబాటును కూడా టీటీడీ కల్పించింది. ఇది కుటుంబ సమేతంగా వచ్చే భక్తులకు ఎంతో మేలు చేకూరుస్తుంది. ప్రస్తుతం టీటీడీ ప్రతిరోజూ మొత్తం 1500 శ్రీవాణి టిక్కెట్లను జారీ చేస్తోంది. వీటిలో ఆన్‌లైన్ అడ్వాన్స్ రిజర్వేషన్ కోటాను ప్రతి మూడు నెలలకు ఒకసారి విడుదల చేస్తారు, తద్వారా భక్తులు ముందుగానే తమ ప్రయాణాన్ని ఖరారు చేసుకోవచ్చు. ఇక తక్షణమే టిక్కెట్లు కావాలనుకునే వారి కోసం ప్రతిరోజూ ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో కరెంట్ బుకింగ్ సౌకర్యం అందుబాటులో ఉంటుంది. మరోవైపు, తిరుపతి విమానాశ్రయంలో కేటాయించిన 200 ఆఫ్-లైన్ టిక్కెట్ల విషయంలో మాత్రం టీటీడీ నిబంధనలను కఠినతరం చేసింది. విమానంలో వచ్చే భక్తులు తమ బోర్డింగ్ పాస్ చూపించిన తర్వాతే ఈ టిక్కెట్లను జారీ చేస్తారు. ఈ మార్పులన్నీ భక్తుల దర్శన అనుభవాన్ని మరింత మెరుగుపరుస్తాయని అధికారులు ఆశిస్తున్నారు.

బస్సు ప్రమాద బాధితులకు పరామర్శ

## అండగా ఉంటామని మంత్రుల హామీ

ఒంగోలు,మార్చి 27 : మార్కాపురం మండలం రాయవరం ప్రమాద బాధితులను ఆంధ్రప్రదేశ్ మంత్రులు బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పరామర్శించారు. ఒంగోలు ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకుని చికిత్సపొందుతున్న బాధితులకు అందుతున్న వైద్య సదుపాయాల గురించి అధికారులు, వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని.. ఎవ్వరూ అధైర్య పడొద్దని బాధిత కుటుంబాలకు మంత్రులు హామీ ఇచ్చారు. పరామర్శ అనంతరం మంత్రులిద్దరూ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ.. 'మార్కాపురంలో బస్సు ప్రమాద ఘటన దిగ్భ్రాం÷-రతికి గురి చేసింది. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. హోమ్ మినిస్టర్ అనిత, రవాణా శాఖ మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డిని ఘటనా స్థలానికి పంపారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు సైతం వెంటనే స్పందించారు. ప్రస్తుతం గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందుతోంది. బాధితులను ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాయి. ప్రమాదానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఘటనపై రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, గవర్నర్ అందరూ స్పందించారు' అని చెప్పారు. ÷ూర్కాపురంలో జరిగిన బస్సు ప్రమాద ఘటన అత్యంత బాధాకరమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. క్షతగాత్రులు కోలుకుని ఇంటికి వెళ్లే దాకా చంద్రబాబు సర్కార్ బాధ్యత తీసుకుంటుందని అన్నారు. ప్రమాదంలో మరణించిన వారికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.2లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాయని ఆయన పేర్కొన్నారు. అలాగే గాయపడిన వారికి ఏపీ ప్రభుత్వం రూ.2లక్షలు, కేంద్రం రూ.50వేలు ప్రకటించాయని చెప్పారు. బాధితులంతా కూలి పనులు చేసుకునే పేదవాళ్లని, వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ భరోసా ఇచ్చారు. కాగా, ఈ ప్రమాదంలో 14 మంది మృతిచెందగా.. 28 మంది గాయపడిన సంగతి తెలిసిందే.

## నటుడు రాహుల్ రామకృష్ణ కుటుంబంలో విషాదం

### గడ్డి మందు ప్రభావంతో సోదరుడు మృతి

### పారాక్వాట్‌ను నిషేధించాలని రామకృష్ణ బహిరంగ వినతి

హైదరాబాద్,మార్చి 27 : ప్రముఖ నటుడు, సినీ రచయిత రాహుల్ రామకృష్ణ కుటుంబంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆయన సోదరుడు పారాక్వాట్ అనే అత్యంత ప్రమాదకరమైన గడ్డి నివారణ మందు కారణంగా మరణించారు. ఈ విషాద వార్తను పంచుకుంటూ రాహుల్ రామకృష్ణ సోషల్ మీడియా వేదికగా చేసిన ట్వీట్ ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, పారాక్వాట్ వంటి ప్రాణాంతక రసాయనాలు మార్కెట్‌లో ఎంత సులభంగా అందుబాటులో ఉన్నాయో వివరించాడు. ఈ విషప్రయోగం వల్ల సంభవించే మరణాల సంఖ్యను చూసి వైద్యులు కూడా దిగ్భ్రాంతికి గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు రాహుల్ రామకృష్ణ ప్రధానమంత్రి కార్యాలయంతో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయానికి బహిరంగ విన్నపం చేశారు. పారాక్వాట్ అనేది చాలా శక్తివంతమైన రసాయనమని, దీనికి ఎటువంటి విరుగుడు లేకపోవడం వల్ల ఇది శరీరంలోకి వెళ్ళిన వెంటనే ఊపిరితిత్తులు, కిడ్నీలు మరియు కాలేయాన్ని పూర్తిగా దెబ్బతీస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం వ్యవసాయ అవసరాల పేరుతో ఈ విషం మార్కెట్లలోనే కాకుండా ఈ-కామర్స్ సైట్లలో కూడా విచ్చలవిడిగా దొరుకుతోందని, దీనిని ఆత్మహత్యలకు ఎక్కువగా ఉపయోగిస్తున్నారని ఆయన వివరించారు. ఇలాంటి ప్రాణాంతక మందును తక్షణమే నిషేధించి మరిన్ని ప్రాణాలు పోకుండా కాపాడాలని ఆయన ప్రభుత్వాలను కోరారు. ఇప్పటికే పలు దేశాల్లో నిషేధానికి గురైన ఈ రసాయనంపై భారత్‌లో కూడా ఆంక్షలు విధించాలనే డిమాండ్‌కు నెటిజన్ల నుండి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది.

## గొల్లపల్లి కళ్యాణోత్సవంలో పాల్గొన్న కెటిఆర్

రాజన్న సిరిసిల్ల,మార్చి 27 : శ్రీరామనవమి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలోని హనుమాన్ ఆలయంలో సీతారామచంద్రస్వామి కల్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి. సంప్రయాదబద్ధంగా పండితులు కళ్యాణతో÷-వసం నిర్వహించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాములోరి కల్యాణోత్సవాలకు హాజరైన సందర్భంగా కేటీఆర్‌కు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు

## ఎపిలో పెట్టుబుడులు పెట్టండి

### ఎపిటిఎస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ


అమరావతి,మార్చి 27 : ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ ఐటీ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో.. అమెరికాలోని ప్రముఖ ఐటీ పారిశ్రామికవేత్తలను రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ కోరారు. న్యూజెర్సీలో ప్రవాసాంధ్ర ఐటీ పారిశ్రామికవేత్తలతో ఆయన ప్రత్యేకంగా సమావేశమై ముఖాముఖి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మోహన కృష్ణ మాట్లాడుతూ.. 'సీఎం చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేశ్‌ల ఆధ్వర్యంలో ఐటీ రంగం వేగంగా అడుగులు వేస్తోంది. గతంలో హైదరాబాద్‌ను ఐటీ మ్యాప్‌లో నిలబెట్టినట్లుగా.. ఇప్పుడు ఏపీని టెక్నాలజీకి కేరాఫ్ అడ్రస్‌గా మారుస్తున్నారు. ఈ ప్రయాణంలో మీరంతా భాగస్వాములు కావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గూగుల్ వంటి అంతర్జాతీయ సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాలు, రాజధాని అమరావతిలో రాబోతున్న ప్రతిష్ఠాత్మక 'క్వాంటం వ్యాలీ' ప్రాజెక్టుల గురించి కూడా మోహన కృష్ణ వివరించారు. అమరావతిని ప్రపంచ స్థాయి ఐటీ, రీసెర్చ్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని.. ఈ అత్యాధునిక సాంకేతిక సౌకర్యాల వల్ల ఐటీ కంపెనీలకు ఏపీ ఓ అద్భుత వేదిక అవుతుందని పారిశ్రామికవేత్తలకు వివరించారు. మీరు అమెరికాలో సాధించిన విజయం మనందరికీ గర్వకారణం. అదే స్ఫూర్తితో మన మాతృభూమి అభివృద్ధికి తోడ్పడండి. మీరు ఏపీలో కంపెనీలు ఏర్పాటు చేస్తే, రాష్ట్ర యువతకు ఉపాధి లభిస్తుంది. మీకు కావాల్సిన అన్ని అనుమతులు, మౌలిక సదుపాయాలను ప్రభుత్వం తరపున మేం సమకూరుస్తాం' అని ఏపీటీఎస్ ఛైర్మన్ భరోసా ఇచ్చారు.

## హైదరాబాద్‌లో శ్రీరామనవమి శోభాయాత్ర

### యాత్రను ప్రారంభించిన గవర్నర్ శుక్లా

### బందోబస్తు పర్యవేక్షించిన సిపి సజ్జన్నార్

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో శ్రీరామ నవమి శోభాయాత్రను గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రారంభించారు. సీతారాంబాగ్ ఆలయం నుంచి సుల్తాన్ బజార్‌లోని హనుమాన్ వ్యాయామశాల వరకు ఇది కొనసాగనుంది. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడారు. ఏళ్ల తరబడి నగరంలో శ్రీరామ శోభాయాత్ర ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. భారతీయ సంస్కృతిలో రామాయణం విశిష్టమైందని.. ఆదర్శ కుమారుడు, ఆదర్శ భర్త, ఆదర్శ పురుషుడిగా శ్రీరాముడిని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఐకమత్యం, భక్తి భావనకు శోభాయాత్ర నిదర్శనంగా నిలుస్తోందని చెప్పారు. శ్రీరామ నవమి సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న రాములోరి కల్యాణాలు, శోభాయాత్రలకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. నల్లకుంటలోని పాత రామాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీపీ మాట్లాడారు. నగరంలో దాదాపు 339 ప్రాంతాల్లో శ్రీరామ నవమి సందర్భంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. సీతారాంబాగ్ నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు సాగే శోభాయాత్రకు 3వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశాం.




# పెద్ది టీజర్ విడుదల చేసిన చిత్రబృందం

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'పెద్ది'. రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా గ్లింప్స్‌ను విడుదల చేశారు. 'పెద్ది అంటే బంతితో బ్యాటుకు ఎదురెళ్లే ఆట కాదురా.. పాణంతో సావుకు ఎదురెళ్లే ఆట' అనే డైలాగు.. 'ఆటే నా పొగరు' అని హీరో చెప్పడం ఆకట్టుకుంటోంది . చరణ్‌కు జోడీగా జాన్వీ కపూర్ నటిస్తోన్న ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు 'పెద్ది' టీమ్ స్పెషల్ ట్రీట్ అందించింది. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ఈ భారీ రూరల్ స్పోర్ట్స్ డ్రామా నుంచి మార్చి 27న సరికొత్త టీజర్ విడుదలై సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇప్పటికే విడుదలైన మొదటి టీజర్‌లో చరణ్ క్రికెట్ ప్లేయర్‌గా కనిపించి ఆకట్టుకోగా, తాజా టీజర్‌లో మాత్రం పూర్తిగా భిన్నమైన మాస్ అవతార్‌లో దర్శనమిచ్చాడు. కుస్తీ పోటీలలో పాల్గొనే శక్తివంతమైన యోధుడిగా ఆయన కనిపించిన తీరు అభిమానులను ఉర్రూతలూగిస్తోంది. భారీ దేహదారుఢ్యం, కఠినమైన చూపులు, రఫ్ లుక్ అన్నీ చరణ్ పాత్రను మరింత పవర్‌ఫుల్‌గా చూపిస్తున్నాయి. ఈ టీజర్ ద్వారా సినిమా నేపథ్యం, కథా గురించి కొంత క్లారిటీ వచ్చింది. ఉత్తరాంధ్ర గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కథలో స్థానిక క్రీడలు, ముఖ్యంగా కుస్తీ పోటీలు కీలక పాత్ర పోషించనున్నట్లు తెలుస్తోంది. చరణ్ ఫిజిక్, బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌లో ఆమె పాత్ర కూడా ఆసక్తికరంగా ఉండబోతుందని సమాచారం. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, 'పెద్ది' సినిమా భారీ స్థాయిలో రూపొందుతోంది. కథ, టేకింగ్, మ్యూజిక్, యాక్షన్ అన్ని విభాగాల్లో ఈ చిత్రం కొత్త ప్రమాణాలు సృష్టించే అవకాశముందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికే టీజర్‌తోనే భారీ బజ్ క్రియేట్ చేసిన 'పెద్ది', విడుదల తర్వాత బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో చూడాల్సి ఉంది.



## రామ్‌చరణ్..నీ వ్యక్తిత్వమే శ్రీరామరక్ష

తనయుడికి చిరంజీవి విషెష్

రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో సందడి నెలకొంది. 'పెద్ది' గ్లింప్స్‌తో అభిమానుల్లో జోష్ పెంచారు. కుమారుడికి శుభాకాంక్షలు చెబుతూ చిరంజీవి అరుదైన ఫొటోలను పంచుకున్నారు. 'చరణ్ బాబు.. చిన్నప్పుడు నా వేలు పట్టుకొని నడిచిన స్థాయి నుంచి.. ఈరోజు ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచే స్థాయికి ఎదగడం చూస్తుంటే నాకు చాలా గర్వంగా ఉంది. సినిమా, వ్యక్తిగత జీవితాన్ని నువ్వు బ్యాలెన్స్ చేసే విధానం, కుటుంబంపై నీకున్న బాధ్యత, దేవుడిపై భక్తి, క్రమశిక్షణ, నీ విలువలు.. వీటిని చూసిన ప్రతిసారీ నీపై నా ప్రేమ, గౌరవం మరింత పెరుగుతూనే ఉన్నాయి. ఆ దేవుడి ఆశీస్సులు, అభిమానుల ప్రేమాభిమానాలు నిన్ను ఉన్నత శిఖరాలకు నడిపించాలని కోరుకుంటున్నాను' అని చిరంజీవి తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. 'పుట్టినరోజు శు భాకాంక్షలు మై స్వీటెస్ట్ కజిన్. ఈ ఇయర్ 'పెద్ది' మూవీ పెద్ద సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నా అంటూ అల్లు అర్జున్ తెలిపారు.

'హ్యాపీ బర్త్‌డే అన్నయ్య! నువ్వు చిన్నప్పుడు ఎంత అల్లరి చేసేవాడివో నాకు ఇప్పటికీ గుర్తుంది. కానీ ఇప్పుడు నిన్ను చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. ఇంతటి విజయాన్ని అందుకున్నా కూడా నువ్వు ఎంతో వినయంగా ఉంటావు. నీలో ఆ లక్షణం నాకు ఎంతో ఇష్టం. జీవితాన్ని నువ్వు డీల్ చేసే విధానం నన్ను ఎప్పుడూ ఆశ్చర్యపరుస్తుంది. అనవసరమైన హడావుడి, డ్రామాలు లేకుండా సైలెంట్‌గా ఉంటూనే నీలోని ప్రేమను, బలాన్ని చూపిస్తావు. నువ్వే నా ధైర్యం. ఐ లవ్ యూ అని వరుణ్ తేజ్ పోస్ట్ పెట్టాడు.

'హ్యాపీ బర్త్‌డే రామ్ చరణ్. పెద్ది గ్లింప్స్ అదిరిపోయింది. ఈ సినిమాతో నువ్వు మరో బ్లాక్‌బస్టర్ అందుకోవాలని కోరుకుంటున్నా అని నారా రోహిత్ విషెష్ చెప్పాడు.





## భక్తి, భావోద్వేగాల మేళవింపుగా ఇరుముడి

భక్తి, బంధాలు, భావోద్వేగాలతోపాటు... రవితేజ శైలి మాస్ అంశాల మేళవింపుతోనూ రూపొందుతున్న చిత్రమే 'ఇరుముడి'. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రియ భవానీ శంకర్ కథానాయిక. బేబి నక్షత్ర, సాయికుమార్ ముఖ్య పాత్రల్ని పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే యాభై శాతం చిత్రీకరణని పూర్తి చేసుకుందీ చిత్రం. ప్రస్తుతం హైదరాబాద్‌లో యాక్షన్ సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. స్టంట్ కొరియోగ్రాఫర్లు అనల్ అరసు, రియల్ సతీశ్ నేతృత్వంలో విభిన్నమైన పోరాట ఘట్టాల్ని తెరకెక్కిస్తున్నారు. శ్రీరామనవమిని పురస్కరించుకుని చిత్రబృందం ఓ ప్రత్యేకమైన పోస్టర్‌ని విడుదల చేసింది. తండ్రీకూతుళ్లుగా నటిస్తున్న రవితేజ, బేబి నక్షత్ర ఆ పోస్టర్‌లో కనిపిస్తున్నారు. అద్భుతమైన కథ, కాన్సెప్ట్‌తో కూడిన చిత్రమిది. అయ్యప్ప మాల నేపథ్యం, అందమైన కుటుంబం, భావోద్వేగాలతోపాటు యాక్షన్ కూడా ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. తండ్రీ కూతుళ్ల బంధం ఈ సినిమాకి కీలకం. రవితేజ ఇప్పటివరకూ పోషించిన ప్రాతలతో పోలిస్తే ఇందులో మరింత ప్రత్యేకమైన పాత్రలో కనిపిస్తార'ని సినీ వర్గాలు చెప్పాయి. అజయ్ ఘోష్, రమేశ్ ఇందిర, శ్వాసిక, మీసాల లక్ష్మణ్, రాజ్‌కుమార్ సరిరెడ్డి, రమణ భార్గవ్, కిశోర్ కంచరపాలెం, కార్తీక్ అడుసుమిల్లి, మహేశ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జి.వి.ప్రకాశ్‌కుమార్, ఛాయాగ్రహణం: విష్ణు శర్మ, ప్రొడక్షన్ డిజైన్: సాహి సురేశ్, కూర్పు: ప్రవీణ్ పూడి.


# పవన్ తనయుడితో రామ్‌చరణ్

### బర్త్‌డే విషెస్ చెబుతూ అన్నాలెజ్నెవా పోస్ట్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నేడు తన పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా అభిమానులు, సినీ ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తుండగా, సోషల్ మీడియా అంతా చరణ్ బర్త్‌డే పోస్టులతో నిండిపోయింది. ముఖ్యంగా మెగా ఫ్యామిలీ సభ్యులు షేర్ చేసిన ప్రత్యేక ఫోటోలు, సందేశాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం చరణ్ దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న 'పెద్ది' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఇటీవల షూటింగ్ సమయంలో గాయపడినప్పటికీ, త్వరగా కోలుకుని మళ్లీ సెట్స్‌లోకి వచ్చి అభిమానులను కలవడం ఫ్యాన్స్‌కు రిలీఫ్ ఇచ్చింది. ఈ బర్త్‌డే సందర్భంగా ఒక అన్‌సీన్ ఫోటో సోషల్ మీడియాలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పవన్ కళ్యాణ్ భార్య అన్నా లెజ్నెవా తన కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ తో కలిసి చరణ్ ఉన్న ఒక క్యూట్ ఫోటోను షేర్ చేస్తూ బర్త్‌డే విషెస్ తెలిపారు. 'మార్క్ మరియు మా కుటుంబం తరపున చరణ్ అన్నకు హ్యాపీ బర్త్‌డే' అంటూ ఆమె చేసిన పోస్ట్ అభిమానులను ఆకట్టుకుంది. ఆ ఫోటోలో చరణ్ పక్కన కూర్చుని మార్క్ ఫోన్ చూస్తుండగా, చరణ్ ఎంతో ప్రేమగా అతన్ని గమనిస్తున్న తీరు నెటిజన్లను ఫిదా చేసింది.








## రామ్‌చరణ్‌కు పవన్ బర్త్‌డే విషెష్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా జనసేనాని, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. చరణ్ వ్యక్తిత్వం, కృషి, విలువలను ప్రశంసిస్తూ పవన్ రాసిన సందేశం అభిమానులను ఎంతో ఆకట్టుకుంది. నటన పట్ల అంకితభావంతో ప్రతి సినిమాను ఎంతో కష్టపడి పూర్తి చేసే చరణ్ నిబద్ధతను పవన్ ప్రత్యేకంగా కొనియాడారు. వృత్తి పరంగానే కాకుండా, వ్యక్తిగత జీవితంలోనూ చరణ్ ఉన్నతమైన విలువలను పాటిస్తాడని ఆయన పేర్కొన్నారు. కుటుంబ బంధాలకు ఇచ్చే ప్రాధాన్యత, పెద్దల పట్ల గౌరవం, తోటి నటులు మరియు సాంకేతిక నిపుణుల పట్ల చూపించే మర్యాద చరణ్‌ను ప్రత్యేక వ్యక్తిగా నిలబెడతాయని పవన్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా చరణ్‌లోని ఆధ్యాత్మికత, దైవభక్తి ఆయనకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చరణ్ మరెన్నో విజయాలు సాధించాలని, ఆయుష్షు, ఆరోగ్యం, ఆనందంతో జీవితాన్ని కొనసాగించాలని దేవుడిని ప్రార్థిస్తూ పవన్ కళ్యాణ్ తన శుభాకాంక్షలను ముగించారు.

# ఇప్పట్లో పెళ్లి ఆలోచన లేదు

### నిర్మొహమాటంగా చెప్పి సాయిపల్లవి

దక్షిణాది సినీ పరిశ్రమలో సహజ నటనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న స్టార్ హీరోయిన్ సాయి పల్లవి మరోసారి వార్తల్లో నిలిచారు. డ్యాన్స్ షోల నుంచి సినీ ప్రపంచంలోకి అడుగుపెట్టి, తన టాలెంట్‌తో టాప్ హీరోయిన్‌గా ఎదిగిన ఆమె ప్రయాణం నిజంగా స్ఫూర్తిదాయకం. చిన్నప్పటి నుంచే నాట్యం, నటనపై ఆసక్తి ఉన్నప్పటికీ చదువును ప్రాధాన్యంగా తీసుకుని మెడికల్ డిగ్రీ పూర్తి చేసిన సాయి పల్లవి, ప్రేమమ్ సినిమాలో 'మలర్ టీచర్' పాత్రతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత ఫిదా సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరై, తన సహజ నటన, తెలంగాణ యాసతో కుర్రకారును మెస్మరైజ్ చేసింది. దీంతో ఆమెకు 'లేడీ పవర్ స్టార్' అనే ట్యాగ్ కూడా వచ్చింది. ప్రస్తుతం ఆమె కెరీర్ పీక్‌లో ఉంది. బాలీవుడ్‌లో జునైద్ ఖాన్ తో కలిసి ఓ సినిమాతో ఎంట్రీ ఇస్తుండగా, ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ రామాయణం లో సీత పాత్ర పోషించడం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. అలాగే తమిళంలో ధనుష్ సరసన కూడా ఓ భారీ చిత్రంలో నటిస్తూ బిజీగా ఉంది. ఇదిలా ఉంటే, ఇటీవల ఆమె పెళ్లిపై వస్తున్న రూమర్లకు తానే స్వయంగా ఫుల్‌స్టాప్ పెట్టింది. ఒక కార్యక్రమంలో మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ సాయి పల్లవి స్పష్టంగా తన అభిప్రాయం వెల్లడించింది. 'ప్రస్తుతం నా పూర్తి దృష్టి కెరీర్‌పైనే ఉంది. పెళ్లి గురించి ఇప్పట్లో ఎలాంటి ఆలోచన లేదు. నేను ప్రస్తుతం సింగిల్‌గానే ఉన్నాను అని చెప్పి అందరికీ క్లారిటీ ఇచ్చింది. ఆమె పెళ్లి విషయంపై సోషల్ మీడియాలో విభిన్న స్పందనలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ఫ్యాన్స్ ఆమె నిర్ణయాన్ని సమర్థిస్తుంటే, మరికొందరు మాత్రం ఆమె పెళ్లి వార్త కోసం ఎదురుచూస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com